ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 22, 2016,

ఇరవై ఆరవ సమావేశం, సంపుటం– III, నంబరు–1,

మన్మథనామ సం. ఫాల్గుణ శు.14

**TUESDAY, THE 22ND DAY OF MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME - III, NO.1**

**2ND CHAITRA 1938 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**మంగళవారం, మార్చి 22, 2016.**

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

(1) ప్రశ్నోత్తరాలు

(2) అర్జీల సమర్పణ

(3) ప్రత్యేక ప్రస్తావన

(4) సభా కార్యక్రమం – ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జలవనరుల శాఖామాత్యులచే వివరణ పట్టిక.

(5) 'ఆరోగ్యం మరియు వైద్యం – ప్రభుత్వ విధానం' పై లఘు చర్చకు ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి ప్రత్యుత్తరం

----

## ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్

## మంగళవారం, 22 వ తేది, మార్చి 2016

-----

(సభ ఉదయం 10.00 లకు సమావేశమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

* * *

MR. CHAIRMAN: Now, Question Hour.

**1. ప్రశ్నోత్తరాలు:**

### కొబ్బరిచెట్లకు బీమా పథకం

ప్రశ్న నెం. 8959 (101)
డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2016 సంవత్సరానికి కొబ్బరి చెట్లకు బీమా పథకాన్ని అమలుచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఎంపిక చేసిన ప్రదేశాలు మరియు పథకం యొక్క ప్రమాణాల వివరాలు తెలపండి.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) అవునండీ.

ఆ) వివరాలను తెలుపుతున్న వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

## శాసనపరిషత్తు ప్రశ్న నెం. 8959 లోని (బి) ఖండానికి సమాధానం

### కొబ్బరి చెట్లు బీమా పథకానికి ఎంపిక చేసిన ప్రదేశాలు మరియు అమలుకు సంబంధించిన వివరాలు

కొబ్బరి చెట్ల బీమా పథకాన్ని అమలు చేయడానికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి మరియు చిత్తూరు జిల్లాలను ఎంపిక చేయడమయింది.

పథకం ప్రమాణాలు :

1. **అర్హతా ప్రమాణాలు** : నిర్ధారిత వయోవర్గంలోని (పొట్టి, హైబ్రిడ్ వంటి వాటికి 4 నుండి 60 సంవత్సరాలు మరియు పొడవైన వాటికి 7 నుండి 60 సంవత్సరాలు) చేరికలో ఉన్న విస్తీర్ణం / ప్లాట్లలో బీమా కోసం కాయలతో ఉన్న కనీసం 5 ఆరోగ్యకరమైన కొబ్బరి చెట్లను కలిగివున్న ప్రతి రైతు / పెంపకందారు బీమాకు అర్హత కలిగివుంటారు.

2. **ప్రమాద వర్తింపు** : ప్రకృతి వైపరీత్యాల వల్ల మొక్కలు చనిపోవడం, నష్టపోవడం అంతేగాక, చీడలు & తెగుళ్ళు మరియు అగ్ని ప్రమాదాల కారణంగా, సరిదిద్దడానికి వీలుకాని నష్టాల వంటి వాటికి ఈ పథకాన్ని వర్తింప చేయడమవుతున్నది.

3. **బీమా చేసిన మొత్తం మరియు ప్రీమియం** : 4 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ఒక్కొక్క కొబ్బరి చెట్టుకు బీమా చేసిన మొత్తం రూ.900/-లుగా ఉంది మరియు చెట్టుకు / సంవత్సరానికి ప్రీమియం రూ.9/-లుగా ఉంది.

   * 16 నుండి 60 సంవత్సరాలు వయస్సు గల ఒక్కొక్క కొబ్బరి చెట్టుకు బీమా చేసిన మొత్తం రూ.1750/-లు మరియు చెట్టుకు / సంవత్సరానికి ప్రీమియం రూ.14/-లుగా ఉంది.

-2-

**4. ప్రీమియం :**

50 శాతం సబ్సిడీ - కొబ్బరి అభివృద్ధి మండలి (సిడిబి)
25 శాతం సబ్సిడీ - రాష్ట్ర ప్రభుత్వం
25 శాతం ప్రీమియం - రైతు

5. **బీమా కాల పరిమితి / కాలం :** వార్షిక ప్రాతిపదికన రైతులు కనీసం మూడు సంవత్సరాల కాలపరిమితి పాలిసీని పొందనగును.

2 సంవత్సరాల పాలసీ కోసం ప్రీమియంలో తగ్గింపు రూ.7.5 శాతంగా ఉంది.

3 సంవత్సరాల పాలసీ కోసం ప్రీమియంలో తగ్గింపు రూ. 12.5 శాతంగా ఉంది.

| కొబ్బరి చెట్టు వయస్సు సంవత్సరాలలో | చెట్టుకు / మొదటి సంవత్సరానికి ప్రీమియం (రూ) | చెట్టు ఒక్కంటికి 25 శాతం చొప్పున రైతుల వాటా | చెట్టుకు / రెండు సంవత్సరాలకు ప్రీమియం (రూ.) | చెట్టు ఒక్కంటికి 25 శాతం చొప్పున రైతుల వాటా | చెట్టుకు / మూడు సంవత్సరాలకు ప్రీమియం (రూ.) | చెట్టు ఒక్కంటికి 25 శాతం చొప్పున రైతుల వాటా |
|---|---|---|---|---|---|---|
| 4 నుండి 15 | 9.00 | 2.25 | 16.65 | 4.16 | 23.63 | 5.90 |
| 16 నుండి 60 | 14.00 | 3.50 | 25.90 | 6.48 | 36.75 | 9.19 |

**ప్రత్తిపాటి పుల్లారావు,**
**వ్యవసాయ, అగ్రి ప్రాసెసింగ్, మార్కెటింగ్ & గిడ్డంగులు,**
**పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి & మత్స్య పరిశ్రమలు,**
**ఉద్యానవనాలు మరియు పట్టు పరిశ్రమ శాఖల మంత్రి**

డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి (స్థానికసంస్థలు-విశాఖపట్నం) : అధ్యక్షా, చాలా సంతోషం. మంత్రిగారు వివరాలన్నీ ఇచ్చారు. వీరికి ఇన్సూరెన్స్ చేయమని కేంద్రప్రభుత్వం రూ.350కోట్ల నిధులను విడుదల చేసింది. ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి మరియు శ్రీకాకుళం జిల్లాకు కూడా ఇది ప్రధానమైన పంట. ఆరు జిల్లాలకు వర్తింపజేయడానికి

మీరు దీనిని తీసుకున్నారు. ఇందులో రెండు విషయాలున్నాయి. ఇంత ప్రధానమైన పంట ఉన్నా కూడా కేరళకు, కర్నాటకకు, తమిళనాడుకు ఉన్న ప్రాధాన్యత మన రాష్ట్రానికి లేదు. ఎందుకంటే, మనకు National Coir Board గానీ, National Institutes గానీ ఏవీ లేవు. కోనసీమలో ఉన్న అంబాజిపేటలో ఒక్క రీసెర్చి స్టేషన్ మాత్రమే ఉంది. శ్రీకాకుళంలో దయచేసి ఒక రీసెర్చి స్టేషన్, National Coir Board యొక్క ఒక బ్రాంచిని స్థాపించాలని తమరిద్వారా మంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను. దానివల్ల కొంతమందికి ఉపాధి కలుగుతుంది. ఈనాటికి కూడా అన్ని జిల్లా ప్రధానకేంద్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా coir board branches ఉంటాయి. ఈమధ్య కాలంలో పీచును పరిశుభ్రపరచి కేరళకు పంపించి మళ్లీ అక్కడ తయారై ఇక్కడకు వస్తున్నాయి. ఇక్కడ తయారవడానికి ఎక్కడా కూడా ఇన్ని వనరులున్నా జరగడం లేదు. ఇది పెద్ద మొత్తంలో ఉపాధి కల్పించే పథకం. అందుచేత, దయచేసి National Coir Board వారి యొక్క ఒక బ్రాంచిని శ్రీకాకుళంలో పెట్టిస్తే, వెనుకబడిన జిల్లా అయిన ఆ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుంది. అదేవిధంగా, అంబాజీపేటలో ఉన్న రీసెర్చి స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం వల్ల మరింత ఉపయోగకరంగా ఉంటుందని తమరిద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఇన్సూరెన్స్ చేయాలంటే 5 చెట్లు కనీసం ఉండాలి. దానికి పరిమితి అనేది లేదు. 50 శాతం కేంద్రప్రభుత్వం, 25 శాతం రాష్ట్రప్రభుత్వం, 25 శాతం రైతు భరించాలి. పేదవారు కోనసీమలో ఇంటిచుట్టూ 3 చెట్లు వేస్తారు. ఎందుకంటే, పేదవారికి ఉన్నది 100 గజాల స్థలం. ఆ స్థలంలో 3 చెట్లు మాత్రమే ఉంటాయి. రైతులకంటే కూడా ఆ పేదవాడి చెట్లకే ముందుగా ఇన్సూరెన్స్ కావాలి. ఎందుకంటే, ఆ తాటాకుల ఇంటికి నిప్పు అంటుకుంటే, చెట్టు కూడా పాడైపోతుంది. దయచేసి మంత్రిగారు చొరవ తీసుకుని ఇన్సూరెన్స్‌ను మూడు చెట్లకు కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు మూర్తిగారు మాట్లాడుతూ, ఒక Coconut Research Station, ఒక Coir Board Branch ను శ్రీకాకుళం జిల్లాలో కూడా ఏర్పాటుచేస్తే అక్కడున్నటువంటి కొబ్బరి రైతులకు బాగా ఉపయోగపడుతుందని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. హైదరాబాదులో ఉన్నటువంటి రీసెర్చి స్టేషన్‌ను ఆంధ్రప్రదేశ్‌కు మార్చడానికి కూడా ఒప్పుకోవడం జరిగింది. 2016వ సంవత్సరంలో ఏదైతే రీజనల్ ఆఫీసు ఉన్నదో దానిని మార్చడం జరుగుతుంది. గౌరవసభ్యులు మూర్తి గారు అడిగిన దాని గురించి కేంద్రప్రభుత్వానికి, National Coir Boardకు కూడా లెటర్ వ్రాసి శ్రీకాకుళం జిల్లాలో ఒక రీసెర్చి స్టేషన్‌ను స్థాపించడానికి కేంద్రప్రభుత్వ అనుమతి కోసం ప్రయత్నించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. Coir Board ఇదివరకే గోదావరి జిల్లాలో ఉంది. దానిని ఇంకా ఏ విధంగా coconut లో వచ్చేటటువంటి by products అన్నింటికీ కూడా మార్కెట్ కల్పించడానికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు అనేకసార్లు సమావేశాలను కూడా ఏర్పాటుచేయడం జరిగింది. ఎందుకంటే, ఏదైతే కొబ్బరి రైతులున్నారో ఆ by products అన్నింటికీ కూడా మనం value addition తీసుకురాగలిగితే రైతుకు ఎక్కువ లాభదాయకంగా ఉంటుంది. ఇటీవల ఒక మల్టీ నేషనల్ కంపెనీ ముఖ్యమంత్రిగారిని కలవడం కూడా జరిగింది. వారు coconut by products నుంచి సుమారు ఆరేడు రకాలైనటువంటి ఉప ఉత్పత్తులను తయారుచేసి కొబ్బరి రైతులకు అధిక ఆదాయం వచ్చే విధంగా చేస్తామని ముఖ్యమంత్రిగారిని కలవడం, పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను కూడా ఇవ్వడం జరిగింది. వారు కోకోనట్ పార్కును ఉభయగోదావరి జిల్లాల్లో ఏర్పాటుచేస్తామని

చెప్పడం జరిగింది. ఇంకా వారు MoU కోసం ముందుకు రావలసినటువంటి అవసరముంది. వారు కనుక ముందుకు వస్తే వారికి భూమిని కూడా ప్రభుత్వం నుంచి అలాట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా కొబ్బరి రైతులకు అధిక ఆదాయ వనరులు ఏర్పాటుచేయడం కోసం ప్రభుత్వం చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది.

గౌరవసభ్యులు శ్రీ మూర్తిగారు ఇన్సూరెన్స్ గురించి చెప్పారు. ప్రస్తుతం ఇన్సూరెన్స్ 5 చెట్లకు ఉంది. దానిని 3 చెట్లకు కూడా ఇన్సూరెన్స్‌ను వర్తింపజేయాలని ఆయన కోరడం జరిగింది. కేంద్రప్రభుత్వం 50 శాతం మొత్తాన్ని భరిస్తుంది కాబట్టి 3 చెట్లకు కూడా ఇన్సూరెన్స్‌ను వర్తింపజేసే విధంగా అనుమతి కోసం కేంద్రప్రభుత్వానికి మేము కూడా ఒక లెటర్ వ్రాయడం జరుగుతుంది. కొబ్బరి చెట్ల బీమా పథకం ద్వారా గౌరవసభ్యులు శ్రీ మూర్తిగారు చెప్పినట్లు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి మరియు చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే ఇన్సూరెన్స్ చేయడం జరుగుతోంది. ఇతర జిల్లాల్లో కూడా ఇంకా ఎక్కడైనా కొబ్బరితోటలు పెంచుతామని వస్తే, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి ఆ జిల్లాలను కూడా చేర్చుకునేటటువంటి వెసులుబాటు మనకు ఉంది. 13 జిల్లాల్లో ఇంకా ఎక్కడైనా కొబ్బరితోటలు వేస్తామని ఎవరైనా చెబితే, గెజిట్ నోటిఫికేషన్‌ను జారీచేసి మనం ఇన్సూరెన్స్ చేసుకునేటటువంటి వెసులుబాటు కూడా మనకు ఉంది. ఆ విధంగా, నిర్ధారిత వయో వర్గంలోని పొట్టి, హైబ్రిడ్ వంటి వాటికి 4 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వరకూ కూడా ఇన్సూరెన్స్ చేసుకునే అవకాశముంది.

ఉ.10.10

కొబ్బరి చెట్లకు ఇన్సూరెన్స్ చేసుకునే విషయంలో, కేంద్రప్రభుత్వం 50 శాతం మేర ప్రీమియం భరిస్తుంది. మిగిలిన 50 శాతంలో రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం, రైతు 25 శాతం మేర ప్రీమియం భరించాలి. ఆ విధంగా రెండు సంవత్సరాలకు పాలసీ తీసుకుంటే ప్రీమియంలో ఏడున్నర శాతం, మూడు సంవత్సరాలకు పాలసీ తీసుకుంటే ప్రీమియంలో 12.5 శాతం రాయితీ ఇస్తుంది. ఆ విధంగా గౌరవ సభ్యులు శ్రీ ఎం.వి.వి.ఎస్. మూర్తి గారు సభ దృష్టికి తీసుకువచ్చిన విధంగా, మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రప్రభుత్వానికి రిప్రజెంట్ చేసి మూడు చెట్లకు ఇన్సూరెన్స్ చేస్తే, ఇంటిలో మొక్కలు పెంచుకునే వారికి కూడా వెసులు బాటు కలుగుతుంది. ఆ విధంగా చేయడానికి మేము చర్యలు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను.

డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి: అధ్యక్షా, చేనేత పరిశ్రమల వలె, కొబ్బరి నార నుంచి హ్యాండ్‌బ్యాగ్స్ వంటివి తయారు చేసే కుటీరపరిశ్రమలు నడుపుతున్నారు. ఈమధ్య వాటికి చాలా డిమాండ్ ఉంది. ప్లాస్టిక్‌ని నిషేధించిన తరువాత హ్యాండ్‌బ్యాగ్స్ దగ్గర నుంచి, వ్యానిటీ బ్యాగ్స్ దగ్గర వరకు కూడా ఈ కొబ్బరి నారతో తయారు చేస్తున్నారు. కాబట్టి, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి వారికి లిబరల్‌గా లోన్లు ఇవ్వడం, ఇన్‌స్ట్రుమెంట్స్, చిన్న చిన్న పరికరాలకు కొంత వరకు ప్రభుత్వం సబ్సిడీతో లోన్లు ఇవ్వడానికి ఏమైనా చేస్తుందా అని తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, ఈ బైప్రోడక్ట్స్ విషయంలో కుటీర పరిశ్రమలో ఏవేవి ఉన్నాయనేది నా దగ్గర ప్రస్తుతం సమాచారం లేదు. అందువల్ల గౌరవ సభ్యులకు ఆ సమాచారాన్ని తరువాత అందజేస్తాను. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించటం వల్ల ఈ కుటీర పరిశ్రమలు పెట్టుకున్న

వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. తప్పకుండా ఆ దిశగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

## రైతులకు అవగాహన కార్యక్రమాలు

ప్రశ్న నెం. 8921(102)
శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ఎన్.జి.ఓల ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయం, అగ్రిప్రాసెసింగ్, మార్కెటింగ్ మరియు వేర్‌హౌసింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) అవునండీ.
ఆ) వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

చిరుధాన్యాల పెంపుదల :

2016, జనవరి 10 వ తేదీన ఆహార 360 ఫౌండేషన్ (ఎన్.జి.ఓ) ప్రమేయంతో, ఒంగోలులో ప్రాసెసింగు, మార్కెటింగుపై దృష్టి సారిస్తూ చిరుధాన్యాల ఉత్పత్తిపై జిల్లా స్థాయి వర్కు షాపును నిర్వహించడమయింది. చిరుధాన్యాల ఉత్పత్తిలో చురుకుగా పాల్గొన్న ఒక వెయ్యి రెండు వందల (1200) మంది రైతులు వర్కుషాపులో పాల్గొన్నారు.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం-శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, రైతుల కోసం ఈ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మరి అలా చేసే వాటిలో సమాచారలోపం వల్ల కానీ, ఉన్న వనరులను ఎన్.జి.ఓల ద్వారా రైతులలోకి తీసుకువెళ్లే విధానాలను గానీ పూర్తిగా వినియోగించుకోకపోవడం వల్ల అనుకున్న స్థాయిలో వారికి ఫలితాలు అందడం లేదని భావిస్తున్నాము. రైతు సమాచార కేంద్రాలను ప్రతి పంచాయితీలో కూడా ఏర్పాటు చేసి, ఆ సమాచార కేంద్రాలలో మన ఆఫీసర్‌ని గానీ, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్, లేదా టీవీల ద్వారా గానీ రైతులకు సంబంధించిన సమాచారం చూపించినట్లయితే, రైతులకు అవగాహన పెరిగి, మరింత పంట ఉత్పత్తి పెరగడానికి అవకాశం ఉంటుంది. అలాగే, బేస్‌లైన్ హౌస్‌హోల్డ్ సర్వే ద్వారా రైతు కుటుంబాలను గుర్తించి, వారు ఏఏ పంటలు వేస్తున్నారనేది తెలుసుకోవాలి. హార్టీకల్చర్‌లో గానీ, సాగులో గానీ వారికి సహాయపడే విధంగా ప్రభుత్వం దగ్గర అన్ని వివరాలు ఉన్నాయి. అందువల్ల పంట ఉత్పత్తి ఎంత వస్తుంది, ఉత్పత్తి ఎక్కువ వచ్చినప్పుడు దానిని ఏ రకంగా ఎగుమతి చేయాలి, అలాగే దాని రేటు విషయం ఇవన్నీ ప్రభుత్వ కంట్రోల్‌లో ఉంటాయి. కాబట్టి, ఆ రకంగా చేయడానికి మంత్రిగారు ఆలోచించి, ఆ విధానాన్ని అవలంభించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. వాటర్ గన్ సిస్టమ్‌కి బడ్జెటులో

ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. మరి వాటర్ గన్ విధానం పైన, డ్రిప్ విధానం పైన, స్ప్రింక్లర్ విధానం పైన ప్రత్యేకంగా ఎన్.జి.ఓ ల ద్వారా గానీ, లేదా ప్రభుత్వ యంత్రాంగం ద్వారా గానీ రైతులకు శిక్షణను ఇవ్వాలి. తద్వారా వాటి వినియోగంలో రైతులకు అవగాహన కలుగడమే కాక ఉత్పత్తి పెరిగి, మంచి ఫలితాలు వస్తే, మనందరికి అన్నదాత అయిన రైతుకు మంచి జరుగుతుందని తెలియజేస్తూ, తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు గారు అడిగిన విషయంలో ప్రభుత్వం తరఫున "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, మార్కెటింగ్ యార్డులలో ప్రతి పదిహేను రోజులకు ఒకసారి శాస్త్రవేత్తల ద్వారా ఎప్పటికప్పుడు టెక్నాలజీని అప్‌డేట్ చేయడం కోసం అనేక కార్యక్రమాలు మనం నిర్వహిస్తున్నాము. శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారి అధ్యక్షతన తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ప్రతి మంగళ, బుధ వారాల్లో చేపట్టడం జరుగుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు రైతాంగానికి చేరవేస్తున్నాము. అదేవిధంగా ఎన్.జి.ఓ ల విషయాన్ని గౌరవసభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు గారు సభ దృష్టికి తీసుకువచ్చారు. చిరుధాన్యాల పెంపుదలకు చిన్న ఉదాహరణలు చెబుతాను. ఎందుకంటే సభ్యులందరికీ ఈ విషయంపై అవగాహన ఉంటే, వారు ఎన్.జి.ఓలను అప్రోచ్ అవ్వడానికి అవకాశం ఉంటుంది. 2016, జనవరి 10 వ తేదీన ఆహార 360 ఫౌండేషన్ (ఎన్.జి.ఓ) ప్రమేయంతో, ఒంగోలులో ప్రాసెసింగు, మార్కెటింగుపై దృష్టి సారిస్తూ చిరుధాన్యాల ఉత్పత్తిపై జిల్లా స్థాయి వర్కు షాపును నిర్వహించడమయింది. చిరుధాన్యాల ఉత్పత్తిలో చురుకుగా పాల్గొన్న ఒక వెయ్యి రెండు వందల (1200) మంది రైతులు వర్కుషాపులో పాల్గొన్నారు.

అదేవిధంగా "అరెకర అన్నపూర్ణ" అనే కార్యక్రమం విజయనగరం జిల్లాలో చేపట్టడం జరిగింది. విజయనగరం జిల్లాలోని నాలుగు మండలాలైన జి.ఎల్.పురం, కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి లో రెండువేల మంది గిరిజన రైతులకు ఆహారభద్రత మరియు జీవనోపాధి మెరుగుదలకోసం "అరెకర అన్నపూర్ణ" అనే నమూనాను రాగల రెండు సంవత్సరాలలో అమలు చేయడానికి జడ్-2 సంస్థ, పార్వతీపురం రైతులను చైతన్యపరచి అమలు చేయడం జరుగుతుంది.

రెండవది "అరెకర అన్నపూర్ణ" నమూనాను విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో వ్యాప్తి చేయడానికి విశాఖపట్నం జిల్లాలోని 35 గ్రామాలలో 500 మంది రైతుల ద్వారా , తూర్పు గోదావరి జిల్లాలోని 47 గ్రామాలలో 600 మంది రైతుల ద్వారా ఈ "అరెకర అన్నపూర్ణ" నమూనాను అభివృ ద్ధి చేయడానికి, రైతులలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని కోవెల్ ఫౌండేషన్, విశాఖపట్నం వారు అమలు చేస్తున్నారు.

మూడోది పంచాయితీ రాజ్ సంస్థల ద్వారా భూగర్భ జలాల నిర్వహణ కొరకు అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో ఒక్కొక్క జిల్లాలో 500 మంది రైతులను చైతన్యపరచి ఈ నమూనాను ఎ.పి. ఫార్మర్స్ గ్రౌండ్ వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వారు అమలు చేస్తున్నారు. అదేవిధంగా మెట్టసాగు వ్యవసాయాన్ని పునరుత్తేజింప చేయడానికి బోరుబావుల సమ్మేళనం ద్వారా సంబంధిత రైతులందరూ ఆ నీటిని పంచుకోవడం ద్వారా దిగుబడిని పెంపొందించేందుకు కృషి

చేస్తున్నాము. ఆ విషయంలో రైతులకు అవగాహన కల్పించడానికి, వాసన్ వారి అనుబంధ మరియు ప్రభుత్వ సంస్థల ద్వారా అనంతపురం జిల్లాలో వెయ్యి హెక్టార్లు, కర్నూలు జిల్లాలో 500 హెక్టార్లు, చిత్తూరు జిల్లాలో 500 హెక్టార్లలో అమలు చేస్తున్నారు. ఈ సంస్థలను పై కార్యక్రమంలో వారి అనుభవం దృష్టిలో పెట్టుకుని ఆయా జిల్లా కలెక్టర్లు వారిని ఎంపిక చేయడం జరిగింది. చిరుధాన్యాల విషయంలో 5 సంవత్సరాలకు గాను సుమారు 30-36 కోట్లతో ఈ ప్రపోజల్ ప్రారంభించాము. ఈ కార్యక్రమం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి వంటి గిరిజన మండలాలలో మరియు అనంతపురం, కర్నూలు మరియు చిత్తూరు జిల్లాల్లోని 47 మైదాన మండలాలలో ఈ పథకం చేపట్టబడింది. రూ.30,36,00,000 లతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాము. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ద్వారా ఎన్.జి.ఓలు సదుపాయకర్తగా వ్యవహరిస్తారు. దీనికి ఆత్మా పి.డి సమన్వయ కర్తగా ఉంటారు. వ్యవసాయ శాఖ వారు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

ఎన్.జి.ఓలను ఎంపిక చేయడానికి కొన్ని ప్రమాణాలు ఉన్నాయి. అవేమంటే, సంస్థ నమోదు మూడు సంవత్సరాల కన్నా ఎక్కువ ఉండాలి. మూడు సంవత్సరాల ఆడిట్ ప్రకటన ఉండాలి. స్థానిక ఉనికి, చిరుధాన్యాలలో అనుభవం, ప్రభుత్వ పథకాలలో గత అనుభవం లేదా గుర్తించబడిన దాతలు, క్రియాశీల కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్, రైతు సంఘాలు. ఈ ప్రమాణాల ఆధారంగా ఈ ఎన్.జి.ఓల కుదింపు జాబితాను ఎంపిక చేస్తారు. చివరిగా జిల్లా కలెక్టరు ఆమోదించి ఎన్.జి.ఓలను ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ విధంగా రైతులకు అవగాహన కార్యక్రమంలోగానీ, లేటెస్ట్ టెక్నాలజీలో గానీ చిరుధాన్యాలను ప్రమోట్ చేయడం జరుగుతుంది.

ఉ.10.20

అధ్యక్షా, చిరుధాన్యాలైన రాగులు, కొఱ్ఱలు, సామలు, అవిశలు, ఆరిక, ఊదలు మొదలైనవన్నీ చిరుధాన్యాల క్రిందకు వస్తాయి. తప్పకుండా వీటికి సంబంధించి గుంటూరు జిల్లాలో చిరుధాన్యాలకు సంబంధించిన ఒక ఫెస్టివల్‌ను కూడా నిర్వహించాము. ఈ చిరుధాన్యాలను ప్రమోట్ చేయాలని ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అందుకనే, వీటిగురించి ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మూడు రోజుల పాటు ప్రభుత్వం గుంటూరు జిల్లాలో సైంటిస్టులు ఒక ఫెస్టివల్‌ను కూడా నిర్వహించారు. అందువలన ఈ ప్రభుత్వం చిరుధాన్యాలను కూడా ప్రోత్సహించడం జరుగుతోంది. ఈ రోజున వీటన్నింటికి సంబంధించి దాదాపు రూ.30కోట్లతో రైతులకు కూడా ప్రోత్సాహకరంగా ఉండేలా ఈ ప్రాజెక్టు ఉండే అవకాశం ఉంది.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం చిరుధాన్యాలను ప్రోత్సహించి, పంట మార్పిడి క్రింద పెసర పంటను ఎక్కువగా మా అనంతపురం జిల్లాలోనే వేయడం జరిగింది. దానికి ఆకర్షితులైన రైతులు వేలాది ఎకరాలు ఈ పెసర పంటను వేసుకున్నారు. కరెక్టుగా పంట చేతికివచ్చి, కాయ కాసే సమయానికి వచ్చేసరికి ఆకు అంతా పసుపుపచ్చగా మారిపోయింది. మా సభ్యురాలు శ్రీమతి అంగూరి లక్ష్మీ శివకుమారి చీర రంగులోకి వచ్చింది. అక్కడ పంట అయితే, కాయ అంతా నల్లగా మారిపోయింది. ఆ పంట వేసిన రైతులకు చాలా నష్టం వచ్చింది. దానికి సంబంధించి ఒక పేరును కూడా మాపై రుద్దారు. దయచేసి, అధ్యక్షా, ఆ నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా ఏదైనా నష్టపరిహారం ఇవ్వమని తమ ద్వారా

కోరుతున్నాము. అంతేగాకుండా, ఆ ప్రాంత కలెక్టరుగారు కూడా ఈ విషయమై ప్రపోజల్‌ను ప్రభుత్వానికి పంపించారు. మా అనంతపురం జిల్లాలోని చిరుధాన్యాలు పండించే రైతులందరినీ కూడా కాపాడవలసిందిగా, ఆ నష్టపరిహారాన్ని కూడా ఎప్పటిలోగా అందజేస్తారో తమ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ చిరుధాన్యాలు, పప్పుధాన్యాలకు సంబంధించి చూస్తే, ప్రధానంగా కందిపప్పు ప్రధాన పాత్ర వహిస్తుంది. ప్రభుత్వం దగ్గర ఉన్న లెక్కల ప్రకారంగా పంటల దిగుబడి, ఉత్పత్తి వీటన్నింటిని పరిశీలించినప్పుడు మనకు దాదాపు 30 లక్షల నుంచి 50 లక్షల టన్నుల కందిపప్పు షార్టేజి ఉంది. కాబట్టి, ఎక్కువ భూములలో ఈ కందిపంట వేసేందుకు కావలసినటువంటి ఇన్‌సెంటివ్స్ గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా? ఎక్కువ భూములలో ఈ కంది పంట వేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఎందుకంటే, కందులు, కందిపప్పు అనేటటువంటిది ప్రజలకు అత్యంత ప్రాధమికమైన అవసరం. మన రికార్డుల ప్రకారం కందిపప్పు దాదాపు 50 లక్షల టన్నుల వరకు షార్టేజి ఉన్న కారణంగా, బ్లాక్ మార్కెట్ జరగడం, లేక ప్రక్క రాష్ట్రాల నుంచో లేక దక్షిణాఫ్రికా నుంచో దిగుమతి చేసుకోవడమనేది జరుగుతోంది. దీనివల్ల కందిపప్పు ధర దాదాపు రూ.200లు దాటిపోతున్న పరిస్థితులలో దీనికి సంబంధించి ప్రభుత్వం ముందస్తుగా ప్రణాళికలను తయారుచేసుకుని అమలు చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలోని రైతులు ఎక్కువగా మార్కాపురం దగ్గర నుంచి కందుకూరు వరకు ఈ కందిపంటను మిశ్రమ పంటగా వేస్తున్నారు. సాలు సాలుగా మిశ్రమ పంటగా వేస్తారు. ఇది మీ అందరికీ తెలిసిన విషయమే. కాబట్టి, ఈ కందిపంట సాగుకు సంబంధించి ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, ప్రమోట్ చేసేదానికి మరియు ప్రజల యొక్క ఆహారధాన్యాల అవసరాలు తీర్చేందుకు ఏ విధమైన చర్యలు తీసుకున్నారో చెప్పాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం–కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, ఈ చిరుధాన్యాలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. ఒకప్పుడు రాగులు, జొన్నలు మొదలైనవన్నీ ఎక్కువగా పేదవారే తినేవారు. కానీ, ఈ రోజున చాలా హై లెవెల్‌లో ఉన్నవారు కూడా వాటిని తింటున్నారు. అధ్యక్షా, నా ప్రశ్న ఏమిటంటే, ఈ చిరుధాన్యాలు పండించడానికి కొన్ని సంస్థలు ఒక ప్రత్యేకమైన కృషి చేస్తున్నాయి. ఉదాహరణకు అనంతపురం జిల్లాలో తింబర్తి అనే సంస్థ, కదిరి ప్రాంతంలో కొన్ని సంస్థలు వీటికోసం కృషి చేస్తున్నాయి. నేను వారితో మాట్లాడితే, మాకు ప్రభుత్వం నుంచి ప్రత్యేకించి ఏ విధమైన సపోర్టు రావడం లేదని చెపుతున్నారు. ప్రభుత్వం అటువంటి ఎన్‌జిఓ సంస్థలకు ఎటువంటి సపోర్టు ఇస్తున్నదనేది నా ప్రశ్న సార్.

రెండవది, ఈ చిరుధాన్యాలను పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలోకి తీసుకురావడానికి వ్యవసాయ శాఖ ద్వారా కృషి చేస్తే బావుంటుంది. కేవలం బియ్యమే కాకుండా, ఈ చిరుధాన్యాలను కూడా అందచేస్తే బావుంటుంది. ఇక మూడవ విషయం ఏమిటంటే – ప్రస్తుతం ఈ చిరుధాన్యాలకు సంబంధించి మార్కెట్ సమస్యలు కూడా ఉన్నాయి కాబట్టి, వాటికి సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకుంటారో మంత్రిగారు తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి టి. రత్నాబాయి (నామినేటెడ్): అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో ఏ,ఏ ఎన్‌జిఓల ద్వారా ఏ,ఏ కార్యక్రమాలు చేస్తున్నారు? ముఖ్యంగా గిరిజన ప్రాంతమైన రంపచోడవరం, ఐటిడిఏ పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలలో ప్రభుత్వం ఏ,ఏ కార్యక్రమాలను చేస్తోంది? ఆ కార్యక్రమాలను ట్రాన్స్‌పరెంట్‌గా ఎందుకు ముందుకు తీసుకువెళ్ళలేకపోతున్నారో దయచేసి గౌరవ మంత్రిగారు చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు(స్థానికసంస్థలు-విజయనగరం): అధ్యక్షా, అరెకర అన్నపూర్ణ అని గౌరవ మంత్రిగారు చెప్పారు. Theoretically, it looks to be very sensitive and good. కానీ, అది మా జిల్లాలోనే ఉంది సార్. కానీ, అది రైతులకు మాత్రం it is not practicable and even economically it is not viable. అయితే, ఆ ప్రాంతాలలో ఎన్.జి.ఓ.ల యొక్క పార్టిసిపేషన్ ఎక్కువగా ఉంటుంది. కానీ, ఈ ఎన్‌జిఓల పార్టిసిపేషన్ వల్ల ultimately for what aims and objectives these things are going on, అవి రైతులకు అయితే చేరడం లేదు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో అయితే, ఇంకా ఆ స్టేజికి అవి రాలేదు. This is only theoretical. ఇది కేవలం పత్రికలు, పుస్తకాలలో మాత్రమే ఉంటుంది తప్పిస్తే, ఫీల్డ్ లెవల్‌కి వెళ్ళేటప్పుడు మాత్రం ఖచ్చితంగా ఇవి లేవని నేను ఆ జిల్లా తరఫున రిప్రజెంట్ చేస్తున్నాను. ఈ విషయాన్ని నేను ఖచ్చితంగా తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి గారు పెసర పంటకు సంబంధించి నష్టపరిహారం అడుగుతున్నారు. శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇన్‌పుట్ సబ్సిడీ అనంతపురం జిల్లాకే ఎక్కువగా ఇవ్వడం జరిగింది. సుమారు రూ.559 కోట్లు ఎక్కువగా ఉంది. అనంతపురం జిల్లాలోనే చిరుధాన్యాలు కూడా ఎక్కువగా పండుతున్నాయి. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అనంతపురం జిల్లాలోనే పంట నష్టం ఉంది. రాగి ముద్దలతోటి అక్కడి ప్రజలు లంచ్ గానీ, డిన్నర్ గాని చేసేటటువంటి జిల్లా ఉన్నదంటే, అది కేవలం అనంతపురం జిల్లానే. రాగి ముద్దలు అనగానే మా సునీతమ్మగారు కూడా వచ్చారు. కనుక, మన గౌరవ సభ్యురాలు అడిగినటువంటి దానికి సంబంధించి చూస్తే, పెసర పంట వేసి నష్టపోయి ఉన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కనుక, అనంతపురం జిల్లాకు ఈ రోజున రాష్ట్రంలో దాదాపు రూ.692కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తే, అందులో రూ.559కోట్లు కేవలం ఒక్క అనంతపురం జిల్లాకే ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు ఇంకా ఏమైనా అటువంటి అంశాలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని కూడా ఇవ్వడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు కందిపంట గురించి అడిగారు. కంది పంట ఎక్కువ వేసేందుకు ఈ ప్రభుత్వం ప్రమోట్ చేస్తోంది. ఎందుకంటే, ప్రస్తుతం కందిపంట ధర కూడా ఎక్కువగా ఉంది కాబట్టి, రైతుకు కూడా గిట్టుబాటు అవుతోంది. కనుక, దానిని ఏ విధంగా ప్రమోట్ చేయాలనే దానికి సంబంధించి ప్రభుత్వం ఏరియా ఎక్స్‌పాన్షన్‌తోపాటు, ధర నిలబెట్టుకునేదానికి కూడా కంది పంటకు కూడా ముఖ్యమంత్రిగారు, ఏ విధంగా ఎం.ఎస్.పి. ఇస్తే, రైతుకు ఎట్రాక్టివ్‌గా ఉంటుంది, లాభదాయకంగా ఉంటుంది, వారు ఆసక్తి పెంచుకునే దానికి ఏ విధంగా ఉండాలనే దానికి సంబంధించి కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుంది.

ఈ సంవత్సరం మార్క్‌ఫెడ్ ద్వారా కూడా మార్కెట్ నిలబెట్టడానికి కూడా కొన్ని సెంటర్స్‌లో కందులను కూడా కొనుగోలు చేశాము. అలాగే, నేను ఈ రోజు ఉదయం ఈనాడు వార్తాపత్రికలో ఒక వార్త చూశాను. ఒక కంపెనీ తయారు చేసినటువంటిది ఒక హెక్టారుకు దాదాపు 25 క్వింటాళ్ళు దిగుబడి వచ్చేటటువంటిది అది 'రాక్ కంపెనీ'. ఈరోజున పత్రికలో మెయిన్ ఐటంగా వచ్చింది అది. అది రాక్ కంపెనీ. దాదాపు 25 క్వింటాళ్ళ దిగుబడి వచ్చేటటువంటి సీడ్ కనుక మనకు అందితే, రైతుకు కూడా లాభదాయకంగా వచ్చే అవకాశం ఉంది. దానిని కూడా ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. అంతేగాకుండా, ఈ కందిపంట వేసిన రైతులను కూడా ఇంకా ప్రోత్సహిస్తుంది ఈ ప్రభుత్వం. దాదాపు ఈ పంట ఒకహెక్టారుకు 25 క్వింటాళ్ళ దిగుబడి వస్తుందనే వార్త ఈ రోజున ఈనాడు పత్రికలో వచ్చింది. తమిళనాడు రాష్ట్రంలో ఈ పంట దిగుబడికి సంబంధించి ప్రూవ్ అయిందిట. దానిని మనం తీసుకుంటున్నాము.

గౌరవ సభ్యులు డా. ఎం. గేయానంద్ గారు అడిగినట్లుగా, ఈ అనంతపురం జిల్లాలోనే చిరుధాన్యాలు ఎక్కువగా ఉన్నాయి. దాదాపు రూ.30కోట్ల 36 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ అని చెపుతున్నామో, అది అనంతపురం జిల్లాకు కూడా ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. దాదాపు 47 మండలాలలో అది కూడా ఉంది. ఈ చిరుధాన్యాలను ప్రమోట్ చేసేదానికి దాదాపు రూ.30కోట్ల 36 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఈ ఎన్‌జిఓ సంస్థ ద్వారా అభివృద్ధి చేస్తున్నాము. అందులో అనంతపురం జిల్లా కూడా ఉంది. తప్పకుండా ఈ అనంతపురం జిల్లాకు కూడా ప్రయారిటీ ఇస్తున్నాము.

ఉ. 10.30

అదేవిధంగా సభ్యురాలు శ్రీమతి టి.రత్నాబాయి గారు, శ్రీ డి.జగదీశ్వరరావు గారు అడిగారు. ఈ స్కీము ద్వారా ఇంకా చిరుధాన్యాలను పెంచేందుకు, రైతుల్లో ప్రమోట్ చేసేదానికి ప్రయత్నిస్తున్నాము. మీ అనంతపురము జిల్లాలోనే 20 మండలాలున్నాయి గేయానంద్ గారూ.

డా.ఎం.గేయానంద్ః ఎన్‌జిఓలను కొంతమందిని పిలిచి వారితో మాట్లాడటం, వారిని సపోర్టు చేయడం చేస్తే బాగుంటుంది సార్.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులకు కూడా దీని మీద అవగాహన ఉండాలనే ఉద్దేశంతోనే దాని ప్రామాణికాలను కూడా చెప్పాను. ఎక్కడ ఏ ఎన్‌జిఓ చేస్తున్నారనేది కూడా చెప్పాను. మీక్కూడా ఒక అవగాహన ఉంటే దాంట్లో పార్టిసిపేట్ చేయడానికి వీలుంటుంది. మీరు అడగకపోయినా కూడా నేను అంత సమాచారం ఎందుకు చెప్పానంటే మీరు కూడా ఇన్‌వాల్వ్ అయితే బాగుంటుందనే దాని కోసమే చెప్పాను.

రెండవదేమంటే, ఇటీవల ఈ చిరుధాన్యాలు పెంచడానికి గాను, ఎరువులు, క్రిమి సంహారక రహితమైన పంటల పట్ల రైతులు ఆసక్తి కనపరచడానికి గాను 8 రోజుల పాటు సదస్సు నిర్వహించి ఇటీవల సుభాష్ పాలేకర్ గారి ప్రకృతి వ్యవసాయన్ని మనం ప్రమోట్ చేశాము. ఈ విషయం సభ్యులకు కూడా తెలిస్తే బాగుంటుంది. ఎందుకంటే, ఇది పెద్ద కార్యక్రమం. సుమారు రూ.5734 మంది రైతులను, 13 జిల్లాల నుండి తీసుకువెళ్లాము. ఎందుకంటే, దీంట్లో అందరూ ఇన్‌వాల్వ్

అయితేనే గానీ ఒక మార్పు తీసుకువచ్చే అవకాశం లేదు. ఈ ప్రకృతి వ్యవసాయం మీద ఈ రోజు ఉదయం నేనూ, మా స్పెషల్ సి.ఎస్. గారు కలిసి సుభాష్ పాలేకర్ గారితో మాట్లాడాము. నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు, స్పీకర్ గారు, మీతోకూడా మాట్లాడి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల్లో కూడా ఒక అవగాహన తేవడానికి సుభాష్ పాలేకర్ గారిని తీసుకువచ్చి అవగాహనా కార్యక్రమం పెడదామనే ఆలోచన కూడా చేశాము. ఈ నెల 28, 29వ తేదీల్లో అవగాహనా సదస్సును పెడదామని అనుకుంటే ఆయన అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. ఆయన గనుక 28, 29 తేదీల్లో అపాయింట్‌మెంట్ ఇచ్చి ఉంటే ఇక్కడ కూడా సదస్సు పెడదామని కూడా ఒక ఆలోచన చేశాము. ఎందుకంటే, ప్రకృతి వ్యవసాయం మీద ఎప్పుడైతే బాగా పబ్లిసిటీ వస్తుందో, రైతులు కూడా దానిపట్ల ఎక్కువ ఆసక్తి కనపరిచే అవకాశం ఉంటుంది.

అధ్యక్షా, జీరో బడ్జెట్ జీవామృతం ద్వారా తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ దిగుబడి ఏవిధంగా సాధించాలి, క్రిమి సంహారక మందులు వాడకుండా ఏవిధంగా పంటలు పండించాలనే దాని మీద కాకినాడలో 8 రోజులపాటు ఒక సదస్సును చైతన్య రాజు గారి కాలేజీలో నిర్వహించాము. దాదాపు ఒక్కో క్లస్టర్‌కి 20 నుండి 30 మంది రైతులు ఉండేలా, ఒక్కో జిల్లాకు 10 క్లస్టర్లని పెట్టి, రాష్ట్రవ్యాప్తంగా 130 క్లస్టర్లని ఒకే చోటకు తీసుకువచ్చి, ఆఫీసర్లని, అదేవిధంగా 5734 మంది రైతులను అక్కడ 8 రోజులపాటు ఉంచాము. ఈ 8 రోజుల పాటు సుభాష్ పాలేకర్ గారి సలహాలు, సూచనలు తీసుకున్న వాళ్లలో ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాల్లో 20 నుండి 50 మంది రైతులను ప్రకృతి వ్యవసాయం పట్ల ఆకర్షింపచేసి, వాళ్లని మోటివేట్ చేసేలా ఒక కార్యక్రమాన్ని మేము అక్కడ నిర్వహించాము.

అధ్యక్షా, సుభాష్ పాలేకర్ గారితో మళ్లీ తిరుపతి, గుంటూరుల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాము. అవకాశం ఉంటే మరోసారి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడా సుభాష్ పాలేకర్ గారు అపాయింట్‌మెంట్ ఇచ్చినప్పుడు ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్నాము. ఆ విధంగా చిరుధాన్యాలను ప్రమోట్ చేస్తున్నాము. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తున్నాము. ఏవిధంగానైనాసరే రెగ్యులర్ వ్యవసాయం నుండి రైతులను కొంతవరకు డైవర్ట్ చేయాలి, ఎరువులు, పురుగుమందుల రహితమైన పంటలను ప్రమోట్ చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ విధంగా చేస్తోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: Chengal Rayudu garu, please put your question.

శ్రీమతి టి.రత్నాబాయిః అధ్యక్షా, నా ప్రశ్నకు మంత్రి గారి నుండి సమాధానం రాలేదు. ట్రైబల్ ఏరియాస్‌లో ఏ ఆర్గనైజేషన్లు పనిచేస్తున్నాయో దయచేసి మంత్రి గారిని చెప్పమనండి అధ్యక్షా. నా ప్రశ్నలకు కూడా రిప్లై రావాలి కదా?

MR.CHAIRMAN: Please resume your seat. I have gone to the next question.

## గర్భిణీ స్త్రీలకు నిత్యావసర వస్తువులు

ప్రశ్న నెం.9115 (103)

శ్రీ బి.చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం & శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కేంద్ర ప్రభుత్వం గర్భిణీలు మరియు నవజాత శిశువులకు అంగన్‌వాడీల ద్వారా నిత్యావసర సరకులను సమకూరుస్తున్నదా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన మహిళాభ్యుదయం & శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత):

అ) అవునండీ. స్త్రీలకు మాత్రమే సమకూర్చడమవుతుంది.

ఆ) (1) కేంద్ర ప్రభుత్వం, 50:50 రాష్ట్ర వాటా విధానంతోపాటు ఒక్కొక్క లబ్దిదారునికి రోజుకు రూ.7/- ల ఖర్చుతో గర్భిణీ మరియు పాలిచే మహిళలకు అదనపు పౌష్టికాహారాన్ని సమకూర్చుతున్నది.

(2) కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన పథకం (ఐజిఎంఎస్‌వై) క్రింద గర్భిణీల ఖాతాకు రూ.6000/-ల మొత్తాన్ని జమచేయడమవుతుంది. ఈ పథకాన్ని మార్గదర్శక జిల్లాగా పశ్చిమ గోదావరి జిల్లాలో అమలుపరచడమయింది.

శ్రీ బి. చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గతంలో..

మిస్టర్ ఛైర్మన్: పుల్లారావు గారూ, సభ్యురాలు రత్నాబాయి గారు ట్రైబల్ ఏరియాలో అవగాహనా సదస్సులను గురించి అడిగారు. దానికి సమాధానం చెప్పండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, సభ్యురాలు అడిగిన ప్రశ్నకు సంబంధించి వారికి సమాధానం పంపించాము. ఇందాక మీరు సమయం ఇవ్వలేదు కాబట్టి చెప్పలేకపోయాను.

మిస్టర్ ఛైర్మన్: చాలా సమయమిచ్చాను, ఇంకెంత సమయమివ్వాలి?

శ్రీమతి టి.రత్నాబాయి: మంత్రిగారూ, గిరిజనులతో కూడా ఇంటరాక్ట్ అయ్యేది ఉంటే చెప్పండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, సభ్యురాలు కొంచెం అసంతృప్తితో ఉన్నారు కాబట్టి నాకు కొద్దిగా సమయమిస్తే వారు అడిగిన ప్రశ్నకు కూడా జవాబిస్తాను. గౌరవ సభ్యురాలు రత్నాబాయి గారు చెప్పినట్లు ఎవరైతే ఎన్‌జిఓలు ఉన్నారో, వాళ్లతోపాటు పీపుల్ రిప్రజెంటేటివ్స్ ఎవరైతే అక్కడ ఉంటారో, వాళ్లని కూడా ఇన్‌వాల్వ్ చేయమని మేము కమ్యూనికేట్ చేస్తాము.

శ్రీమతి టి.రత్నాబాయి: థాంక్యూ సార్.

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, గతంలో అంగన్‌వాడీ కేంద్రాలకు multi mineral nutritious food ని సప్లై చేసేవాళ్లు. గత 21 నెలలుగా అలాంటి ఫుడ్‌ని గర్భిణీ స్త్రీలకు గానీ, పిల్లలకు గానీ ఇవ్వడం లేదు. బియ్యం, బేడలు, ఉప్పు, పప్పు.. ఉప్పు ఇవ్వడం లేదు గానీ, పప్పు ఇస్తున్నారు. ఇవి కూడా లిమిటెడ్‌గా ఇస్తున్నారు. ఈ ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన పథకం చూస్తే, ఇంతకుముందు ఏ పథకం కొత్తగా వచ్చినా అనంతపురం జిల్లాలో టేకప్ చేసేవాళ్లు. ఆరోగ్యశ్రీని తీసుకున్నా కూడా శ్రీకాకుళం, ఆదిలాబాద్, అనంతపురం జిల్లాల్లో తీసుకున్నారు. వర్షపాతం చాలా తక్కువగా ఉన్న జిల్లా, కూలీల సంఖ్య ఎక్కువగా ఉన్న జిల్లా ఇది. ఇక్కడ మెన్షన్ చేయడమేమో అనంతపురం జిల్లా అని కేంద్రానికి పంపించారు, ఫైనల్‌గా అమల్లోకి వచ్చేటప్పటికి అది పశ్చిమ గోదావరి జిల్లా అయిపోయింది. నేను జిల్లాల మధ్య గొడవ పెట్టాలని చెప్పడం కాదు. ఒక క్రైటీరియా ఉండాలి కదా? ఆ క్రైటీరియాని తీసేసి మంత్రి గారు సొంత జిల్లాలో దీన్ని తీసుకువచ్చారు. దీన్ని ఒక్కసారి పునరాలోచించి అనంతపురము జిల్లాను గానీ, లేదా రాష్ట్రంలో మూడు డివిజన్స్‌ని తీసుకున్నా ఫర్వాలేదు. ఆ రకంగా దీన్ని టేకప్ చేయాలని కోరుతున్నాను. అలాగే, మల్టీ న్యూట్రిషియస్ ఫుడ్ ఇచ్చే కార్యక్రమాన్ని ఎప్పటిలోపు మీరు రెస్టోర్ చేస్తారు? అసలు రెస్టోర్ చేయాలన్న ఆలోచన ఏమన్నా ఉందా? చేస్తే, ఎప్పటిలోపు చేస్తారు? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణిః అధ్యక్షా, మంత్రి గారిచ్చిన సమాధానంలో పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకని చెప్పారు. కానీ, గర్భిణీ స్త్రీలకు 5 కేజీల బియ్యం, కందిపప్పు, నూనె ఇస్తున్నారు. అది పౌష్టికాహారం క్రిందకు ఎలా వస్తుంది? ఆ 5 కేజీల బియ్యం నెలంతా సరిపోతుందా? దయచేసి దాని మీద మీరు శ్రద్ధ తీసుకోవాలి. ఏదో ఇస్తున్నామంటే ఇస్తున్నాం అన్నట్లుగా కాదు. కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా, పుష్టిగా పెరగాలన్న ఉద్దేశంతో ఈ ప్రోగ్రాం పెట్టారు గానీ, ఏదో ఇస్తున్నామన్నట్లుగా మాత్రం కాదు.

మొట్టమొదట అనంతపురం జిల్లాలో ఈ పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టారు. మరి ఈ రోజున అనంతపురం జిల్లా కరవు జిల్లా. అనేకమంది కరవుతో బాధపడుతున్నారు. ఈ జిల్లాకిచ్చిన ప్రోగ్రాముని ఇప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాకి ఇచ్చారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఏమి అధ్యక్షా? అక్కడి వాళ్లు బాగానే ఉన్నారు. వాళ్లకివ్వడం అన్యాయం. ఇది పక్షపాత వైఖరి అధ్యక్షా. దయచేసి, ఆ పథకం అనంతపురము జిల్లాకే రావాలని మీ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీమతి పీతల సుజాతః అధ్యక్షా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా 7 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు కూడా మన అంగన్‌వాడీ సెంటర్లలో పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 257 –ఐసిడిఎస్ ప్రాజెక్టు ఉన్నాయి. 55,607 సెంటర్లలో మనం ఈ ఐసిడిఎస్ పథకం ద్వారా సప్లిమెంటరీ న్యూట్రిషన్ క్రింద పౌష్టికాహార సంబంధితమైన ఆహారాన్ని అందివ్వడం జరుగుతోంది.

అదేవిధంగా చూస్తే, ఈ రోజున పశ్చిమ గోదావరి జిల్లా మంత్రి గారి జిల్లా అని సభ్యులు అన్నారు. ఇది మనం ఎంపిక చేసింది కాదు. వాస్తవానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు హెల్త్

ఇండికేటర్స్ దృష్టిలో ఉంచుకుని, మాల్ న్యూట్రిషన్ ప్రాబ్లం ఎక్కడ ఉందో, దాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఐడెంటిఫై చేసి పశ్చిమ గోదావరి జిల్లాని ఎంపిక చేయడం జరిగింది. ఎందుకంటే, ఏజెన్సీ ఏరియా ఈ జిల్లాలో ఎక్కువగా ఉంది కాబట్టి, ఆ విధంగా పెట్టినట్టున్నారు. ఐఎంఆర్, ఎంఎంఆర్ రేటు ప్రాతిపదికగా ఈ జిల్లాని ఎంపిక చేశారు.

అధ్యక్షా, ఈ రోజున చూస్తే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఈ గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు 50:50 షేర్ ఇస్తున్నారు. రూ.350 కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే, రూ.350 రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. అయితే, మన గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రూ.350 తోబాటు, అదనంగా రూ.16.5 పైసలు భరిస్తోంది. మొత్తం మీద రోజుకి రూ.20/-తో pregnant ladies and lactating mothersకి పౌష్టికాహారమైనటువంటి పప్పు, ఆకుకూరలు, కోడిగ్రుడ్లు ఇస్తున్నాము. న్యూట్రిషన్ సంబంధితమైన న్యూట్రిషన్ ఫుడ్ ఇస్తున్నాము.

అదేవిధంగా ట్రైబల్ ఏరియాలో "గిరి గోరుముద్దలు" అన్న పథకం క్రింద 24 ట్రైబల్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో మనం ఈ పోషకాహార సంబంధమైన ఆహారాన్ని ఇవ్వడం జరుగుతోంది. 2004 మెయిన్ అంగన్‌వాడీ సెంటర్స్‌లో మనం ఈ ఫుడ్ ఇస్తున్నాము. అదేవిధంగా 1818 మినీ అంగన్‌వాడీ సెంటర్లలో కూడా ఈ ఫుడ్ ఇస్తున్నాము. మొత్తం మీద 4358 అంగన్‌వాడీ కేంద్రాల్లో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని బాలబాలికల పౌష్టిక స్థితి మెరుగుపరచడానికి ఈ కార్యక్రమాన్ని గత సంవత్సరం ఆగష్టు 15వ తేదీన మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి చేతుల మీదుగా విశాఖపట్నంలో ప్రారంభించడం జరిగింది.

ఉ. 10.40

గిరి గోరుముద్దలు అనే ఈ పథకం క్రింద 24 ప్రాజెక్టులు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి మరియు పశ్చిమ గోదావరి వంటి 5 జిల్లాల్లో అమలవుతున్నాయి. సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి గారు కూడా ఇప్పుడే చెప్పారు. అనంతపురం జిల్లాకు బదులు పశ్చిమ గోదావరి జిల్లాలో టేక్ హోం రేషన్ స్కీము పెట్టారన్నారు. ప్రస్తుతం మనం 153 సెంటర్స్‌లో ఈ టేక్‌హోమ్ రేషన్ ఇస్తున్నాం. దీనిలో భాగంగా మూడు కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అరకిలో నూనె, 16 గుడ్లు ఇస్తున్నాం. దీన్ని ఖచ్చితంగా మిగతా సెంటర్లలో కూడా వర్తింపచేస్తామని కూడా తెలియచేస్తున్నాం. గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకి సంపూర్ణ భోజనం అందివ్వాలని, పోషక విలువలతో కూడినటువంటి ఆహారం ఇవ్వాలని, రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా వుండాలని, మాతాశిశు మరణాలను తగ్గించాలని, తల్లీ-బిడ్డ క్షేమంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం ద్వారా చేపట్టడం జరిగింది.

అలాగే, గౌరవ ముఖ్యమంత్రి గారు IMR, MMRల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ముఖ్యంగా మహిళల పట్ల శ్రద్ధతో వారు ఈ సమావేశాల్లోనే ఒక మాట చెప్పినట్లు గుర్తు. ఎందుకంటే ఒక తల్లి కుటుంబంలోని వారందరికీ వంట చేసిపెట్టి తనకు మాత్రం వున్నా, లేకున్నా మంచినీరు త్రాగి ఉంటుంది. అయితే ఆ మహిళకి ఎలాంటి అనారోగ్యం వచ్చినాసరే పైకి చెప్పుకోలేనటువంటి పరిస్థితి ఉంటుంది. ఆ విధంగా పోషకవిలువలు లేనటువంటి ఆహారం తిని తాను చాలా అనారోగ్యానికి పాలవుతోంది. కాబట్టి, ఒక మహిళని, ఒక తల్లిని మనం కాపాడుకోవాలి కాబట్టి,

మహిళలకి ప్రత్యేకించి మంచి పోషక విలువలతో కూడనటువంటి ఆహారం అందజేయాలని, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మానిటరింగ్ చేస్తున్నారు. డెఫినెట్‌గా తరువాత ఏ ప్రాజెక్ట్ రాష్ట్రంలో వచ్చినాసరే, అనంతపురం జిల్లాకి మేము మొదటి ప్రాధాన్యత ఇస్తామని కూడా సభాముఖంగా తెలియచేస్తున్నాను.

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివ కుమారి(శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, పౌష్టికాహారానికి సంబంధించి కొన్ని మండలాల్లో అక్కడి సెంటర్లలోనే వండిపెట్టడం అనేటువంటిది జరుగుతోంది. కొన్ని మండలాలలో గుడ్లు, పప్పు, బియ్యం మరియు నూనె ఇంటికి ఇచ్చేస్తున్నారు. అయితే, ఈ విధంగా ఇళ్లకు ఇచ్చినటువంటి గుడ్డుని పట్టుకెళ్లి శుభ్రంగా భర్త మందేసి ఇంటికి వస్తే వేయించి భర్తకి పెట్టవలసి వస్తోంది. గర్భిణీ స్త్రీ తినడానికైతే ఏమీ వుండటం లేదు కాబట్టి, ఏవైతే కొన్ని మండలాల్లోని సెంటర్లలో పౌష్టికాహారం పెడుతున్నామో, అలాకాకుండా అన్ని మండలాల్లో కూడా గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు కూడా అక్కడి అంగన్‌వాడీ సెంటర్‌లలోనే ఆహారం వండి పెట్టి, వారు అక్కడే తిన్న తరువాత సాయంత్రం వరకు అక్కడే వుండేలాగా చూడాలి. తరువాత కొన్ని సెంటర్‌లను మేము చూసినప్పుడు వారు ఏమంటున్నారంటే – ఏదైనా చేతి వృత్తి పని కూడా కల్పిస్తే కూడా బాగుంటుందని వారు చెప్పడం జరుగుతోంది. ఈ విషయాన్ని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, మంత్రిగారు నా ప్రశ్నకి సమాధానం ఇవ్వలేదు. మల్టీ మినరల్ న్యూట్రిషియస్ ఫుడ్ గతంలో సప్లై చేస్తూ వున్నాము. ఏపీ ఫుడ్స్ ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు ఆ ఫుడ్ ఇస్తున్నాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఫుడ్ ఇవ్వటం లేదు. మీరు ఏపీ ఫుడ్స్ ద్వారా న్యూట్రిషియస్ ఫుడ్ ఇచ్చే విధానాన్ని పునరుద్ధరిస్తారా, పునరుద్ధరించరా? పునరుద్ధరించడమైతే ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారు? దయచేసి చెప్పాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకి సంబంధించి ఏపీ ఫుడ్స్ ద్వారా ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పుడు బాలామృతం ఇచ్చేవాళ్లం. అది మంచి శక్తివంతమైన ఆహారమనేది వాస్తవం. అయితే, ఆ సంస్థ 9వ షెడ్యూల్‌లో వుండటం వల్ల మనకు ప్రాబ్లమ్ అయ్యి ఫుడ్ సరఫరా ఆగిపోయింది. దానికి బదులుగా మనం టేక్‌హోమ్ రేషన్ ఇస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. మన రాష్ట్రంలో వెంటనే ల్యాండ్ చూసి ఆ ప్రాజెక్ట్‌ను మనం కట్టాలి, త్వరలో ఫుడ్ మనం అందచేయాలని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు. త్వరితగతిన కొత్త రాష్ట్రంలో కూడా ఏపీ ఫుడ్స్‌ను పెడతామని కూడా సభాముఖంగా తెలియచేస్తున్నాము. అదేవిధంగా గౌరవసభ్యురాలు అడిగినట్లుగా ఈ టేక్‌హోమ్ రేషన్ ఇస్తున్నాం. ఇది కూడా కొంత కాలం వరకే ఇస్తామండీ. ఎందుకంటే భవిష్యత్తులో మనం ఏపీ ఫుడ్స్ రెడీ చేసుకున్న తరువాత, దాని ద్వారా సప్లిమెంటరీ న్యూట్రిషియస్ ఫుడ్ ఇస్తాము.

గతంలో ఏపీ ఫుడ్స్ ద్వారా ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల వయస్సు గల పిల్లల వరకు బాలామృతం ఇచ్చేవాళ్లం. దీనిని మళ్లీ పునరుద్ధరించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చాలా సీరియస్‌గా వున్నారు కాబట్టి, మన రాష్ట్రంలో కూడా కొత్తగా ఏపీ ఫుడ్స్ ఏర్పాటు చేస్తామని కూడా తెలియచేస్తున్నాం. గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా సరుకుల్ని ఇంటికి ఇచ్చేస్తుంటే గనుక,

వారికి పోషకాలు అందటం లేదని అన్నారు. అది కొంతకాలమే. ఏపీ ఫుడ్స్ మనుగడలోకి వచ్చిన తరువాత అన్నీ కూడా అందజేస్తాము. గ్యాప్ ఎక్కడ వచ్చిందంటే గతంలోనే సెంటర్స్‌కి చాలా మంది రావటం లేదు. దానివల్ల మొదట్లో కొంచెం ఇబ్బంది వచ్చింది. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా ఎక్కడికక్కడ అవేర్‌నెస్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. పంచాయితీ రాజ్, హెల్త్ డిపార్ట్‌మెంట్, రూరల్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ల ద్వారా ఆశా వర్కర్‌లు, అంగన్‌వాడీలతో అవగాహన ర్యాలీలు ఏర్పాటు చేస్తున్నాం. అందువల్ల, గర్భిణీ స్త్రీలందరూ కూడా అంగన్‌వాడీ సెంటర్లకు వచ్చి తింటేనే బాగుంటుంది. సభ్యులు చెప్పినట్లుగా దానికోసమే ప్రయత్నం చేస్తున్నాం, త్వరలోనే మన ఆశయం కూడా నెరవేరుతుందని ఆశిస్తున్నాను.

## నూతన ఇసుక విధానం

ప్రశ్న నెం. 9220 (104)
సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌సిలు,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం & శిశు సంక్షేమం & గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) 2016వ సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక విధానాన్ని ఏదైనా ప్రకటించిందా; అయితే ఆ వివరాలు ఏమిటి ?

ఆ) ఇసుక త్రవ్వకాలపై గతంలో చోటు చేసుకున్న అక్రమాలపై ఏం చర్య తీసుకున్నారు.?

గౌరవనీయులైన మహిళాభ్యుదయం & శిశు సంక్షేమం & గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి (శ్రీమతి పీతల సుజాత )

అ) అవునండీ. రాష్ట్రంలో నిర్మాణ కార్యకలాపాన్ని వృద్ధి చేయడానికి ఏవిధమైన రుసుం, పన్నులు వసూలు చేయకుండా సాధారణ ప్రజలందరికీ ఇసుక సరఫరా చేయడానికి 02-03-2016 నుండి అమల్లోకి వచ్చే విధంగా ప్రభుత్వం సవరించిన విధానాన్ని రూపొందించింది. మార్గదర్శకాలు, విది విధానాలు ఖరారు దశలో ఉన్నాయి. తదానుసారంగా ప్రజలు, ఇసుకను పూర్తిగా వినియోగంచుకోవడం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, 04-03-2016 తేది గల మె.మో.నెం. 3060/ ఎం.II(1)/2016-3 ద్వారా ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది.

ఆ) సెర్ప్ నివేదిక ప్రకారం 04.03.2016 నాటికి రెవిన్యూ విజిలెన్స్ మరియు పోలీసు శాఖలు 2727 కేసులను నమోదు చేసి, అక్రమ ఇసుక త్రవ్వకం / రవాణాపై రూ.22.39 కోట్ల మేరకు అపరాధ రుసుంను విధించాయి.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(స్థానిక సంస్థలు–గుంటూరు): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే ప్రభుత్వం గతంలో తీసుకున్నటువంటి విధానం బాగోలేదని ప్రస్తుతం ఆ విధానాన్ని మారుస్తున్నామన్నారు పాత విధానం బాగుండకపోవటానికి కారణాలు కూడా ఒకసారి ఆలోచించుకోవాల్సినటువంటి అవసరం వుంది. నూతన విధానంలో ఏ,ఏ

అంశాలను పొందుపరుస్తున్నారనే  దాని మీద విచారించుకోవాల్సిన అవసరముంది. దీనిలో మొదటి సమాధానంలో మేడమ్ సుధీర్ఘంగా చెప్పారు. కలెక్టర్లకి ఆదేశాలు ఇచ్చాం, వాళ్లను విధివిధానాలను రూపొందించమని చెప్పామన్నారు. దీనితో రాష్ట్రంలో నిర్మాణ కార్యకలాపాలను వృద్ధి చేయడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. ఇక్కడ ఒక విషయం ఆలోచించాలి. ఇసుక, మట్టి అనేది ఇవాళ కేవలం నిర్మాణానికి మాత్రమే కాకుండా, అనేక చోట్ల ఉన్న చేలను చదును చేసుకోవడానికి ఒక చేను నుండి ఇంకో చేనుకు తరలిస్తున్నారు. కాబట్టి, విధివిధానాలను మీరు పొందుపరిచినప్పుడు, రాష్ట్రంలో నిర్మాణ కార్యకలాపాల్ని మరియు వ్యవసాయ భూముల్ని చదును చేసుకోవడానికి పెడితే, రైతుల మీద భారం లేకుండా చేస్తే నూతన ఇసుక విధానానికి పరమార్థం వుంటుంది.

రెండవ ప్రశ్నలో చూసినట్లయితే, కొంచెం వెనక్కి పోవలసినటువంటి అవసరం వుంది. అందువల్లనే రెండవ ప్రశ్న కూడా వేసింది. గతంలో జరిగిన అక్రమాల మీద, అవినీతి కార్యక్రమాల మీద ఏం చర్యలు తీసుకున్నారనే దానికి మీరొక సమాధానం ఇచ్చారు. తేదీ.04-03-2016  సెర్ఫ్  నివేదిక ప్రకారం రెవిన్యూ విజిలెన్స్ మరియు పోలీసు శాఖలు 2727 కేసులను నమోదు చేసి, రూ.22.39 కోట్ల మేర అపరాధ రుసుంను వసూలు చేశామన్నారు.  ఆశ్చర్యం ఏమిటంటే– నిన్న మళ్లీ ఇదే ప్రభుత్వం ఇక్కడ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ముందు అప్పియర్ అయ్యింది. నిన్న అప్పియర్ అయినప్పుడు ఎన్ని కేసులని వారు అడిగితే మీరు చెప్పిన దాంట్లో ఎంత తేడా అంటే ఇక్కడేమో 2,727 కేసులన్నారు, గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఇచ్చిన సమాచారంలో 32,398 కేసులు నమోదు చేసి, రూ.39 కోట్లు జరిమానా విధించామని తెలిపారు. ఇక్కడేమో 2,700  ఏమిటీ, అక్కడ 32 వేలు ఏమిటీ, ఏ తేడా  ఎందుకు వచ్చింది?

ఉ.10.50

అధ్యక్షా, ఎవరెవరిమీద కేసులు ఉన్నాయనేది మీరు చూసుకోవాలి. దీనిలో మీరు కనుక చూచినట్లయితే చాలా ఆశ్చర్యకరమైన విషయాలున్నాయి.  గతంలో ఉన్న ఈ విధానాన్ని అసలు ఎందుకు మారుస్తున్నారు?

అక్రమాలు జరిగినవి అని ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకున్నారు. అక్రమాలు జరిగినవాటిలో చాలా వార్తాపత్రికలలో ఇసుకాసురులని దానిలో నలుగురు మంత్రులు, ముప్పైఆరు మంది శాసనసభ్యులు, ముగ్గురు శాసనపరిషత్ సభ్యులు, ఇద్దరు జిల్లాపరిషత్ ఛైర్మన్లు, ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఉన్నారని వివరాలన్నీ ఇచ్చారు. ఇంత చేసిన తరువాత పర్యావరణానికి చాలా ముప్పు వస్తుందని, ఈ కేసు హైకోర్టు దాకా వెళ్లింది. హైకోర్టు వారు ఏమన్నారంటే – మాకు హైకోర్టులో మిగతా కేసులతో పాటు ఈకేసులను కూడా విచారణకు తీసుకోవడానికి సమయం చాలడంలేదు కాబట్టి, ఒక విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేయమని నేను ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నానని అన్నారు.

హైకోర్టు వారు ఒక స్పెషల్ కమిటీని ఏర్పాటు చేసి దానికే అధికారాలు ఇవ్వమన్నారు. ఆ కమిటీలో మిగతా కార్యదర్శులందరినీ కూడా నియమించమన్నారు. విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో, వారికి ఈ మొత్తం కేసుల్ని విచారించే అధికారాలు కూడా ఇవ్వమన్నారు. దాని మీద మీరు చర్యలు  ఏమి తీసుకున్నారో చెప్పండి.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వాళ్లు పర్యావరణానికి ఇబ్బంది అవుతుంది, భూగర్భ జలాలు కూడా ఇబ్బందికరంగా ఉన్నాయని చెప్పారు. దాని మీద, మీరు ఏం చర్యలు తీసుకున్నారు? ఇంతకుముందు ఉన్నటువంటివారి మీద మీరు తీసుకున్న చర్యలేమిటి? ఏదో పదో, వందో, వెయ్యి రూపాయలలో వారికి జరిమానా వేశామనేది కాదు. ఇసుక అక్రమాలకు సంబంధించిన వార్తాపత్రికల క్లిప్పింగ్‌లు కావాలంటే 30, 40 దాకా ఉన్నాయి. అవి మీకిస్తాను. ఇది ఎంతో పెద్ద సెన్సేషన్ అయ్యింది. ఇసుక అక్రమాల మీద సెన్సేషనల్ కేసులు ఉన్నవి. వాటి మీద తీసుకునే చర్యలు ఏమిటి? కొందరు అధికారులను కూడా అవమానపరిచిన కేసులు కూడా ఉన్నాయి. వాటన్నింటిమీద మీరేమి చర్యలు తీసుకున్నారు? హైకోర్టు డైరెక్షన్స్ ప్రకారం మీరు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమిటీ వేయబోతున్నారా? వీటన్నిటిమీద పూర్తి వివరాలు ఇవ్వవలసిందిగా నేను కోరుతున్నాను.

SRI C. RAMACHANDRAIAH (Assembly Constitution): Sir, most vexed issue in the State is the sand policy. ముందు ఆవిధానం ఎందుకు పెట్టారో, దాని తరువాత ఎందుకు మార్చారో, ప్రభుత్వం ఎందుకు కంట్రోల్ చేయలేక పోయిందో చాలా puzzlingగా వుంది. బాధపడకండి, ఏపార్టీకైనా నేను అదే చెబుతున్నాను. ఇదేమిటిసార్! people's representatives have been made as Moghal Emperors in the State. శాసన సభ్యులు ఏది చెబితే అది వేదమా? చివరికి పంచుకోవడానికి కూడా బార్డర్స్‌లో కొట్టుకున్న శాసన సభ్యులు కూడా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో మేము అడిగినదానికి ఒకసారి సమాధానం చెబుతూ....

SRI DWARAPUREDDI JAGADEESWARA RAO: We are in democracy Sir.

SRI C. RAMACHANDRAIAH: What type of democracy? It is a fascism that is being adopted here. That is my thinking. వందల కోట్ల రూపాయలు. గుండెలె మీద చెయ్యివేసుకుని, బాధ్యతగల శాసనసభ్యులుగా ట్రెజరీ బెంచెస్‌లో ఉండాలని కూడా ఆలోచించుకోనివ్వండి. ఇది వాస్తవమా, కాదా? ఏవిధంగా ప్రభుత్వం అంత ఇది ఇస్తే... ఆప్రక్కన ఒక క్రైమ్ జరుగుతుంటే, నేను ఒక బాధ్యతగల పౌరుడిగా దానిని ప్రివెంట్ చేయటానికిపోతే, what is your jurisdiction and why you have done it అంటే what type of message we are sending to the Society? ఒక ఎమ్మార్వోకు జ్యూరిస్‌డిక్షన్ లేదు, ఆమె పట్టుకునే హక్కు లేదని స్వయంగా ముఖ్యమంత్రిగారే అంటే మనం ప్రజల్లోకి ఏం మెసేజ్ పంపిస్తున్నాము? What type of message we are sending to the Society Sir ?

MR. CHAIRMAN: Only supplementary Sir.

శ్రీ సి.రామచంద్రయ్య: కాదు మాకు సంతోషం. మీరు ఇవన్నీ చేస్తానంటే మాకు చాలా సంతోషం. మేము లోపల చాలా ఆనందపడుతూ వుంటాము. ఏదో బయటకి అలా మాట్లాడుతుంటాము. సార్, మంత్రిగారు ఇచ్చినటువంటి రిప్లైలో 20 కోట్ల పైచిలుకు పెనాల్టీ వేసినట్లు చెప్పారు. It is only a tip of iceberg. ఇంత పెద్ద రాష్ట్రం. మా వర్రీ అంతా అది కాదు. మా మెయిన్ వర్రీ ఏమిటంటే – పెన్నానది ఉంది. పెన్నానది అంతా Lime Stone Belt. మాకు సర్ఫేస్‌లోనే లైమ్‌స్టోన్ ఉంటుంది. మాకు పది అడుగులు, పదిహేను అడుగులలో ఉంటుంది. మీరు పెన్నానదిలో మొత్తం ఇసుక తీసిపారేస్తే స్టోన్ బయటకు వచ్చింది. వాటర్ ఫ్లో అయితే

percolation లేదక్కడ. దానివల్ల మాకు రివర్ బ్యాంక్స్‌లో ఉండే గ్రామాలలో బోర్లలో నీళ్లు రావడంలేదు. అది ఒకటి మెయిన్. రెండవది బ్రిడ్జెస్ కట్టివుంటే బ్రిడ్జ్ కాలమ్స్ దగ్గర కూడా మట్టితీసేస్తే, ఆ కాలమ్స్ బలం తగ్గిపోదా ? ఇది చాలా అరాచకమైనటువంటి సిద్ధాంతము.

MR. CHAIRMAN: Right Sir,

శ్రీ సి.రామచంద్రయ్య: ముఖ్యమంత్రిగారు, నేను కలిసి చాలా సంవత్సరాలు కలిసి పని చేశాము. ఒక చిన్న అవినీతి ఆరోపణ వచ్చినా వారిని పిలిచి మందలించమని ఆయన మాకు చెప్పేవారు. There is no transaction in the dispensation, which is not tainted and all most all every body is being considered as an unholy cow. అందువల్ల పాలసీస్ ఏదో మార్చారు. దీనికి ఇంకా మొడాలిటీస్ రాలేదు. కానీ, ప్రభుత్వం ఇదొక్కటే కాదు. You take any issue seriously. లేదంటే, అల్టిమేట్‌గా మీకు చెడ్డపేరు వస్తుందంటే మాకు ఆనందం, మాకు సంతోషం. ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకిస్తే మాకు (విపక్షాలకు) సంతోషమే, నేను కాదనను. కానీ, మీరు మంచి అడ్మినిస్ట్రేషన్ ఇవ్వండి.

డా.కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, ఇది చాలా సెన్సిటివ్ సబ్జెక్టు. గౌరవ సభ్యులు శ్రీ రామచంద్రయ్యగారు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు చాలా మంచి ఉద్దేశంతో మాట్లాడారు. పూర్వం ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాలకు కలిపి రూ.50, 60 కోట్లు మాత్రమే వచ్చి, మిగిలినదంతా ఈ శాండ్ మాఫియా వాళ్లు దోచుకునేలా తయారైనది. కొత్తగాకాదు, పూర్వం నుండే తయారైంది. 23 జిల్లాలలో 60 కోట్ల రూపాయల రెవిన్యూ మాత్రమే వచ్చేది. ఈ మాఫియాను తగ్గించాలనే మంచి ఉద్దేశంతో, మహిళలకు ఇసుక రీచులిచ్చి అందులో వచ్చిన కొంత డబ్బును రైతు సాధికారిత సంస్థ ద్వారా రైతు రుణాల మాఫీ కోసం చెల్లించేలా చేద్దామనే మంచి ఉద్దేశంతో చెబితే, ఖచ్చితంగా అది ఫెయిలయ్యిందని అందరూ ఒప్పుకున్నారు. క్యాబినెట్ భేటీలో గౌరవ ముఖ్యమంత్రిగారు 19 మంది మంత్రుల్నీ అడిగారు. ప్రతి ఒక్క మంత్రి కూడా ఇది మనకు అప్రతిష్ట తెచ్చింది, దీనిని క్యాన్సిల్ చేసేద్దామని అన్నారు. Then, he took a bold decision. దేశంలో ఎక్కడాలేని విధంగా ఇసుకను ఫ్రీ చేసేద్దామని ఆయన అన్నారు.

అధ్యక్షా, నేను ఖచ్చితంగా చెబుతున్నాను. జరిగిన తప్పులు జరిగినవి. రాజకీయనాయకులకు పార్టీలేమున్నా ఉంటాయి, ఏ పార్టీలోనైనా వాళ్లు ఉంటారు. కానీ, మాఫియాకు మాత్రం పార్టీలేదు. ఎవరు అధికారంలో ఉంటే వారి దగ్గరకే వాళ్లు వస్తారు. అందరి దగ్గరకూ చేరతారు. మనకు తెలియదు, వారు మన వెనకాలే ఉన్నారని.

శ్రీ సి.రామచంద్రయ్య: బాగా తెలుస్తుంది సీట్లల్లోనే ఉన్నారని.

డా.కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, ఆ మాట కరెక్టు కాదు. మాఫియా చేసేవాళ్లు అన్ని పార్టీలలో ఉంటారు. ఆవిషయానికి వచ్చే సరికి అందరూ కలిసిపోతారు. దయచేసి నేను ఒక్కటే అంటున్నాను. చాలా చోట్ల ఒక పొరపాటు జరుగుతోంది. మనం ఎక్కడో ఒకచోటకి వెళతాం. చాలా చోట్ల తప్పులు జరుగుతున్నాయి. ఫలానా వాడితో కలిసివున్నామని మన ఫొటో వేసేస్తారు. మనదగ్గరకు ఎవరైనా వచ్చి సెల్ఫీనో, ఫోటోనో అంటారు. ఏయ్ నువ్వెళ్లి పోలీస్ స్టేషన్ నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకురా అంటామా? ఇప్పటి దాకా మన దగ్గరకు వచ్చి ఎవరైనా ఫోటో దిగుతామంటే – ఛ, ఛ

కుదరదయ్యా అని రాజకీయ నాయకులు ఎవరిమైనా అంటామా? దాన్ని ఎవరైనా అడుగుతామా? నువ్వు పోలీసు క్లియరెన్స్ తీసుకురా, 'no objection' తీసుకురా అంటామా? అలా తీయించుకున్న ఫోటోలను పేపర్లలో వేసి.. ఆ ఫోటోలు దిగినందువల్ల..నేను చెప్పేది వినండి.

శ్రీ సి.రామచంద్రయ్య: మాఫియాని అరికట్టడానికి నేను మీకు సలహాలిచ్చాను.

డా. కామినేని శ్రీనివాస్: మీ సలహాల్ని కన్‌స్ట్రక్టివ్‌గా తీసుకున్నాము.

శ్రీ సి.రామచంద్రయ్య: ఒక బోర్డర్‌లో మీ తూర్పుగోదావరి జిల్లాలో ఇది మీ ఎమ్మెల్యే బౌండరీ కాదని శాసనసభ సభ్యులు కొట్టుకుంటూ వుంటే....

డా.కామినేని శ్రీనివాస్: కాదు, కాదు, తప్పు జరిగింది. దానికి ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు, వారి నిర్ణయాన్ని కూడా అప్రిషియేట్ చేద్దాము. ఇసుకకు సంబంధించి ఫ్రీ పాలసీ పెట్టారు. దానిలో రెండు అంశాలు క్లియర్. పర్యావరణం దెబ్బతినకుండా, out of State Transport కాకుండా, ఫిల్లింగ్ చేసుకోవడానికి కాకుండా వాడుకోవచ్చన్నారు. పూర్వం మనం పునాదులలో ఇసుక పోసేవాళ్లం. ఇప్పుడు ఎవరు పోస్తున్నారు? ఇసుక ధర పెరిగినప్పుడు కుదర్లేదు. అట్లా మిగిలిన చోట మట్టి కొనాలన్నా, మట్టి త్రవ్వాలన్నా ప్రొక్లెయినర్ ద్వారా తవ్వి ట్రాన్స్‌పోర్టు కావాలంటే మట్టిని కొనాల్సివస్తుంది. ఇప్పుడు ఇసుక ఫ్రీ అనేటప్పటికి అది తీసుకెళ్లి ఫిల్లింగ్ చేసుకుని పొలాలను మెరక చేయడానికి వాడతారు.

SRI C. RAMACHANDRAIAH: The Government should have control over the Bureaucracy. The Government had given information to the Green Tribunal and in that there is a lot of difference. Not only that, the CRDA Commissioner has filed wrong Affidavit in the Green Tribunal stating that permission was there. కానీ permission లేదు. ఎందుకంటే ప్రభుత్వం కూడా అభాసుపాలు కాకూడదు. మీరు ఇచ్చే సమాచారం కరెక్టుగా ఇవ్వండి. ప్రభుత్వానికి కూడా మర్యాదగా ఉంటుంది.

ఉ. 11.00

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, గత పదేళ్లలో ఇసుక మాఫియాలు తయారై నదులన్నింటినీ గందరగోళం చేసిన మాట వాస్తవం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక పాలసీ పెట్టి, పొదుపు లక్ష్మీ గ్రూప్స్ పెట్టి ఒక సిస్టమ్‌ని డెవలప్ చేయాలని చూశారు. అయితే, అందులో కూడా ఈ పది సంవత్సరాలు పాతుకుపోయిన వారి వల్ల అది సరిగ్గా జరగలేదు. వాళ్లే అక్కడ డామినేట్ చేస్తూ వచ్చారు. ఈ రోజున ముఖ్యమంత్రిగారు ఫ్రీ శాండ్ పాలసీని తీసుకువచ్చారు. ఎక్కడైతే స్టేట్ బార్డర్స్ ఉన్నాయో అక్కడ స్పెషల్ చెక్‌పోస్టు పెడతామని రాత్రి ముఖ్యమంత్రిగారు సమీక్షలో చెప్పారు. బయట రాష్ట్రాలకు తరలిస్తున్నవారు ఎవ్వరైనా సరే వారిపై వెంటనే యాక్షన్ తీసుకుంటాము, రెండవ సారి అయితే, పి.డి. యాక్టు పెడతాము, టోటల్ సీజ్ చేస్తామని, ప్రాపర్టీలు కూడా రికవరీ చేస్తామని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నట్లు పత్రికలలో చదివాను. అదే గనక నిజమైతే టోటల్ కంట్రోలింగ్ వస్తే, ఇసుక బయట రాష్ట్రాలకు

పోదు. దానివల్ల సంతోషపడాలి. ఫ్లోర్ లీడరైనా, ప్రతిపక్ష పార్టీ నాయకులైనా రెండు సంవత్సరాలలో సిస్టమైజ్ చేయాలని ........

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు ) ఎఫెక్టివ్‌గా దానిని ఇంప్లిమెంట్ చేయండి మేము థాంక్స్ చెబుతాము. అందులో అనుమానమేమీ లేదు.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : అయ్యా, పది సంవత్సరాలు చూశాము. మీరు మంత్రులుగా ఉన్నప్పుడు చూశాము. ఇసుకలో మీ విప్‌లు, మీ చీఫ్ విప్‌లు, ఒక్కొక్క నాయకుడు ఎన్ని వేల కోట్లు ఎట్టెట్టా సంపాదించారో మాకు తెలుసు.

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు ) ఇంక, పదేళ్లు, పదేళ్లు అంటూ రాబోయే ఈ మూడేళ్లూ కూడా ఇదే ఆంజనేయ దండకం చదువుకుంటూ ఉండండి.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : ఈ రెండు సంవత్సరాలు .......

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు ) వాళ్లంతా మీ దగ్గరకు చేరినారండీ. జాగ్రత్తగా ఉండండి.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : మీరు మాట్లాడితే మేమంతా విన్నాము, మేము మాట్లాడేటప్పుడు కూడా వినండి. పది సంవత్సరాలు పెత్తనం చేసి, దోపిడీ చేసి సిస్టమ్‌ని సర్వనాశనం చేసి మీరు ఉపన్యాసాలు ఇస్తే మేము విన్నాం. మేము మాట్లాడే రెండు మాటలు వినే ఓపిక మీకు లేదా? మీరు వయసులో పెద్దవారు, అనుభవజ్ఞులు. తెలుగుదేశం పార్టీలో పెత్తనం చేసినవారు. మీకు ఓపిక లేకపోతే ఎలా?

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు ) అబద్ధాలు చెబితే వినే ఓపిక లేదు.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : గత పది సంవత్సరాల్లో రాష్ట్రాన్ని నాశనం చేశారు. బాబు గారు ఒక మంచి ఉద్దేశంతో పొదుపు లక్ష్మీ గ్రూపులను పెట్టి, వచ్చిన రెవెన్యూని 50 శాతం వారికి ఇవ్వాలని చూశారు. కానీ, ఏం చేస్తాం ఖర్మ. గత పది సంవత్సరాలు ఎవరైతే పెత్తనం చేశారో, వాళ్లే మళ్లీ ఇంటర్‌ఫియర్ అయ్యారు. అందుకని ఈ రోజు ఉచితంగా శాండ్ సిస్టమ్ పెట్టారు. నేను మంత్రిగారిని అడిగేది ఒక్కటే – ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు, పార్టీ ఏదైనా సరే, తెలుగుదేశమైనా, మరొకటైనా పి.డి. యాక్టు పెట్టమన్నారు. అది వాస్తవమా, కాదా అని మంత్రిగారిని నేను అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రామ మోహన్ గారూ, మాట్లాడండి.

శ్రీ అంగర రామమోహన్ (స్థానికసంస్థలు–పశ్చిమగోదావరి) : అధ్యక్షా, ఇసుక విధానంలో.....

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు) లేదు సార్. Very frequently they have been announcing. నేను నిన్న కూడా చెప్పాను. పది సంవత్సరాలు ఆ ప్రభుత్వ పెర్‌ఫార్మెన్స్, ఈ ప్రభుత్వ పెర్‌ఫార్మెన్స్ with data తీసి చూడండి. డిస్కషన్‌కు రావడానికి ఎవరికైనా ధైర్యముందా?

నిత్యం అబద్ధాలు చెబుతున్నారు. ఆ పది సంవత్సరాలు, ఈ పది సంవత్సరాలు Government performance comparison కు ఎవరైనా ముందుకు వస్తారా? ఎవరైనా వస్తారా? 2004లో .......

(అంతరాయం)

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : మీరు అంత మంచి పరిపాలన ఇస్తే మీకెందుకు డిపాజిట్లు పోయాయి?

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు) 2004వ సంవత్సరంలో మంచి పరిపాలనే ఇచ్చారు చంద్రబాబు నాయుడు అయినా ఓడిపోయాడు. ఎలక్షన్స్‌కు, పబ్లిక్ ఒపీనియన్‌కు తేడా ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : (మైక్ లేదు) 2004లో మంచి పరిపాలనే ఇచ్చారని చెబుతున్నారు మరి మా పార్టీ వదిలి ఎందుకు వెళ్లిపోయారు మీరు? డిపాజిట్లు రాని పార్టీలోకి ఎందుకు వెళ్లారు?

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు) రెండు రోజుల్లో ఆర్టికల్ వస్తుంది. చదవండి. అందులో మొత్తం వివరాలు ఉంటాయి. ఎందుకు తెలుగుదేశం పార్టీ వదిలివెళ్లాననే ఆర్టికల్ వస్తుంది. నేనే కాదు, వదిలినవాళ్లు ఎందుకు ఆ పార్టీ వదిలి వెళ్లారనేది వస్తుంది. మీరు బానిసత్వానికి లోబడి ......

MR. CHAIRMAN: Nothing will go on record, I am not allowing. Nothing will go on record. Ramachandraiah garu, please sit down.

SRI C. RAMACHANDRAIAH: You are enslaved persons… ఎన్.టి.రామారావుగారి పార్టీ మాది.

MR. CHAIRMAN: Don't lose tempers..

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి : (మైక్ లేదు) ఫ్లోర్ లీడర్లు అయ్యారు .....

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు) వాట్ ఈజ్ దిస్? అదేమన్నా ఆయన సొత్తా? చంద్రబాబుకు ముఖ్యమంత్రి పదవి ఎవరు ఇచ్చారు? కార్యకర్తలిచ్చారండి. కష్టపడి ఎమ్ఎల్ఏలను ఎన్నుకుంటే, వారు ఎన్నుకున్న వ్యక్తి...... కొద్దిగా బానిసత్వాన్ని మైండ్‌లోంచి తొలగించుకోండి. పోనివ్వండి.

MR. CHAIRMAN: Nothing will go on record

శ్రీ సి. రామచంద్రయ్య : (మైక్ లేదు) ఎమ్.పి.లను, క్యాబినెట్ మంత్రులను జేబులో పెట్టుకుని....... ఇంత బానిసత్వపు మైండ్ .........

(ఈ దశలో శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్, శ్రీ అంగర రామ మోహన్, శ్రీమతి పమిడి శమంతకమణి తమ తమ స్థానాలలో లేచి నిలబడ్డారు)

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం–ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : (మైక్ లేదు) ఈ ఇష్యూ ఎటు పోతోంది సార్? ఇసుక గురించి మాట్లాడమంటే, పార్టీల గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : (మైక్ లేదు) విషయం పక్కదోవ పడుతోంది సార్. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. వాటి గురించి మాట్లాడండి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, సబ్జెక్ట్ డీవియేట్ అయింది.

మిస్టర్ ఛైర్మన్ : చాలా డీవియేట్ అయింది. ఎవరూ దీనిని పర్సనల్‌గా తీసుకోవద్దండీ. ఎందుకంత ఎమోషన్స్? నువ్వింత చేశావు, నువ్వింత చేశావు అనుకోవడానికి ఇదేమన్నా రచ్చబండనా ఏమిటి? రామ మోహన్ గారూ, కూర్చోండి. I have given mike to Deputy Chief Minister.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, మొట్టమొదటగా వారు పెన్నాలో ఇసుక త్రవ్వుతుంటే రాళ్లు తేలుతున్నాయి, అందువల్ల వాటర్ ఫ్లో కావడం లేదని అన్నారు. మా ప్రభుత్వం చాలా స్ట్రిక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చింది. ఏమిటంటే, ఎక్కడైతే బ్రిడ్జెస్ ఉన్నాయో, వాటికి దగ్గరలో ఇసుక త్రవ్వకూడదని చెప్పాము. That is first clarification. Second clarification is, ఎంత లోతు త్రవ్వాలి, ఎక్కడ త్రవ్వాలి అనేదానిపై కూడా మేము చెప్పాము. మూడవది, ప్రైవేటు ల్యాండ్ ఉన్నా కూడా అందులో ఇసుక త్రవ్వాలంటే కలెక్టర్ పర్మిషన్ ఖచ్చితంగా కావాలని మేము ఖచ్చితమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. ఈ మూడు ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం మేము కొత్తగా అమలు చేసిన శాండ్ రిఫార్మ్స్ ప్రకారం నడుచుకోవాలని మేము సభ్యులను కోరుతున్నాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అసలు దీని ధ్యేయమేమిటంటే, హైకోర్టు ఒక కమిటీని వేయమని డైరెక్షన్ ఇచ్చింది. హైకోర్టు డైరెక్షన్ ప్రకారం కమిటీని వేశారా, లేదా అనేదానిపై మంత్రిగారు సమాధానం చెప్పాలి. రెండవది, గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఇచ్చే ఫిగర్స్‌కు, ఇక్కడ ఇచ్చే ఫిగర్స్‌కు ఎందుకింత discrepancy ఉన్నది? మూడవది, పొలాలు చదును చేసుకోవడాన్ని ఉచిత ఇసుక పాలసీలో ఇన్‌క్లూడ్ చేయమని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, పెద్దలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు అడిగిన దానికి వ్యవసాయ భూములను చదును చేయడానికి కూడా ఉత్తర్వులు ఇస్తున్నాము. అదే విధంగా హైకోర్టు డైరెక్షన్ ప్రకారం కమిటీ గురించి అడిగారు. స్టేట్ లెవల్ కమిటీ ఉన్నది. అదే విషయాన్ని హైకోర్టుకు కూడా చెప్పడం జరిగింది.

ఇసుక విధానం బాగాలేదని ప్రభుత్వం ఎప్పుడూ చెప్పలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి ఆలోచన చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా మహిళలకు పని కల్పించినట్లయితే వారికి సహాయంగా ఉంటుందని ఇసుక రీచ్‌లను వారికి అప్పజెప్పడం జరిగింది. జి.వో 9495, ప్రకారం 2014వ సంవత్సరంలో మొదటగా వారికి ఇవ్వడం జరిగింది. గతంలో ఇసుక త్రవ్వకాన్ని 24 గంటలూ కొనసాగించి ఒక మాఫియా వలే ప్రవర్తించిన తీరును ఎవరూ మరచిపోలేరు అధ్యక్షా. అయితే, మహిళలు చేసేటప్పుడు టైం లిమిట్, డిమాండ్‌ని బట్టి సప్లై చేయలేకపోవడం, వెహికిల్స్ అన్నీ ఎక్కువగా లైన్లో ఉండడం వంటి ఇబ్బందులు వచ్చాయి. సభ్యులందరి నుండి కూడా వచ్చిన విజ్ఞప్తులను గౌరవ సి.ఎం. గారు తీసుకోవడం జరిగింది. వెంటనే ఒక శ్వేతపత్రాన్ని కూడా విడుదల చేశారు. ఏ ఆలోచనలతో మహిళలకు ఇసుక అప్పజెప్పడం జరిగిందో, ఏం జరిగిందనే అంశాలపై ఒక శ్వేత పత్రాన్ని రిలీజ్ చేయడం జరిగింది. వచ్చిన విజ్ఞప్తులలో చాలా వరకు ఆక్షన్ పెట్టమని కోరడం జరిగింది. జి.వో. 1920 ప్రకారం ఆక్షన్‌కు ఆదేశాలిచ్చాము. తరువాత జరిగిన పరిణామాలను బట్టి గౌరవ సి.ఎం.గారు ఒక మంచి ఆలోచన చేసి ఇదంతా ఎందుకు ప్రజలకు ఫ్రీగా వదిలేద్దాము, వాళ్లకు కావలసిన విధంగా, వాళ్ల అవసరాలకు తగ్గట్లుగా తీసుకువెళ్లేందుకు పర్మిషన్ ఇద్దామని ఇసుక ఫ్రీ విధానం తీసుకువచ్చారు. ఇంతకుముందు సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు మాట్లాడారు. గత 10 సంవత్సరాల కాలంలో ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, వైన్ మాఫియా చేసి రాష్ట్రాన్ని దోచుకున్నది ఎవరు అధ్యక్షా? కాంగ్రెస్ పార్టీ. ఎంత దారుణంగా భూగర్భ జలాలను, ప్రజల ఆస్తిని పట్టించుకోకుండా, ఖనిజ సంపదను కొల్లగొట్టి దోచుకున్నది ఎవరు అధ్యక్షా? గత పది సంవత్సరాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే. మేము వచ్చేనాటికి ఇసుక రీచులు కానివ్వండి, పట్టా ల్యాండ్స్ కానివ్వండి, నదీ పరీవాహక ప్రాంతాలు కానివ్వండి వాటన్నింటినీ గుల్ల చేసి పడేశారు.

ఉ.11.10

రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ఎన్ని ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి? రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా చేయడానికి కారణం ఎవరు? కాంగ్రెస్‌పార్టీలో ఆనాడు వారంతా లేరా? ప్రజారాజ్యం పార్టీలో వారంతా లేరా? వారంతా కలిసి చేసినందువల్లనే రాష్ట్రానికి ఇన్ని ఆర్థికపరమైన ఇబ్బందులు వచ్చాయి. అది మర్చిపోయి వారు ఈవిధంగా మాట్లాడితే ఎలా సార్?

అధ్యక్షా, కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో కూడా రూ.600 కోట్ల ఆదాయం రాలేదు. కానీ, గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన ఒక మంచి ఆలోచనతో ఒక్క సంవత్సరంలోనే రూ. 927 కోట్లు మహిళా సంఘాలద్వారా వారి ఖాతాలోనికి వెళ్లడం జరిగింది.

శ్రీ సి.రామచంద్రయ్య (మైకు లేకుండా): రికార్డులు చూసి మాట్లాడండి.

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, వారు 24 గంటలు రాత్రిపూట తవ్వకాలు చేయలేమని అంటున్నారు కాబట్టి డిమాండుకు తగ్గ సప్లై మనం ఇవ్వలేకపోయాము. అది వాస్తవం. మేము పారదర్శకంగా దానిని ఒప్పుకుంటున్నాము. ప్రభుత్వం పారదర్శకంగా చేస్తోంది, చేస్తుంది, చేయబోతుంది కూడా అని నేను తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ విషయంలో ఎటువంటి ధోకా లేదు. మన ప్రభుత్వాన్ని విమర్శించడం అంటే సూర్యునిమీద ఉమ్మి వేయడమే. దయచేసి ఇది అందరూ గుర్తుపెట్టుకోవాలని నేను తమరిద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, సభ్యులు ఎలక్టెడ్ మెంబర్స్ గురించి చాలా మాటాడారు. ఎలక్టెడ్ మెంబర్స్ ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధంగా శాసనసభ్యులుగా ఎన్నికవుతారు. వారికి ఉండే హక్కులు వారికి ఉంటాయి. అయితే, తప్పుచేయమని కాదు. తప్పును ఎవరూ కూడా సపోర్ట్ చేయరు. గౌరవ ముఖ్యమంత్రి గారు అసలు సపోర్ట్ చేయరు. కానీ, ప్రజలయొక్క సమస్యలను పరిష్కరించడానికి శాసనసభ్యులకు హక్కులుంటాయి. మీకు కూడా, మాకు కూడా, అందరికీ హక్కులుంటాయి. ఆ హక్కుల ప్రకారం మనం ముందుకు వెళ్లాలని తమరిద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కొత్తపాలసీ వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి ఆలోచన చేసిన వెంటనే తేది. 02.03.2016 న క్యాబినెట్‌లో ప్రవేశపెట్టాము. సభ్యులంతా కూడా దానిని ఆమోదించారు. తరువాత వెంటనే తేది. 04.03.2016 న మెమో నెం. 3066 ను జిల్లా కలెక్టర్లందరికీ కూడా ఇవ్వడం జరిగింది. వెంటనే ఎక్కడెక్కడ ఇసుక రీచ్‌లు ఉన్నాయో వాటన్నింటినీ కూడా ఐడెంటిఫై చేసి ఒక వెబ్‌సైట్ క్రియేట్ చేసి ప్రజలందరికీ కూడా అందుబాటులో ఉంచండి, ఫలానా రీచ్‌లో ఇసుకను ఉచితంగా తీసుకువెళ్లవచ్చని ప్రజలందరికీ కూడా ఒక అవగాహన కల్పించాలని మేము కలెక్టర్లందరికీ కూడా ఆదేశాలనివ్వడం జరిగింది. 3 రోజుల క్రితమే గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ చినరాజప్ప గారు, శ్రీ నారాయణ గారు, నేను, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారు, అడిషనల్ డి.జి.పి. ఠాకూర్ గారు, సతీష్‌చంద్ర గారు, మా శాఖ కార్యదర్శి గిరిజాశంకర్‌గారు మేమంతా కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లు, డి.ఐ.జి.లు, అసిస్టెంట్ డైరక్టర్, మైనింగ్‌శాఖతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించడం జరిగింది. ఎక్కడా కూడా అక్రమ ఇసుకరవాణా జరగకూడదు, ప్రజలెవరూ మాకు ఇసుక దొరకడం లేదు అనే ప్రశ్న తలెత్తకూడదు, ఎవరూ కూడా మోనోపలీ చేయకూడదు, రాష్ట్ర సరిహద్దులు దాటి ఒక్క ఇసుకరేణువు కూడా బయటకు వెళ్లకూడదు, ఎక్కడికక్కడ చెక్‌పోస్టులను కూడా పెట్టి కంట్రోల్ చేయాలి, ప్రజలంతా కూడా అవసరమైనంత ఇసుకను తీసుకువెళ్లాలని అధికారులందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎప్పటికప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ, మైనింగ్ శాఖ, జిల్లా కలెక్టరు, ఎస్.పి.లు చూసుకుని, వీరంతా కూడా మానిటరింగ్ చేసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని మేము వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులందరినీ ఆదేశించడం జరిగింది. ఈ అంశంపై నిన్న కూడా గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ చినరాజప్పగారిని, నన్ను, డి.జి.పి. రాముడు గారిని, ఐ.జి. ఇంటెలిజన్స్‌ను, మాశాఖ కార్యదర్శి మరియు ఇతర అధికారులందరినీ కూడా పిలిచి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. చాలా స్ట్రిక్ట్‌గా మా పార్టీలో ఉన్న ఏ ప్రజాప్రతినిధి తప్పుచేసినా కూడా పి.డి.యాక్టును వెంటనే అమలుచేస్తామని చెప్పడం జరిగింది. ఎవరినీ సహించేది లేదు. ఇంత పారదర్శకంగా ప్రభుత్వం పనిచేస్తుంటే, ప్రతిపక్షం కదా అని వారు ఏదో మసిపూసి మారేడుకాయ చేసి అసత్యాలు మాట్లాడడం మంచిది కాదు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం వారికంటే ఎక్కువ బాధ్యత మాపై ఉంది. ప్రజలు మాపై అంతకన్నా ఎక్కువ బాధ్యతను పెట్టారు. మన వనరులను, ప్రభుత్వధనాన్ని కాపాడడం కోసం వారికెంత బాధ్యత ఉన్నదో మాకు అంతకంటే ఎక్కువ బాధ్యత ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఈ రాష్ట్రప్రభుత్వం చాలా స్ట్రిక్ట్‌గా పనిచేస్తోంది. ఎక్కడా కూడా మోనోపలీ లేకుండా ఉచిత ఇసుక పథకాన్ని అమలుచేసి తీరుతాం. ఈ విషయంలో తప్పుచేసిన వారిలో మాపార్టీ సభ్యులున్నా, వారి పార్టీ సభ్యులున్నా, ఏపార్టీ సభ్యులున్నా తప్పకుండా పి.డి.యాక్టును అమలుచేస్తాము.

అధ్యక్షా, మరొక విషయం, అక్రమంగా రవాణాచేసే వాహనాలను కూడా సీజ్‌చేయాలని చాలా స్ట్రిక్ట్‌గా చెప్పారు. ఒకసారి పట్టుబడితే అక్రమ రవాణా వాహనం యొక్క యజమానిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రెండవసారి పట్టుబడితే ఆ వాహనానికి వేలం పెడితే వారికి భయం వస్తుందని కూడా స్ట్రిక్ట్‌గా గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇంత పారదర్శకంగా గెలిపించిన ప్రజలకోసం మన వనరులను కాపాడుకుంటూ మేము ముందుకు వెళుతుంటే, వారు కావాలని మాపై నిందలు వేయడం మంచిది కాదని తమరిద్వారా నేను వారికి తెలియజేస్తున్నాను. ఇసుకను ఉచితంగా తీసుకునేలా చేసినా, ఇంకా ప్రజలు ఎవరైనా ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు కేసులు సభ్యుల దృష్టికి వస్తే, వాటిని మాదృష్టికి తీసుకువచ్చినట్లయితే తప్పకుండా మేము ఆ సమస్యలను పరిష్కరిస్తాము. వారి సలహాలు, సూచనలు కూడా ఇవ్వాలని నేను కోరుతున్నాను. కాబట్టి, అందరూ కలిసికట్టుగా పనిచేసి ఉచిత ఇసుకను ప్రజలకు చేరవేయడంలో, ఉచిత ఇసుక విధానాన్ని విజయవంతం చేయడంలో అందరి సహాయ సహకారాలు మాకు కావాలని నేను తమరిద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఉచిత ఇసుక విధానంపై నిన్ననే మేము ఒక కాల్‌సెంటర్‌ను కూడా డైరక్టరు, మైన్స్ అండ్ జియాలజి కార్యాలయంలో ప్రారంభించడం జరిగింది. టోల్‌ఫ్రీ నెం. 18005994599. మొదటి కాల్‌ను అనపర్తి నుంచి శ్రీ సత్యశ్రీనివాస రెడ్డి గారి నుంచి నేనే రిసీవ్ చేసుకోవడం జరిగింది. వారు ఎదుర్కొంటున్న ఇబ్బంది గురించి ఆయన తెలియజేయగా, తప్పకుండా అతని సమస్యను పరిష్కరించాలని నేను వెంటనే జిల్లా కలెక్టరు గారితో మాట్లాడడం జరిగింది. ప్రారంభంలో కొన్ని సమస్యలు వస్తూ ఉంటాయి. వాటన్నింటినీ పరిష్కరించి, నెల రోజులలోపు దీనిని స్ట్రీమ్‌లైన్ చేస్తాము. ఉచిత ఇసుక విధానంపై ఇంకా ఏదైనా సలహాలు, సూచనలు ఉంటే గౌరవసభ్యులు తప్పకుండా ఇవ్వాలని నేను తమరిద్వారా అందరినీ కోరుతున్నాను. తప్పకుండా మేము వారి సలహాలు, సూచనలు కూడా తీసుకుంటాము. ప్రజలకు ఏదైనా మంచి చేయడానికి వారు కూడా ప్రయత్నం చేయాలి తప్ప ప్రతిపక్షంగా అధికారపక్షంపై బురద జల్లడమే మా బాధ్యత అని ఎవరూ అనుకోవద్దని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య (మైకు లేకుండా) : అధ్యక్షా, ఈ అంశంపై అరగంట పాటు చర్చను చేపట్టడం కోసం అనుమతించండి.

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, పట్టా భూముల్లో కూడా వ్యవసాయానికి ఆమోదయోగ్యమైనట్లుగా కూడా భూమిని చదును చేసుకోవచ్చని పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వేంకటేశ్వర్లు గారు అడిగిన దానికి నేను సమాధానం చెబుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఇప్పటికే సమయం ఉదయం గం. 11.15 నిమిషాలు అయింది. నేను దీనికోసం చాలా సమయం ఇచ్చాను. We will go to next question.

## నూతన జాతీయ రహదారులు

ప్రశ్న నెం.9181 (105)
శ్రీ గౌనివారి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులై రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు అనుసంధానించి కొత్తగా జాతీయ రహదారులను వేయడానికి ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా?

ఆ) అయితే, చిత్తూరు జిల్లా మీదుగా కొత్తగా చేపట్టబోయే జాతీయ రహదారుల వివరాలేమిటి?

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రి (శ్రీ సిద్ధా రాఘవరావు):

అ) అవునండీ, వివరాలు అనుబంధం - ఎ గా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) చిత్తూరు జిల్లా మీదుగా కొత్తగా చేపట్టబోయే జాతీయ రహదారుల వివరాలు అనుబంధం - బి గా సభా సమక్షంలో ఉంచడమయింది.

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు అనుసుంధానించి కొత్తగా జాతీయ రహదారులను వేయడానికి తొమ్మిది రహదారులను ఐడెంటిఫై చేయడం జరిగింది. మొత్తం 595 కిలోమీటర్లు. ఈ తొమ్మిది రహదారులకోసం డి.పి.ఆర్.లను తయారుచేసి కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ డి.పి.ఆర్.లు అప్రూవ్ అయిన తర్వాత ఒకదాని తరువాత ఒకటి టెండర్లను కూడా పిలవడం జరుగుతుంది. వాటిలో భాగంగా, చెన్నై, చిత్తూరు, బెంగుళూరు రోడ్లు బంగారుపాలెం నుంచి 38 కిలోమీటర్లకు రూ. 640 కోట్లతో కేంద్రప్రభుత్వం కూడా ఆమోదం తెలియపరచింది. వెంటనే ఆ పనులకోసం కూడా టెండర్లను పిలవడం జరుగుతుంది.

## ప్రశ్న నెం. 9181 లోని (ఎ) ఖండానికి అనుబంధం -ఎ

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు అనుసంధానించి కొత్తగా జాతీయ రహదారులను వేయడానికి ప్రతిపాదనల జాబితా

| వరుస సంఖ్య | ఎన్ హెచ్ నెం. | పని పేరు | కిలో మీటర్లలలో పొడవు | పని స్థితి |
|---|---|---|---|---|
| 1 | 234 | ఎన్ హెచ్ 234లో 552.950 కి.మీ నుండి 577.545 కి.మీ వరకు ప్రస్తుతమున్న మంగళూర్-తిరువెన్నమళై రోడ్డును కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరుసలుగా స్థాయిని పెంచడం | 24.60 | **డిపిఆర్ ను 31.03.2016 నాటికి సిద్ధం చేయడమవుతుంది.** |
| 2 | 18 | ఎన్.హెచ్ 18లో 15.0 కి.మీ. నుండి 56.0 కి.మీ. వరకు ప్రస్తుతమున్న సి-కె రోడ్డును ఇపిసి విధానం ద్వారా కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరుసలుగా పునరుద్దణ మరియు స్థాయిని పెంచడం | 41.00 | **డిపిఆర్ ను 31.03.2016 నాటికి సిద్ధం చేయడమవుతుంది.** |
| 3 | 219 | ఎన్.హెచ్ 219లో 3.245 కి.మీ. నుండి 54.2 కి.మీ వరకు ప్రస్తుతమున్న మదనపల్లి-కృష్ణగిరి సెక్షన్ ను ఇపిసి విధానం ద్వారా కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరుసలుగా పునరుద్దరణ మరియు స్థాయిని పెంచడం | 51.00 | **డిపిఆర్ ను ఆమోదం కోసం 08.12.15 తేదీన ఎంఓఆర్.టిహెచ్ కి సమర్పించడమయింది. ఆమోదం అందవలసివుంది.** |
| 4 | 26 | ఎన్.హెచ్-43 (కొత్త నెం.26) లోని రాయ్ పూర్ – విశాఖపట్టణం సెక్షన్ లో 537/6 కి.మీ నుండి 552/000 కి.మీ వరకు గల విజయనగరం బైపాస్ లో నాలుగు వరుసల రోడ్డును వేయడం. | 17.35 | **15.03.2016 తేదీన కన్సల్టెంట్స్ నుండి డిపిఆర్ అందింది. 21-03-2016 నాటికి ఆమోదాన్ని పొందడం కోసం దానిని ఎంఓఆర్.టిహెచ్ కి పంపడమవుతుంది.** |
| 5 | 4 | ఎన్.హెచ్-4లో 133/360 కి.మీ. నుండి 216/97 కి.మీ. వరకు గల చెన్నై – చిత్తూరు-బెంగళూరు రోడ్డును నాలుగు వరుసలుగా వేయడం | 83.61 | **38.23** కి.మీ పొడవు కోసం ఎంఓఆర్.టిహెచ్ కు డిపిఆర్ ను సమర్పించడమయింది. |

1

| | | | | |
|---|---|---|---|---|
| | | | | మిగిలిన పొడవు కోసం డిపిఆర్ ను 31-3-2016 నాటికి సిద్ధం చేయడమవుతుంది. |
| 6 | 71 & 140 | ఎన్.హెచ్-71 లో మదనపల్లి నుండి తిరుపతికి మరియు రేణిగుంట నుండి నాయుడు పేటకు మరియు ఎన్.హెచ్-140 లో పూతలపట్టు నుండి తిరుపతి అంటే 0/0 కి.మీ. నుండి 42/0 కి.మీ వరకు | 220.00 | డిపిఆర్ ఏజెన్సీ ఖరారు కోసం ఐఎహెచ్ఇ బిడ్లను ఆహ్వానించింది. |
| 7 | 167 | ఎన్.హెచ్-167 లో 14/9 కి.మీ నుండి 70.0 కి.మీ. వరకు ప్రస్తుతమున్న చింతకుంట సెక్షన్ లో ఇపిసి విధానం ద్వారా కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరసలుగా పునరుద్ధరణ మరియు స్థాయిని పెంచడం | 55.10 | డిపిఆర్ **21.03.2016 నాటికి అందే అవకాశం ఉంది.** |
| 8 | 340 | ఎన్.హెచ్-340 లో 0.0 కి.మీ. నుండి 60.450 కి.మీ. వరకు ప్రస్తుతమున్న రాయచోటి-అంగల్లు సెక్షన్ లో ఇపిసి విధానం ద్వారా కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరుసల రోడ్డుగా పునరుద్ధణ మరియు స్థాయిని పెంచడం | **60.45** | డిపిఆర్ ను **31.03.2016 నాటికి సిద్ధం చేయడమవుతుంది.** |
| 9 | 42 | 202.050 కి.మీ నుండి 244.000 వరకు ప్రస్తుతమున్న మొలకల చెరువు నుండి మదనపల్లి వరకు గల సెక్షన్ లో ఇపిసి విధానం ద్వారా కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరసల రోడ్డుగా పునరుద్ధరణ మరియు స్థాయిని పెంచడం | **41.95** | డిపిఆర్ ను **31.03.2016 నాటికి సిద్ధం చేయడమవుతుంది.** |
| | | మొత్తం | **595.06** | |

**సిద్ధా రాఘవరావు,**

**రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి**

ప్రశ్న నెం. 9181 లోని (బి) ఖండానికి సమాధానంగా అనుబంధం-బి

చిత్తూరు జిల్లా మీదుగా కొత్తగా చేపట్టే జాతీయ రహదారుల వివరాలు:

| వరుస సంఖ్య | ఎన్ హెచ్ నెం. | పని పేరు | కిలో మీటర్లలో పొడవు | పని స్థితి |
|---|---|---|---|---|
| 1 | 234 | ఎన్ హెచ్ 234లో 552.950 కి.మీ నుండి 577.545 కి.మీ వరకు ప్రస్తుతమున్న మంగళూర్-తిరువెన్నమళై రోడ్డును కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరుసలుగా స్థాయిని పెంచడం | 24.60 | **డిపిఆర్ ను 31.03.2016 నాటికి సిద్ధం చేయడమవుతుంది.** |
| 2 | 18 | ఎన్.హెచ్ 18లో 15.0 కి.మీ. నుండి 56.0 కి.మీ. వరకు ప్రస్తుతమున్న సి-కె రోడ్డును ఇపిసి విధానం ద్వారా కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరుసలుగా పునరుద్దణ మరియు స్థాయిని పెంచడం | 41.00 | **డిపిఆర్ ను 31.03.2016 నాటికి సిద్ధం చేయడమవుతుంది.** |
| 3 | 219 | ఎన్.హెచ్ 219లో 3.245 కి.మీ. నుండి 54.2 కి.మీ వరకు ప్రస్తుతమున్న మదనపల్లి-కృష్ణగిరి సెక్షన్ ను ఇపిసి విధానం ద్వారా కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరుసలుగా పునరుద్దరణ మరియు స్థాయిని పెంచడం | 51.00 | **డిపిఆర్ ను ఆమోదం కోసం 08.12.15 తేదీన ఎంఓఆర్.టిహెచ్ కి సమర్పించడమయింది. ఆమోదం అందవలసివుంది.** |
| 4 | 4 | ఎన్.హెచ్-4లో 133/360 కి.మీ. నుండి 216/97 కి.మీ. వరకు గల చెన్నై – చిత్తూరు-బెంగళూరు రోడ్డును నాలుగు వరుసలుగా వేయడం | 83.61 | **38.23** కి.మీ పొడవు కోసం ఎంఓఆర్.టిహెచ్ కు డిపిఆర్ ను సమర్పించడమయింది. మిగిలిన పొడవు కోసం డిపిఆర్ ను 31-3-2016 నాటికి సిద్ధం చేయడమవుతుంది. |
| 5 | 71 & 140 | ఎన్.హెచ్-71 లో మదనపల్లి నుండి తిరుపతికి మరియు రేణిగుంట నుండి నాయుడు పేటకు మరియు ఎన్.హెచ్-140 లో పూతలపట్టు నుండి తిరుపతి అంటే 0/0 కి.మీ. నుండి 42/0 కి.మీ వరకు | 220.00 | డిపిఆర్ ఏజెన్సీ ఖరారు కోసం ఐఎహెచ్ఇ బిడ్లను ఆహ్వానించింది. |

3

| | | | | |
|---|---|---|---|---|
| 6 | 340 | ఎన్.హెచ్-340 లో ౦.౦ కి.మీ. నుండి 60.450 కి.మీ. వరకు ప్రస్తుతమున్న రాయచోటి-అంగల్లు సెక్షన్ లో ఇపిసి విధానం ద్వారా కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరుసల రోడ్డుగా పునరుద్ధణ మరియు స్థాయిని పెంచడం | **60.45** | డిపిఆర్ ను **31.03.2016** నాటికి సిద్ధం చేయడమవుతుంది. |
| 7 | 42 | 202.050 కి.మీ నుండి 244.000 వరకు ప్రస్తుతమున్న మొలకల చెరువు నుండి మదనపల్లి వరకు గల సెక్షన్ లో ఇపిసి విధానం ద్వారా కారిడార్ అప్రోచ్ క్రింద పేవ్డ్ షోల్డర్స్ తో రెండు వరసల రోడ్డుగా పునరుద్ధరణ మరియు స్థాయిని పెంచడం | **41.95** | డిపిఆర్ ను **31.03.2016** నాటికి సిద్ధం చేయడమవుతుంది. |
| | | మొత్తం | **522.61** | |

**సిద్ధా రాఘవరావు,**
**రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి**

శ్రీ గౌనివారి శ్రీనివాసులు (నామినేటెడ్) : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చక్కగా ఉంది. కానీ, నేను తమరిద్వారా ప్రభుత్వానికి ఒక సూచనను చేస్తున్నాను. చిత్తూరు జిల్లాకు సంబంధించి తమిళనాడు బోర్డరు నుండి కర్నాటక బోర్డరు వరకూ వయా చిత్తూరు మరియు పలమనేరు, కృష్ణగిరి నుండి అనంతపురం వరకూ వయా కుప్పం, పలమనేరు, మదనపల్లి గానీ, చిత్తూరు నుండి కడప రోడ్డు గానీ, రంగంపేట క్రాస్‌రోడ్ నుండి వెంకటగిరి వయా తిరుపతి మరియు శ్రీకాళహస్తి గానీ, తమిళనాడు బోర్డరు నుండి మదనపల్లి వయా నగరి, పుత్తూరు, తిరుపతి, భాకారాపేట, పీలేరు, వాయల్పాడు ఈ ఐదు ముఖ్యమైన రహదారులు. వీటిలో చిత్తూరు మీదుగా తిరుపతి మరియు కాళహస్తికి వెళ్లేటటువంటి రహదారి, రంగంపేట క్రాస్ నుండి వెంకటగిరికి వయా తిరుపతి మరియు శ్రీకాళహస్తి రహదారిలో చాలా మలుపులు ఎక్కువగా ఉన్నాయని మేము పదేపదే చెప్పడం జరుగుతోంది. మొన్నటిరోజు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి “రహదారులపై ఏడుగురు బలి, చిత్తూరు జిల్లాలో ముగ్గురు తెలుగుదేశం పార్టీ నాయకులు దుర్మరణం, ప్రకాశం జిల్లాలో పెళ్లిబృందానికి ప్రమాదం, నలుగురు మృతి” అని వార్తాపత్రికలలో ప్రచురించడం జరిగింది.

అధ్యక్షా, రహదారులకు నిధులు బాగానే మంజూరువుతున్నాయి. కానీ, ఆ పనులను చేపట్టి త్వరగా చేయడంలో కొద్దిగా ఆలస్యమవుతుంది. కృష్ణగిరి నుండి పలమనేరుకు వచ్చే రోడ్డును వెడల్పుచేయడం కోసం పగలు గొట్టడం వల్ల అక్కడ కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎక్కడైతే ప్రమాదాలు జరుగుతున్నాయో ఆ ప్రాంతాలను ఐడెంటిఫై చేసి, పోలీసుశాఖ, రవాణాశాఖ, ప్రజాప్రతినిధులు మరియు జిల్లా అడ్మినిస్ట్రేషన్ ద్వారా పనులు వేగంగా చేపట్టాలని, జాతీయరహదారులను కూడా త్వరగా పూర్తిచేయాలని తమరిద్వారా మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ. 11.20

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం-తూర్పు, పశ్చిమగోదావరి) : అధ్యక్షా, సూర్యాపేట నుంచి కాకినాడ వరకు, జాతీయ రహదారికి ప్రతిపాదన పెట్టారు. తెలంగాణలో సూర్యాపేట నుంచి అశ్వారావుపేట వరకు ప్రతిపాదన పెడతామన్నారు. ఆ మార్గంలో రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి త్వరగా అక్కడ రహదారిని నిర్మించాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ ఆర్.రెడ్డపరెడ్డి (నామినేటెడ్): ప్రైవేట్ ఎలివేటెడ్ రహదారి కొరకు రెవెన్యూవాళ్ళు భూసేకరణ నోటీసు ఇచ్చారు. Express Highway elevated road from Bangalore to Chennai అని ఇచ్చారు. అయితే దాని వివరాలను చెప్తే బాగుంటుంది. Bangalore to Chennai elevated express highway with only two openings.

మిస్టర్ ఛైర్మన్: బెంగుళూరు టు చెన్నై వయా ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్తుందా?

శ్రీ ఆర్.రెడ్డపరెడ్డి: ప్రైవేటు హైవే అన్నారు.

శ్రీ శిద్ధా రాఘవరావు: అధ్యక్షా, అది పలమనేరు గుండా వెళ్తుంది. చిత్తూరు నుంచి మదనపల్లి రహదారిలో ఎక్కువగా మలుపులున్నాయని గౌరవ సభ్యులు శ్రీనివాసరావుగారు చెప్పారు. అది వాస్తవమే. ఆ రహదారిని నేను కూడా వ్యక్తిగతంగా విజిట్ చేయడం జరిగింది. అయితే ఆ రహదారిని తిన్నగా చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పుడు కొత్తగా డిజైన్ చేస్తున్న ప్రతి రహదారికూడా భూసేకరణ సమస్య ఉన్నప్పటికీ దీనిని తిన్నగా వేయడానికే డి.పి.ఆర్ తయారుచేయడానికి ఆదేశాలివ్వడం కూడా జరిగింది. ఇది పాత రహదారి. ఈ రహదారిలోకూడా అక్కడక్కడ బ్లాక్‌స్పాట్స్ ఉన్నాయి. వీటినికూడా సరిదిద్దుతాం. నిన్న జరిగిన ప్రమాదం కూడా ఆ రహదారిలో ఉన్న మలుపుల వద్ద జరిగిందని వారు చెప్పడం జరిగింది. అక్కడున్న బ్లాక్‌స్పాట్స్‌ను గుర్తించి త్వరలోనే క్లియర్ చేయడానికి నిర్ణయం తీసుకున్నాం.

అలాగే రంగంపేట రహదారిలో కూడా మలుపులు ఎక్కువగా ఉన్నాయి. భవిష్యత్తులో మళ్ళీ డి.పి.ఆర్ ప్రతిపాదన చేసినప్పుడు తప్పకుండా వాటిని కూడా ప్రాధాన్యతా క్రమంలో తీసుకుటాము. అలాగే కృష్ణగిరి, పలమనేరు రహదారికి సంబంధించి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. సూర్యారావుగారు సూర్యాపేట రహదారి గురించి అడిగారు. దానినికూడా వెంటనే

సరిచేస్తాం. రెడ్డపరెడ్డిగారు అడిగిన బెంగుళూరు-చెన్నై రహదారి వివరాలు మాదగ్గరలేవు. వాటిని తెప్పించుకుని మీకు సబ్మిట్ చేస్తాను. ఏదేమైనప్పటికీ పాత డిజైన్ రహదారులు కావడంతో మలుపులు ఎక్కువగా ఉన్నాయి. వాటన్నింటినీ అతి త్వరలోనే సరిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. తక్కువ మలుపులు తీసుకురావాలని, నియంత్రించాలని ప్రమాదాలస్థాయి జీరోకు తగ్గించాలని ముఖ్యమంత్రిగారుకూడా ఎప్పటికప్పుడు దీనిని సమీక్షిస్తున్నారు. ఆ ప్రయత్నంలోనే మేము ముందుకెళ్తున్నాం.

## వాణిజ్య సముదాయాలుగా నిరుపయోగ భవనాలు

ప్రశ్న నెం. 9090 (106)
శ్రీ బొడ్డు భాస్కర రామారావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం ఉపయోగించని, ఉపయోగం తక్కువగా ఉన్న, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి, వాటిని వాణిజ్య సముదాయాలు, స్టార్ హోటళ్ళు, పర్యాటకాలుగా మార్చే ఉద్దేశం ఉన్నదా?

ఆ) అయితే, ఆ వివరాలు తెలపండి?

ఇ) ప్రైవేటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రాజెక్టులు అప్పగించడంలో అనుసరించే కార్య విధానం / మార్గదర్శకాల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రి (శ్రీ శిద్ధా రాఘవరావు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ప్రాజెక్టులు అప్పగించడంలో అనుసరించే కార్య విధానం / మార్గదర్శకాలు 01-07-2003 తేదీ గల ఐ&సిఎడి, జి.ఓ.ఎం.ఎస్.నెం.94 ప్రకారం వుంటాయి.

శ్రీ బొడ్డు భాస్కర రామారావు (స్థానిక సంస్థలు-తూర్పుగోదావరి): అధ్యక్షా, ప్రభుత్వానికి సంబంధించి నిరుపయోగమైన స్థలాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలుకానీ ఉంటే వాటిని గుర్తించడానికి మార్గదర్శకాలేమైనా ఉంటే తెలియజేయమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే విజయవాడ చుట్టుపక్కల ఉన్న పట్టణాలు, నగరాలు, పి.డబ్ల్యు.డి స్థలాలలో పర్యాటకశాఖ తరఫున మంచి భవనాలను కట్టి మా ప్రజాప్రతినిధులు నివసించడానికేమైనా అవకాశముందేమో ఒకసారి పరిశీలించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ శిద్ధా రాఘవరావు: అధ్యక్షా, ఆర్ అండ్ బికి సంబంధించిన ఆస్తులు కొన్ని జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఉన్నమాట వాస్తవమే. వీటన్నింటినీ గుర్తించమని ముఖ్యమంత్రిగారుకూడా కోరారు. ఇటీవల ఇన్‌క్యాప్‌వారు కూడా వీటిని గుర్తించడం జరిగింది. అయితే దానికి సంబంధించిన సమగ్ర సమాచారం మాకు ఇంతవరకూ రాలేదు. తప్పకుండా అటువంటి స్థలాలను కాపాడుకోవాల్సిన

అవసరముంది కాబట్టి వాటిపై ఒక నిర్ణయం తీసుకుని ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో వాటిని ఏ విధంగా అభివృద్ధిచేయాలో ఆలోచిస్తాము. వాటిని పిపిపి మోడ్‌లో అభివృద్ధిచేయాలనే ఆలోచనతో ఉన్నాము. అలాగే పాత భవనాలను గురించి వారు అడగడం జరిగింది. పాత భవనాలు ఎక్కడైతే ఉన్నాయో వాటన్నింటినీ కూడా ఫేజ్ వారీగా బాగుచేయమని ఆదేశాలివ్వడం జరిగింది. తప్పకుండా దానిమీద కూడా నిర్ణయం తీసుకుని ముందుకెళ్తాం.

## శిశు మరణాల నియంత్రణ

ప్రశ్న నెం. 9013 (107)
శ్రీమతి టి.రత్నాబాయి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆరోగ్య & వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం ఉపయోగించని, ఉపయోగం తక్కువగా ఉన్న, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి, వాటిని వాణిజ్య సముదాయాలు, స్టార్ హోటళ్ళు, పర్యాటకాలుగా మార్చే ఉద్దేశం ఉన్నదా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య & వైద్య విద్యా శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్)

అ) అవునండీ.
ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

**ప్రశ్న నెం. 9013కు అనుబంధం**

1. సమాజంలో అవగాహనను కల్పించడానికి సురక్షిత మాతా, సురక్షిత నవజాత శిశు ఉద్యమం మరియు సంరక్షణ వర్తింపు, నాణ్యత ఉండేలా చూస్తూ సదుపాయాన్ని బలోపేతం చేయడం.
2. ప్రసవ పూర్వ సంరక్షణ & జనన సమయంలో సంరక్షణపై దృష్టిసారిస్తూ రాష్ట్రం "నవజాత శిశు కార్యాచరణ ప్రణాళికా " వర్కుషాపును నిర్వహించడమయింది.
3. గర్భిణీ మహిళలకు ప్రత్యేకించి అత్యంత ప్రమాదంలో ఉన్న మహిళలకు సంబంధించిన విషయాలను సమగ్రవంతంగా నిర్వహించడం కోసం 102 కాల్ సెంటర్లను స్థాపించడమయింది.
4. గర్భిణీ స్త్రీలకు, ప్రసవ అనంతర మహిళలకు 108 అంబులెన్సులు, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా పూర్తి రిఫరల్ ట్రాన్స్‌పోర్టును సమకూర్చడం.
5. రాష్ట్రంలో 12 ప్రత్యేక మాతా, శిశు ఆసుపత్రుల (100-150 పడకలు గల) ఏర్పాటు ద్వారా పూర్తి రిఫరల్ ట్రాన్స్‌పోర్టును సమకూర్చడం.
6. 13వ ఆర్థిక సంఘం గ్రాంట్ల క్రింద రాష్ట్రంలో ప్రసూతి గదుల పటిష్టతను చేపట్టడమయింది.
7. "దక్షణ " క్రింద లేబర్ రూముల ప్రోటోకాల్స్, రక్షిత శిశు జనన చెక్‌లిస్ట్, సరళీకరించిన పార్టోగ్రాఫ్‌కు సంబంధించి సర్వీసు ప్రొవైడర్లకు శిక్షణనివ్వడమయింది.

8. రక్షిత శిశు జనన చెక్‌లిస్టులు (ఎస్‌సిసి), పార్టోగ్రాఫ్‌ల వినియోగాన్ని కట్టుదిట్టం చేస్తూ ప్రసవ సమయంలో సంరక్షణా నాణ్యతను మెరుగుపరచడం.
9. ప్రభావవంతమైన పర్యవేక్షణ కోసం ట్యాబ్‌ల ద్వారా గర్భిణీ మహిళ, శిశువు కోసం ఆన్‌లైన్ రియల్ టైం ట్రాకింగ్ సిస్టం ద్వారా "సమగ్ర ఆర్‌సిహెచ్ డాటా ఎంట్రీ" ని చేపట్టడం.
10. దీనిని డిసెంబరు నెలలో జిల్లా నవజాత శిశు కార్యాచరణ ప్రణాళిక వర్క్‌షాపులలో అనుసరించడమవుతుంది.

**కార్యాచరణ చర్యలు :**

- సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం.
- ప్రత్యేకించి తల్లిపాలను వెంటనే అందించేలా ప్రోత్సహించడం.
- ఇంటివద్ద నవజాత శిశువు సంరక్షణ.
- అనారోగ్య నవజాత శిశు సంరక్షణ యూనిట్ల ద్వారా అనారోగ్య పిల్లల సంరక్షణ.
- వ్యాధి నిరోధక శక్తిని కలిగించే అన్ని వ్యాక్సిన్లతోపాటు ఇటీవలే ప్రవేశపెట్టిన పెటావలెంట్ వ్యాక్సిన్‌తో సహా ఇంకా ప్రవేశపెట్టవలసి ఉన్న రోటా వైరస్ వ్యాక్సిన్‌ను ఇవ్వడం.
- ఇంజెక్టబుల్ పోలియో వ్యాక్సిన్ & ఇతర వ్యాక్సిన్లు.

శ్రీమతి టి.రత్నాబాయి: అధ్యక్షా, ఇప్పుడు మీరు చేసిన ప్రయత్నాలవల్ల IMR, MMR రిజల్ట్స్‌ను మనం ఎంతవరకు తగ్గించగలిగాము? తమిళనాడు, కేరళలో అయితే వాళ్ళు టార్గెట్స్ బాగా అచీవ్ అయ్యారు. మన ఆంధ్రప్రదేశ్‌లో ఎంతవరకూ అచీవ్ అయ్యాము. పూర్తి కావడానికి ఇంకా ఎంతకాలం పడుతుంది? దయచేసి మీద్వారా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాము.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, ఏ సొసైటీలో అయినాసరే IMR, MMR అనేదే హెల్త్ ఇండికేటర్స్. వీటి విషయంలో, now we are fourth best in the Country ఉన్నాము. 2015-16 సంవత్సరానికి మనకు MMR స్టీప్ డిక్లెయిన్ చేసినందుకు కేంద్ర ప్రభుత్వంవారు మనకు అవార్డుతోపాటు ఇన్సెంటివ్ గ్రాంట్‌కూడా ఇచ్చారు. దీనికి మనం తీసుకున్న చర్యలు చాలా ఉన్నాయి. కావాలంటే ఇప్పుడు అవన్నీ చెప్తాం. ఒకవేళ మీరు సమయాభావమంటే స్వల్పకాలిక చర్చలో సమగ్రంగా తెలియజేస్తాము. MMR, IMR తగ్గించాలనేదే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం.

శ్రీమతి టి.రత్నాబాయి: అధ్యక్షా, ఎంత శాతం తగ్గించగలిగాం?

DR.KAMINENI SRINIVAS: IMR National average 41 శాతముంది. MMR మన రాష్ట్రంలో 110 శాతంముండేది. కానీ 2011-12 సంవత్సరం తరువాత అంకెలుకూడా సరిగ్గా లేవు. మనరాష్ట్రంలో ఇప్పటివరకూ ఉన్న stillbirths తో కలిపితే 28 శాతముంది. Stillbirths తీసేస్తే గత సంవత్సరం మనకు 12 శాతం వచ్చింది. కేవలం 1999 సంవత్సరం నుంచి 1000 birthsకి 12 శాతంలో ఉంది. MMRకి వచ్చేటప్పటికి లక్షకి మన రాష్ట్రంలో 110శాతముండేది, ఇప్పుడు 88 శాతానికి తగ్గించగలిగాం.

డా. ఎం.గేయానంద్: అధ్యక్షా, IMR, MMRలు ఏ మండలాలలో చాలా తక్కువగా ఉన్నాయి, వాటిని ఇంప్రూవ్ చేయడానికి ప్రత్యేకమైన చర్యలేమైనా తీసుకున్నారా? అలాగే ఎక్కువగాను, అధ్వాన్నంగాను ఉన్న మండలాల గురించి, వాటిమీద తీసుకున్న చర్యల గురించి తెలియజేయగలరు.

డా. కామినేని శ్రీనివాస్: తప్పనిసరిగా దీనిమీద ఎక్కువగా దృష్టిసారిస్తున్నాము. ఏ ఏ జిల్లాలలో, సెంటర్లలో ఎక్కువగా ఉన్నాయనే దానిమీద కూడా ప్రత్యేకమైన దృష్టిపెడ్తున్నాము.

## ప్రభుత్వ ప్రయోగశాలల ప్రైవేటీకరణ

ప్రశ్న నెం. 8803 (108)
శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, డా. ఎం.గేయానంద్, ఎం.ఎల్.సిలు.,

గౌరవనీయులైన ఆరోగ్య & వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య ప్రయోగశాలలు మరియు సర్వీసులను ప్రైవేటీకరించాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ) అయితే, దానికి సంబంధించిన వివరాలేమిటి?
ఇ) వైద్య ప్రయోగశాలలు మరియు సర్వీసుల నిర్వహణకు ముందుకు వచ్చిన ఏజెన్సీల వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య & వైద్య విద్యా శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్):

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ఇంత సాంకేతిక సమాధానం సాంకేతికశాఖ మంత్రిగారి నుంచి వస్తే ఫరవాలేదుకానీ, ఆరోగ్యశాఖ మంత్రిగారి నుంచి రాకూడదు. రాష్ట్రంలోని చాలా ఆసుపత్రులలో ఈ సర్వీసుల్ని ప్రైవేటైజ్ చేయడం కానీ, ప్రైవేటువాళ్ళకి అప్పజెప్పడం కానీ జరిగింది. దీనిమీద ఇప్పుడున్న స్టేటస్ ఏమిటి? దీనివల్ల ఆసుపత్రులు బాగుపడ్డాయా, లేకుంటే నష్టపోతాయా. ఇప్పటికిప్పుడు కొంత మెరుగైనట్లుగా కనిపిస్తున్నాయి. మేమేమీ కాదనడంలేదు. కానీ అదే సందర్భంలో చాలా పెద్ద ఎత్తున దుర్వినియోగం కూడా జరుగుతోంది. నాలుగు పరీక్షలు అవసరమైతే ఒకేసారి చెయ్యకుండా నాలుగుసార్లు నాలుగు రోజులు చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రులమీద చాలా పెద్ద ఎత్తున పత్రికలలో కూడా వచ్చింది. ఇటువంటివి మరలా జరగకుండా చర్యలేం తీసుకుంటారో తెలియజేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, దీనిని ప్రైవేటైజేషన్ చేసే ప్రసక్తే లేదని తెలియజేస్తున్నాము. మనం ఇన్‌హౌస్ చేసే సర్వీసుల్ని చేస్తూనే, మనం హై వాల్యూమ్, లో కాస్ట్‌లో అయ్యేవిధంగా మనం చేస్తున్నాం. అయితే లో వాల్యూమ్, హైకాస్ట్ కూడా ఉన్నాయి.

ఉ.11.30

అధ్యక్షా, నేషనల్ ఇ–టెండర్స్ వారి ఆధ్వర్యంలో సుమారు రెండు నెలల కాలంలో 4,37,622 మంది డయాగ్నసిస్ టెస్ట్‌లను చేయించుకున్నారు. వాళ్లు దాదాపు 15 లక్షల టెస్టులు చేశారు. ఈ టెస్టుల కోసం వాళ్లు ముందుగా 85 ల్యాబ్స్‌ని ఎస్టాబ్లిష్ చేసుకుంటే చాలడం లేదని 100 ల్యాబ్‌లను ఎస్టాబ్లిష్ చేశారు. ఉచితంగా 49,497 ఎక్స్‌రేలు తీశాము. దానిలో 47,946 ఎక్స్‌రేలకు రిజల్ట్ ఇచ్చారు, మిగతావాటికి రిజల్ట్స్ రావాల్సి ఉంది.

అలాగే ఈ "తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్ వ్యాను" సేవను సుమారు 38 వేల మంది వినియోగించుకున్నారు. దీనిలో ఇన్‌హౌస్ స్ట్రెంగ్తెన్ చేస్తూనే, పిపిపి మోడ్‌లో చేయడం జరుగుతోంది. అంటే, ల్యాబ్ టెక్నీషియన్స్ ఉంటారు, మనం చేసే టెస్టులు మనం చేస్తాము. శాంపిల్ రెండు సార్లు తీయకుండా, ఒకే శాంపిల్ తీసి వారికి పంపిస్తాము. దీనిని మొత్తం మనం 'నేషనల్ హెల్త్ మిషన్' క్రింద తీసుకున్నాము. దీనిలో పి.హెచ్.సిలో 19 టెస్టులలో, మనం గతంలో 12 టెస్టులు చేసి, మిగతా 7 టెస్టులకు బయటకు పంపిస్తున్నాము. సి.హెచ్.సిలలో 40 మరియు ఏరియా హాస్పిటల్స్‌లో 62, జిల్లా ఆసుపత్రిలో 72 టెస్టులు బయటకు పంపిస్తున్నాము. ఇందులో మోస్ట్ కాస్ట్లీయస్ట్ టెస్టులు అన్నీకూడా లిపిడ్ ప్రొఫైల్, లివర్ ఫంక్షన్ టెస్ట్, రీనల్ ఫంక్షన్ టెస్ట్, సీరం ఎలక్ట్రోలైట్స్, టైఫాయిడ్ ప్రొఫైల్, డెంగ్యూ టెస్టులు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేయడానికి అవకాశం కలిగింది. మేము ఒక సర్వే చేయించాము. ఒక రోగి హాస్పిటల్‌కి వెళ్లినపుడు టెస్టులు చేయించుకోమని రాస్తే, ఆ రోగి టెస్టులు చేయించుకోవడానికి ల్యాబ్‌కి వెళ్లి చేయించుకొని రిపోర్టులు ఇచ్చే వరకు వెయిట్ చేసి, వాటిని తీసుకువచ్చి మరల డాక్టరుకి చూపించాలి. వాళ్లకు 38 నుంచి 52 శాతం వరకు అదనంగా ఎక్స్‌పెన్సెస్ అవుతాయి. రేడియోలజీ టెస్టులయితే 52 శాతం వరకు అదనపు ఎక్స్‌పెన్సెస్ అవుతాయి. దీనిని తగ్గించడం కోసం ఇనీషియేషన్స్ తీసుకున్నాము. మొత్తం నేషనల్ హెల్త్ మిషన్ కింద అన్ని ఇనీషియేషన్స్ తీసుకున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. మనం వాళ్లిచ్చిన డబ్బుతో మొదలు పెట్టాము. ఇప్పటికి 100 శాతం పూర్తయింది. మనం దానిని బాగా అమలు చేయడం వల్ల బీహార్ మరియు కొన్ని రాష్ట్రాలలో ఇంప్లిమెంటేషన్‌కి ఇచ్చిన దానిని కూడా ఈ మార్చి నెలాఖరులో మనకు రీ–డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతోంది. దీనిలో సభ్యులు చెప్పినట్లు, ల్యాబ్స్‌కి స్పెషల్ క్వాలిటీ ఉండాలి. ఆ ల్యాబ్స్‌కి జిల్లా కలెక్టర్లు మరియు స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి ఆ ల్యాబ్స్‌ని ఇన్‌స్పెక్ట్ చేయడం జరుగుతోంది. అలాగే ఎక్కడైనా ఇలాంటి తప్పులు జరిగి, రిపీటెడ్‌గా వాళ్లకే టెస్టులు రాసినా ఖచ్చితంగా సంబంధిత వ్యక్తుల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంలో భారత ప్రభుత్వం ఇంత తక్కువ కాస్టుతో ఎఫెక్టివ్‌గా చేసినందుకు మమ్మల్ని ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ప్రిన్సిపల్ సెక్రటరీలు, మంత్రుల సదస్సులో అభినందించారు.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, ప్రభుత్వం ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వాలి. అదేమంటే, ఉన్న సర్వీసులన్నింటిని ల్యాబ్ సర్వీసులు, భవిష్యత్తులో ఐ.సి.యు అని, డయాలసిస్ సర్వీసెస్

అంటూ బయటకు ఇచ్చేశారు. ఇంకా సూపర్ స్పెషాలిటీ ఎవరైనా చేస్తామంటే వాళ్లకు కూడా ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇలా ప్రభుత్వంలో ఉన్న సిస్టమ్స్ అన్నీ ముక్కలు ముక్కలు చేసి ఎవరికో ఒకరికి ఇస్తూ పోతే, చిట్టచివరికి ప్రభుత్వ ఆసుపత్రి అనేది అసలు ప్రభుత్వ అథారిటీతో మిగులుతుందా అనేది ఒక ప్రశ్న. కాబట్టి, ఇప్పుడు ప్రస్తుతం ఒ.పి పెరిగింది అనుకున్నప్పటికీ లాంగ్ టైమ్‌లో దీనివల్ల చాలా నష్టం జరుగుతుంది. మనకున్న హాస్పిటల్స్‌ని ఎలా బలోపేతం చేయాలి, మానీటర్ చేయాలనేది కాకుండా, ఎవరికోఒకరికి ఇస్తూ పోతే, చిట్టచివరికి మిగిలేది ఏమీ ఉండదు. ఈ రోజు కార్పోరేట్ హాస్పిటల్స్ ఆరోగ్య శ్రీ ఫీజులు ప్రభుత్వం పెంచితేనే చేస్తాము, లేకపోతే మేం చేయమని అంటున్నాయి. అందుకు ప్రభుత్వం ఏం చేయగలుగుతోంది? రేప్పొద్దున ఉన్న సిస్టమ్స్ అన్నీ ధ్వంసమైపోయిన తరువాత ప్రభుత్వం ప్రైవేటు వారిని ఏవిధంగా మానిటర్ చేస్తుంది? మహా అయితే, మీరు వద్దు పోండి అంటుంది. మనం చేసుకోవడానికి ఏమి మిగలదు.

అయితే, మెడాల్ సంస్థకు వాళ్లు ఇచ్చారు. అనంతపురంలో నేను మాట్లాడాను, చూశాను. కలెక్టర్లు మీరు ఈ పరీక్షలు రాయండని డాక్టర్లను ఒత్తిడి చేస్తున్నారు. ఎందుకు రాయడం లేదని పి.హెచ్.సి మరియు ఇతర డాక్టర్లను కలెక్టర్లు అడుగుతున్నారు. రెండవది ఆ పరీక్షలు ఎలా ఉన్నాయంటే, డాక్టర్లు నిజానికి ఏ టెస్టులు అవసరమైతే అవి రాస్తారు. దీనిలో ఉన్నదేమంటే, మీరు ఎన్ని పరీక్షలు రాస్తే అవన్నీ చేయించుకోవాలి, లేదా మొత్తం పరీక్షలకు ఎంతిస్తారో చూసి ఆ మొత్తం ఇస్తారు. డాక్టరు ఒక్క పరీక్ష రాసినా, మొత్తం అన్ని పరీక్షలకు ఎంత ఖర్చు అవుతుందో వాటికోసం మొత్తం చెల్లిస్తారు. తరువాత నాణ్యత విషయం చెప్పారు. నా దృష్టికి వచ్చిన సందర్భాల్లో వాళ్లు అసలు పరీక్షలు చూసీ చూడనట్లు ఏవో ఒకటి చేసి పంపిస్తున్నారు. వాళ్లు ఆ పరీక్షలు చేయడం లేదనే తీవ్రమైన ఆరోపణ ఉంది. దానిని ఎలా చెక్ చేస్తారు? ప్రైమరీ లెవల్‌లో లిపిడ్ ప్రొఫైల్ చేస్తామని అన్నారు. నిజానికి ప్రైమరీ లెవల్‌లో లిపిడ్ ప్రొఫైల్ ఉందా? లేదని నేను అనుకుంటున్నాను.

డా.కామినేని శ్రీనివాస్ : లేదు, లేదు. ప్రైమరీ లెవెల్‌లో లిపిడ్ ప్రొఫైల్ ఉందని ఎవరన్నారు? 19 టెస్టులు ఉన్నాయి. 40 టెస్టులను సి.హెచ్.సి మరియు ఏరియా హాస్పిటల్ లెవల్‌లో చేస్తున్నారు. సమాజంలో అందరికీ తెలిసిందే. ప్రతిచోట డాక్టర్లకు, ల్యాబ్ సిబ్బందికి అన్ ఎథికల్ రిలేషన్ ఉంటుంది. డాక్టర్లు రాసిన టెస్టులకు నెలాఖరుకి వాళ్లకి డబ్బు వస్తుంది. ప్రస్తుతం ఇదే ప్రాజెక్టును పైలెట్ ప్రాజెక్టుగా హిందూపూర్‌లో తీసుకుంటే, అక్కడ ఉన్న ప్రైవేట్ డయాగ్నసిస్ సెంటర్లన్నీ మూసేశారు. మీ జిల్లాలో మీరు కనుక్కోండి. దయచేసి, మనం నిజం మాట్లాడుదాం. చెడు అయితే దానిని ఖండించి, మంచిని తీసుకుందాము. హిందూపూర్‌లో మూసేశారు. అదే అన్ని ప్రాంతాలలో జరిగితే, వాళ్లని చెక్‌చేసి రిపోర్టులు వేరే దగ్గరకి పంపిద్దాం. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ విషయంలో ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అయిందంటే, ప్రభుత్వంలో you cannot pay different structures to different doctors. అప్పుడు మన దగ్గర డాక్టర్లెవరూ ఉండరు. వాళ్లకు బయట రూ.5 నుంచి 6 లక్షల వరకు ఇస్తారు. మనం ఇచ్చే శాలరీలకు ఎవరూ రారు. వాళ్లకు డిఫరెంట్‌గా జీతాలు ఇవ్వడానికి కుదరదు. అందువలన ప్రభుత్వంలో సూపర్ స్పెషలిస్టులు లేరు. ఆ సర్వీసెస్‌ను మనం అందించలేము. అలాంటప్పుడు మనం పిపిపి మోడ్‌లో ఎవరైనా చేయడానికి ముందుకు వస్తే వారిని వినియోగించుకోవాలి. ఉదాహరణకు నేను గోఖ్లే అని సి.టి సర్జన్‌ని పిలిచి గుంటూరులో పిపిపి మోడ్‌లో పెట్టాను. ఏ ఎక్విప్‌మెంట్ కావాలంటే ఆ ఎక్విప్‌మెంట్ ఇచ్చి పెట్టించాను. అది సక్సెస్ అయింది కాబట్టి,నన్ను ఎవరూ ఏమనలేదు. అలాకాక అది ఫెయిల్

అయితే నా మీదకు ఏదో ఒక నెపం వచ్చేది. 160 ఓపెన్ హార్ట్ సర్జరీలు ప్రభుత్వరంగంలో చేశారు. అలా చేయడం వలన 160 మంది బెనిఫిట్ అవడమే కాకుండా, ప్రభుత్వానికి మళ్లీ కోటిరూపాయలు ఆదాయం వచ్చింది. ప్రైవేటు హాస్పిటల్‌లో ఒక్కొక్క ఓపెన్ హార్ట్ సర్జరీకి ఒక లక్షా పదివేలు ఇస్తాము. ప్రైవేటు వారికి ఇస్తే ఆ లక్షా పదివేలు వాళ్లు తీసుకుంటారు. కానీ, మన ఎన్.టి.ఆర్.వైద్య సేవలో 25 శాతం డాక్టర్‌కి, 10 శాతం నర్సులకు, 45 శాతం హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీకి, 20 శాతం మనకు రివాల్వింగ్ ఫండ్ కింద వస్తుంది. ఆ 20 శాతం కింద మనకు రూ.80 కోట్లు వస్తే, దానిని హాస్పిటల్‌కు పే చేశాము. ఆ విధంగా మరల మనకు రూ.80 కోట్లు వచ్చాయి. డబ్బు మనకే రిటర్న్ వస్తుంది. 160 సర్జరీలకు గాను, సుమారు ఒకకోటి తొంభై లక్షల వరకు హాస్పిటల్ డెవలప్‌మెండ్ ఫండ్ కిందకు మనకే వచ్చింది. పిపిపి మోడ్ అంటే తప్పు కాదు. మనం సేవలు చేయలేనప్పుడు చేయించాలి.

(అంతరాయం)

డా.ఎం.గేయానంద్ : మేము ప్రభుత్వ హాస్పిటల్స్‌ని నిర్వహించలేమని చెప్పండి సార్.

ఉ.11.40

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పాను. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్వహించలేకపోతున్నామని నేను ఒప్పుకున్నాను. దయచేసి, విద్యా వైద్యం గత 40 యేళ్ళ నుంచి కూడా ప్రభుత్వపరంగా తగ్గిపోయి, ప్రైవేటు పరంగా అన్ని రకాలుగా పెరిగిపోయాయి. మేము చదువుకునే రోజుల్లో ప్రతి మంత్రి, ప్రతి సభ్యులు కూడా గుంటూరు, కాకినాడ, కర్నూలు మొదలైన ప్రాంతాలలోని ఆసుపత్రులకు వచ్చేవారు. ఈ రోజున ఏ ప్రజాప్రతినిధులైనా అక్కడకు వెళుతున్నారా? ఎవరూ వెళ్ళడం లేదు. జేబులో రూపాయి లేని వారు మాత్రమే ఆ ఆసుపత్రులకు వెళుతున్నారు.

డా. ఎం. గేయానంద్: (మైకు లేదు) మీరు వెళ్ళి చేయించుకున్నారు కదా!

డా. కామినేని శ్రీనివాస్: నేను చేయించుకున్నానంటే, చేసి చూపించాలని చేశాను. నా జీవితంలో జరిగిన ఒక చిన్న సంఘటన...

డా. ఎం. గేయానంద్: (మైకు లేదు) అందరం వెళ్ళి ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుందాం సార్...

డా. కామినేని శ్రీనివాస్: అందరం వెళ్ళి చేయించుకుందాం. ఆ ఆసుపత్రులలో మనం మరికొన్ని ఫెసిలిటీస్‌ను ప్రొవైడ్ చేయవలసి ఉంది...

MR. CHAIRMAN: Mr.Geyanand, I am not giving mike to you. Otherwise, I will adjourn the House.

డా. ఎం. గేయానంద్: అందరూ వెళ్ళి చేయించుకోవాలని సభలో ఒక తీర్మానం చేయండి.

MR. CHAIRMAN: I am not allowing any body. అది కాదండీ, ఇది ఏమన్నా ఒన్ టు ఒన్ డిస్కషనా ఇది. నాకు అర్థం కావడం లేదు. That's all.

డా. కామినేని శ్రీనివాస్: అలాకాదండీ. డా. ఎం. గేయానంద్ గారూ మీరు డాక్టర్. నేను జరుగుతున్న నిజాల గురించే చెపుతున్నాను. ఇది ప్రజలందరికీ తెలుసు. గుంటూరు ఆసుపత్రికి ఎంతమంది ప్రజాప్రతినిధులు వచ్చారని అక్కడి వారిని నేను అడిగాను. దాదాపుగా 40 యేళ్ళ క్రితం సర్వర్ అనే ఆయనకు హార్ట్ అటాక్ వస్తే, ఆయన ఒక 40 రోజుల పాటు ఆసుపత్రిలో ఉన్నారట. అంతకు మించి ఈ 40 యేళ్ళల్లో మంత్రి అనే వారు ఎవరూ ఆసుపత్రికి వెళ్ళలేదు. ఇది నిజం. We have to accept it. నేను అందుకనే మనకు ఏ పద్ధతి వీలయితే ఆ పద్ధతిని అనుసరించాలి. అంతేకానీ, ఎంతసేపు నేను ఒక్కడినే అనుకుంటే ఇది బాగుపడదు. కేవలం మనమే ముఖ్యం కాదు. మనం అందరం ఉన్నది కేవలం ప్రజల కోసమే. అంతేకానీ, ఆసుపత్రులను మూసేస్తామా? ప్రజలకి ఏమవుతుందో అది చేద్దాము. అంతేకానీ, ఈ ఆసుపత్రులు ఉన్నవి కేవలం ఆసుపత్రులలో ఉన్న నాలుగవ తరగతి ఉద్యోగస్తులు, నర్సులు, డాక్టర్ల కోసమే కాదు ఈ ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల కోసం ఉన్నాయి, మనం ప్రజల కోసమే పని చేద్దాము.

డా. ఎం. గేయానంద్: (మైకు లేదు) సార్, ఇప్పుడు ఆ మెడాల్ సంస్థను ఏ విధంగా పరిష్కరిస్తారు.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ఆ మెడాల్ సంస్థకు సంబంధించి in the most transparent manner through National e-Tendering process లో ఆ సంస్థకు వచ్చింది. వారిని అన్నిచోట్లా కలెక్టర్సు, లాబ్స్‌లో మేము టీములను పెట్టి మానీటర్ చేస్తాము. టోటల్‌గా అది అంతా డయోగ్నోసిస్ జరగాలి. అవన్నీ కరెక్టుగా ఉండాలి. తప్పకుండా మేము వాటిపైన మానీటరింగ్ చేస్తాము. అంతేగానీ, ఆ సంస్థకు ప్రభుత్వం డబ్బు ఇచ్చేసి ఊరుకోదు. వాళ్ళు ఎవరో తమిళనాడుకి సంబంధించిన వారు. వాళ్ళు ఎవరో కూడా నాకు ఇంతవరకు తెలియదు. నా ప్రభుత్వంలో నేను ఒక మాట తీసుకున్నాను. నేను ఇవాళ మీతో చెపుతున్నాను. నా APMSIDC అనే సంస్థ దాదాపు రూ.350కోట్ల కాంట్రాక్టులు చేస్తోంది. దాదాపు రూ.350కోట్లు మందులు కొంటోంది. ఇప్పటివరకూ నేను ఎవరికీ ఫోన్లు కూడా చేయలేదు. వాళ్ళని నేను పర్సనల్‌గా కలవద్దని కూడా చెప్పాను. గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావుగారు అడిగినట్లుగా సోషల్ ఆడిటింగ్ కూడా చేయిస్తాము అధ్యక్షా..

## నగరిలో 100 పడకల ఆసుపత్రి

ప్రశ్న నెం. 8823 (109)
శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) చిత్తూరు జిల్లా, నగరిలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని తరలించనున్నారా?

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్):

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (స్థానికసంస్థలు–చిత్తూరు): అధ్యక్షా, నగరిలో ఇంతకుముందు దాదాపు 5 ఎకరాలలో ఒక ఆసుపత్రి ఉన్నది. అది 100 పడకల ఆసుపత్రి అయింది. అయితే, దానిని తీసుకువెళ్ళి ఊరికి దూరంగా 5 కిలోమీటర్ల దూరంలో కట్టిన భవనాల్లోకి ఆ ఆసుపత్రిని తరలించారు. అయితే, ఇప్పుడు ఇక్కడ ఉన్న భవనాలు, ఈ స్థలాన్ని ఏం చేస్తున్నారు? ఆల్‌రెడీ అక్కడ భవనాలు, స్థలం కూడా హార్ట్ ఆఫ్ ది టౌన్‌లో ఉన్నాయి. పేదవారు ఆటో తీసుకుని ఆ ఆసుపత్రికి వెళ్ళాలంటే, దాదాపు రూ.50ల నుంచి రూ.100ల వరకు అవుతుంది. రాత్రి పూట అయితే ఆటోకు రూ.100లు పెట్టవలసి వస్తోంది. అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

మరొక విషయం ఏమిటంటే, 100 పడకల ఆసుపత్రి అన్నారు కానీ, అందులో 50 పడకలు మాత్రమే ఉన్నాయి. ఇక మరొక విషయం ఏమిటంటే, అక్కడ ఫర్నీచర్, మంచాలు కానీ, ఆపరేషన్ థియేటర్‌కు కావలసిన ఎక్విప్‌మెంట్లు కూడా లేవు. ఏ.సి.లు, జనరేటర్లు లేవు. అక్కడ రోజుకు దాదాపు 500 మంది వరకు పేషెంట్లు వస్తున్నారు. ఆ ఆసుపత్రిలో ఇంకా కొన్ని పోస్టులలో ఖాళీలు ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఆ ఆసుపత్రిని ఎప్పటిలోగా 100 పడకల ఆసుపత్రిగా చేస్తారు? అంతేగాకుండా, ఈ ఆసుపత్రికి కావలసిన ఫెసిలిటీస్ ఎప్పటిలోగా ఇస్తారు? 100 పడకలను ఎప్పటిలోగా ఇస్తారు? ఆపరేషన్ థియేటర్‌కు కావలసిన సామగ్రిని, ఏ.సి.లను జనరేటర్లను కొనడం మొదలైనవన్నీ చేస్తూ, ఆ ఆసుపత్రిని పూర్తిస్థాయి ఆసుపత్రిగా ఎప్పటిలోగా తీర్చిదిద్దుతారని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

అలాగే, పాత ఆసుపత్రి భవనాలు, స్థలం ఉంది. అయితే, ఆ భవనాల తలుపులను దొంగలు పీక్కుని వెళ్ళారు. ఆ భవనాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. కనీసం ఆ పాత భవనాన్ని అయినా Junior College for Girls, వారికి కూడా భవనాలులేవు. ఎం.ఆర్.ఓ. ఆఫీసుకు కూడా భవనాలు లేవు. అంతేగాకుండా, అక్కడ మున్సిపల్ ఆఫీసులకు కూడా భవనాలు లేవు. వారికైనా ఆ భవనాలను అప్పచెపుతారా? లేక ఒక మెటర్నిటీ ఆసుపత్రిని అయినా అక్కడ ఏర్పాటు చేస్తారా? లేక వేరే ఆసుపత్రికి అక్కడ పెట్టుబడులు ఏమైనా పెడతారా?

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధించి 2007వ సంవత్సరంలో 30 పడకల పిహెచ్‌సిని 100 పడకల ఆసుపత్రిగా కన్వర్ట్ చేశారు. కానీ, అక్కడ పల్లెపట్టు రోడ్డులో కాకుండా, తిరుపతి–చెన్నై హైవేలో ఊరికి దూరంగా 100 పడకల ఆసుపత్రిని కట్టారు. అందులో దాదాపు 87 మంది కాడర్ స్ట్రెంగ్త్ ఆ ఆసుపత్రులలో పనిచేస్తున్నారు. కానీ, అది ఊరికి దూరంగా ఉంది. ఈ ఒక్క టౌన్‌లో రెండు హాస్పటల్స్ రన్ చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే, ఇక్కడ నుంచి అక్కడకు వెళ్ళడానికి డిపార్టుమెంటుకి కూడా కష్టమే. అందుకని ఒకసారి ముఖ్యమంత్రిగారితో, మిగిలిన వారితో కూడా మాట్లాడి, ఇక్కడ టౌన్‌లో ఉన్న భవనాన్ని గరల్స్ కాలేజీకో, లేక జూనియర్ కాలేజీగానో, లేక మున్సిపల్ ఆఫీసుగానో

చేయడానికి ప్రయత్నిస్తాము. ఎందుకంటే, అక్కడ చాలా భవనాలు ఉన్నాయి. ఈ భవనం పాత ప్రభుత్వాల సమయంలోనే ప్రారంభమయ్యాయి. 2007వ సంవత్సరంలోనే ఈ భవనాన్ని మొదలు పెడితే, 2013లో ఆ భవన నిర్మాణం పూర్తి అయింది. దాదాపుగా ఆరు సంవత్సరాల సమయం పట్టింది. ప్రస్తుతం ఉన్న భవనాన్ని మున్సిపల్ ఆఫీసుకా, లేక ఎం.ఆర్.ఓ. ఆఫీసు, ఏదనేది ఒకసారి అక్కడి ప్రజాప్రతినిధులు అందరితో మాట్లాడి, ముఖ్యమంత్రిగారితో కూడా కనుక్కొని ఒక నిర్ణయం తీసుకుంటామని, అంతేగాకుండా, హెల్త్ డిపార్టుమెంట్‌ని అక్కడకి ట్రాన్స్‌ఫర్ చేయడానికి ఎటువంటి ఇబ్బంది లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, ఆ ఆసుపత్రిలో బెడ్స్ లేవు, ఎక్విప్‌మెంట్ లేదు, ఫర్నీచర్ లేదు. అక్కడ ఆపరేషన్ థియేటర్‌కి కావలసిన ఆపరేషన్ ఎక్విప్‌మెంట్ కూడా లేదు. దానికి దాదాపు రూ.80 లక్షల వరకు నిధులు మంజూరు అయింది. వీటికి సంబంధించి ఏ.పి. కార్పోరేషన్ వారు కొంటారంటే, వారేమీ టెండర్లు పిలవలేదని, అవి లేవు, ఇవి లేవని చెప్పి, వాళ్ళు ఇప్పటివరకూ కొనలేదు. దాదాపు నాలుగు సంవత్సరములుగా ఆ ఆసుపత్రికి సంబంధించిన నిధులు మంజూరైనా కూడా ఆ డబ్బులు అలాగే ఉన్నాయి. ఇంతవరకూ ఎటునంటి చర్యలు కూడా తీసుకోలేదు.

మరొక విషయం ఏమిటంటే, ఆ ఆసుపత్రి నేషనల్ హైవేకు దగ్గరగా ఉంది. ఎక్కువ యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటాయి. అక్కడ ఒక ఆర్థోపెడిక్ డిపార్టుమెంటు కూడా లేదు. ఒక ఆర్థోపెడిక్ సర్జన్ కూడా లేరు. 100 పడకల ఆసుపత్రి ఉంది కానీ, ఏమైనా యాక్సిడెంట్లు అయినా డాక్టర్లు ఉండడం లేదు. అక్కడ మీరు ఏమైనా ఒక ఆర్థోపెడిక్ డాక్టర్ని అపాయింట్ చేస్తారా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి కన్నా పుత్తూరు ఇంకా మంచి సెంటర్. అక్కడ సంవత్సరానికి దాదాపు 15,000 మంది వరకు వస్తూ ఉంటారు. అది ఇంకా 30 పడకల ఆసుపత్రిగానే ఉంది. దానిని ఇంకా 50 పడకల ఆసుపత్రిగా కూడా చేయలేదు. అక్కడ సి.ఎం. ఆఫీస్ సెంటర్ ఉంది. అక్కడ డాక్టర్లు కూడా లేరు. అక్కడ మందులు కూడా కేవలం 17,000 మందికి సరిపోయే మందులే తక్కువగా ఇస్తున్నారు. అక్కడ నెలకు దాదాపు 1500 మంది వరకు ఔట్‌పేషెంట్లుగా వస్తున్నారు. వెయ్యి మంది వరకు ఇన్‌పేషెంట్లు వస్తున్నారు. గౌరవ మంత్రిగారు ఆ పుత్తూరులోని ఆసుపత్రిని కూడా అభివృద్ధి చేస్తారా అని తమ ద్వారా అడుగుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను తప్పకుండా పరిశీలిస్తాము. ఈరోజున సిహెచ్‌సిలు, ఆ ఏరియా ఆసుపత్రులలో దాదాపు రెండు ఫేజులలో రిక్రూట్‌మెంట్‌లు అయినాయి. మూడవ ఫేజ్‌కు సంబంధించి దాదాపు 200 నుంచి 500 డాక్టర్లు, స్పెషలిస్టుల నియామకాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు అనుమతులు ఇచ్చారు. ఆ ఫైలు ఫైనాన్స్‌కు వెళ్ళింది. అది కూడా క్లియర్ అయిపోయి వచ్చేస్తుంది. దానితోపాటు Women World Health Day నాడు ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా మహిళలకని 200 మంది గైనకాలజిస్టులను, వారితోపాటు వారికి రిలేటెడ్‌గా 50 మంది అనస్థీషియన్లను, 50 మంది పీడియాట్రీషియన్లను, 1,000 మంది నర్సులను అడిగితే, అందుకు కూడా ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు.

తప్పకుండా మేము డాక్టర్లందర్నీ అక్కడ ప్రొవైడ్ చేసి, ఆ ఫెసిలిటీస్‌ను అక్కడ ప్రొవైడ్ చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, ఇప్పుడు రెండు పిహెచ్‌సిలను బొగ్గు అగ్రహారం వద్ద, పరమేశ్వర మండలంలో పిహెచ్‌సిలకు సంబంధించి భవనాలు కట్టారు. అక్కడ డాక్టర్లు లేరు, నర్సులు లేరు. భవనాలు మాత్రం అలాగే ఉన్నాయి. దాదాపు 3 సంవత్సరముల నుంచి ఆ భవనాలు అలాగే ఉన్నాయి కానీ, అక్కడ no Doctors, no Nurses and no treatment is there.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చివరలో ఇచ్చిన 87 పిహెచ్‌సిలకు దాదాపు మానవవనరులు ఇవ్వకుండా కేవలం భవనాలు మాత్రం కట్టేశారు. అందులో రూ.84 లక్షలు కేటాయిస్తే, దాదాపు రూ.74 లక్షలు భవనాలకు, రూ.10 లక్షలు మౌలిక సదుపాయాల కల్పనకు కేటాయించి, ఆ భవనాలను మంచి ఉద్దేశంతోనే కట్టారు. కానీ, వాటికి హెచ్‌ఆర్ ఇవ్వలేదు. ప్రతి పిహెచ్‌సికి 14 మంది కావాలంటే, 11 మంది వరకు ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు ఒప్పుకున్నారు. వీటి రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్ ఇచ్చి, తప్పకుండా ఆ డాక్టర్లని కూడా నియమిస్తాము. అలాగే, దాదాపు 500 మంది డాక్టర్లకు సంబంధించినంత వరకు ఆల్‌రెడీ డిహెచ్ క్రింద అంటే, ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్ల క్రింద రిక్రూట్‌మెంట్ జరిగిపోయింది. త్వరలోనే వారందరిని పోస్ట్ చేస్తాము.

## కనక దుర్గ దేవాలయంలో ఉచిత భోజనం

ప్రశ్న నెం. 9225 (110)
శ్రీ బుద్దా వెంకటేశ్వరరావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) విజయవాడలో కనకదుర్గ దేవస్థానంచే 5000 మంది యాత్రికుల కొరకు 'నిత్య అన్నదాన కార్యక్రమాన్ని' నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?
(ఆ) లెక్కలు సక్రమంగా నిర్వహించడమవుతున్నదా?
(ఇ) అయితే, సదరు కార్యక్రమం కోసం చేసిన వ్యయం వివరాలు తెలపండి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పి. మాణిక్యాలరావు):

(అ) అవునండీ.
(ఆ) అవునండీ.
(ఇ) వ్యయ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | సంవత్సర | అన్నప్రసాదం స్వీకరించిన వారి సంఖ్య | వ్యయం |
|---|---|---|---|
| 1. | 2013-14 | 15,82,860 | రూ. 3,66,13,865/- |
| 2. | 2014-15 | 17,19,620 | రూ. 4,80,80,575/- |

| | | | |
|---|---|---|---|
| 3. | 2015-16 (2016, ఫిబ్రవరి వరకు) | 15,75,987 | రూ. 4,09,75,662/- |

-------------------------------------------------------

శ్రీ బుద్దా వెంకటేశ్వరరావు (స్థానిక సంస్థలు-కృష్ణా) : అధ్యక్షా, దుర్గగుడిలో నిత్యాన్నదాన ప్రసాదంలో ప్రతిరోజు దాదాపు 5,000 మందికి భోజనం పెట్టేలా మా చంద్రబాబు నాయుడిగారి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కానీ, దుర్గగుడి మీద రోజుకి 3,000 నుంచి 4,000 మందికి పెట్టి, దానికి ఒక లెక్క, పత్రం లేకుండా చేస్తారు. వీటికి సంబంధించి ఒక బయోమెట్రిక్ విధానం మరియు సిసి కెమెరాలు కూడా పెట్టాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా, ఈ భోజన పథకాన్ని ఉదయం 10.30 నుంచి , 11.00 గంటలకు పెడుతున్నారు. ఆ సమయాన్ని ఉదయం 9.00 గంటలకు మొదలు పెడితే, దాదాపు 5,000 మంది భక్తులు భోజనం చేయడానికి అవకాశం ఉంటుంది. దయచేసి, గౌరవ మంత్రిగారు మేము చెప్పిన దానిని కూడా స్వీకరించాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఉ.11.50

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా..

MR.CHAIRMAN: I am not allowing anybody, only Minister for Endowments.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, ఒక్క నిమిషం..

మిస్టర్ ఛైర్మన్ః మంత్రి గారూ, ఒక్క నిమిషం. చంగల్ రాయుడు గారేదో అర్జంటుగా మాట్లాడతారట.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, ఈ అన్నప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని దేవస్థానమే టేకప్ చేసిందా? లేక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేమన్నా డబ్బులు స్పాన్సర్ చేసిందా? నాకు తెలిసిందేమంటే- దాతలు ఇచ్చిన డబ్బుతోనే అమలుచేస్తోన్న పథకం ఇది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏమన్నా స్పాన్సర్ చేసి ఉన్నట్లయితే, ఆ డీటెయిల్స్ ఇవ్వవలసిందిగా మీ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యారావుః అధ్యక్షా, కనకదుర్గమ్మ గుడిలో ఒక సమస్య ఏర్పడింది. అక్కడ పూజారికి, ఇ.ఓ. గారికి మధ్య వివాదం నెలకొంది. స్వయంగా దేవాదాయ శాఖ మంత్రి గారు, అలాగే సభ్యులు శ్రీ బుద్దా వెంకటేశ్వరరావు గారు, మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు జోక్యం చేసుకుని ఆ సమస్యని పరిష్కరించారు. దాని మీద ఒక నివేదిక ఇస్తామన్నారు. ఆ నివేదిక వివరాలేమిటో చెప్పవలసిందిగా నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బుద్దా వెంకటేశ్వర రావు గారు చెప్పినట్లుగా అన్ని దేవాలయాల్లో కూడా అన్న ప్రసాదాలు వితరణ చేసేలా బయోమెట్రిక్ సిస్టంని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఈ సాఫ్ట్‌వేర్ ఉగాది నాటికి తయారు అవుతుంది. ఏపీటీఎస్ నుండి ఆ సాఫ్ట్‌వేర్‌ని తీసుకుంటున్నాము. బయోమెట్రిక్ విధానం

ఏర్పాటుకు ఆయన చేసిన సూచనలను దృష్టిలో ఉంచుకుని, ఉగాది నుండి అమలు జరుపుతాము. అలాగే, వారు చెప్పినట్లు 3500 మంది నుండి 5000 మంది వరకు భోజనాలు చేస్తున్నారు. అలాగే, విశేష పర్వదినాల్లో అంటే భవానీదీక్షల విరమణ సమయంలో, దేవీ నవరాత్రుల సమయంలో 50,000 నుండి 80,000 మందికి స్నాక్స్ ఫుడ్‌ని అందజేస్తున్నాము. అలాగే, మార్చి, 13 వ తేదీ నుండి ఇప్పటివరకు 7 రకాల ఐటెమ్స్ ఇస్తున్నాము. పులిహోర, రైస్, పప్పు, కర్రీ, చట్నీ, సాంబారు, బటర్ మిల్క్ ఆ మెనూలో ఉన్నాయి. మార్చి, 13వ తేదీ నుండి వాటితోబాటు బెల్లంతో చేసిన పొంగలిని స్వీటు క్రింద మెనూలో చేర్చడం జరిగింది.

అట్లాగే పెద్దలు చంగల్ రాయుడు గారు అడిగినట్లుగా దాతల సహకారంతో అన్ని దేవాలయాల్లో ఈ అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అయితే, దేవాలయానికి వచ్చిన ప్రతి భక్తుడికీ కూడా భోజనం పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆవిధంగా అమలుజరపడం ద్వారా ఎక్కువశాతం దేవాలయాల్లో ఎంతమంది భక్తులు వస్తే, అంతమంది భక్తులకు కూడా భోజనం పెట్టాలనే ఒక ఆలోచనతో ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆ దిశగా ముందుకుపోతోంది.

అలాగే, పెద్దలు శ్రీ రాము సూర్యారావు గారు విజయవాడ దుర్గ గుడిలో జరిగిన ఒక సంఘటన గురించి అడిగారు. దాని మీద ఒక ఎంక్వైరీ కూడా వేయడం జరిగింది. ఆ రిపోర్టు ఇంకా రావాల్సి ఉంది. ఆ రిపోర్టు ఆధారంగా ఎవరు పనిషబుల్ అయితే, వారి మీద తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: Right Sir. Question Hour is over. ఇరిగేషన్ మినిస్టర్ గారూ, World Water Day సందర్భంగా మీరు స్టేట్‌మెంట్ ఏదో ఇస్తామన్నారు. Now, we will circulate the Statement.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం) ః అది చాలా ఇంపార్టెంటు సబ్జెక్టు సార్. దాని మీద చర్చ కూడా జరిగితే బాగుంటుంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, టీ బ్రేక్ తరువాత సభ్యులందరితో మాట్లాడిస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ః ఒక్క నిమిషం, గేయానంద్ గారు ఏదో చెబుతారట.

డా.ఎం.గేయానంద్ః ఏం లేదు సార్. మీరు ఇప్పుడు ఎలాగూ టీ బ్రేక్ ఇస్తారు కదా. బ్రేక్ తరువాత దాని మీద చర్చ కూడా జరిగితే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ః అంతే కదా. ఆయన ఏదో ఒక బ్రేకు వేస్తాడు. హెల్త్ మినిష్టరు గారు స్పీడుగా మాట్లాడుతుంటే బ్రేక్ వేశారు. మీరు బ్రేకేస్తే కష్టమండి.

డా.ఎం.గేయానంద్ః 5 నిమిషాలు మాట్లాడిస్తే చాలు అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్: అలాగే.

శ్రీ బి.చంగల్ రాయుడు: మీరు బ్రేక్ అని చెప్పి గంట సమయం తీసుకుంటున్నారు సార్. దయచేసి 10 నిమిషాలకు కుదించండి.

మిస్టర్ ఛైర్మన్: మీరు తగ్గిస్తే, అందరూ తగ్గుతారు. నేను చెప్పిన దానికి మళ్లా జవాబు చెప్పొద్దు. అక్కడ కూర్చుని జవాబు చెప్పకూడదు. మీ దగ్గర అదే ఉంది. Heart is very simple and plain. Okay. Now, the House is adjourned Tea Break for 20 Minutes.

(Then, the House adjourned at 11-55 a.m.)

* * *

AFTER TEA-BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.40 PM

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now presentation of Petitions.

## 2. అర్జీల సమర్పణ :

శ్రీ ఎం.వి.యస్.శర్మ (పట్టభద్రుల నియోజక వర్గం–శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : గిరిజన ఉద్యోగులు ఏజెన్సీ ప్రాంతంలో ఇల్లు కట్టుకుంటామంటే Act 1 of 70 ని సాకుగా చూపెట్టి లోన్‌లు ఇవ్వటం లేదు. ఎందుకంటే Act 1 of 70 లో వారి యొక్క ఆస్తులు తాకట్టు పెట్టుకోకూడదు అనేటువంటి నిషేధం వుంది కాబట్టి లోన్‌లు ఇవ్వడం లేదు. కానీ వెహికిల్ లోన్స్, ఇతర లోన్స్ ఇస్తున్నారు. అటువంటప్పుడు ఏజెన్సీలో గిరిజనులు హౌసింగ్ లోన్స్ లేకుండా ఇల్లు కట్టుకోవడం అంటే కష్టం కాబట్టి ట్రైబల్ ఫైనాన్స్ కార్పోరేషన్ గాని, గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ గాని, ఏదో ఒకటి ఏజెన్సీగా పెట్టి ఏజె న్సీలే ఇల్లు కట్టుకోడానికి గిరిజన ఉద్యోగులకి హౌసింగ్ లోన్ ఏర్పాటు చేయాలని వారు పిటీషన్ ఇచ్చారు, దానిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ని గౌరవ అధ్యక్షులకు సమర్పించారు)

డా. ఎం. గేయానంద్: అధ్యక్షా, ఇది ఆశా వర్కర్లకు సంబందించింది. గ్రామీణ ప్రాంతంలో మొత్తం ఆరోగ్య, వైద్య భారాన్ని, ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని మోస్తున్నవారు వాళ్లు. ప్రతి వెయ్యి మందికి ఒక ఆశ వర్కర్ వుండి, వారు PHC లో ఏన్ని సర్వీసులు వున్నాయో అన్ని కూడా చిట్టచివరికి ఆశ వర్కర్ చేత చేయిస్తూ వుంటారు. కానీ, ఒక విషాదం ఏమిటంటే ప్రజలందరి ఆరోగ్యం కాపాడే పరిస్థితిలో, సేవలో వారు వున్నా కూడా ప్రభుత్వం వారి ఆరోగ్యం గురించి, వారి జీవితం గురించి పట్టించుకోవడం లేదు. సేవల పేరుతో ఒక్కొక్కసారి ఒక సేవకింత అని చెప్పి నెలకు రూ. 600,700,1000,1500 ఈ విధంగా వుంటున్నాయి. దానిని పారితోషికం అంటున్నారు, గౌరవ వేతనం అంటున్నారు. 24 గంటలు పనిచేస్తున్నవారు. వారికి గౌరవ వేతనాలు కాదు, వేతనాలు ఇవ్వాలి. ఆశ వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వటానికి మీ ద్వారా సభ దృష్టికి తీసుకోస్తూ నేను పిటీషన్ సమర్పిస్తున్నాను.

(పిటిషన్‌ని గౌరవ అధ్యక్షులకు సమర్పించారు)

MR. CHAIRMAN: Now, Special Mention. Changal Rayudu garu, please.

## 3.ప్రత్యేక ప్రస్తావన:

శ్రీ బి.చంగల్ రాయుడు: అధ్యక్షా, అంగన్‌వాడీ సెంటర్స్‌లో ఆయా పోస్టులకు క్వాలిఫికేషన్ టెన్త్ క్లాస్ పెట్టారు, టీచర్స్‌కి టెన్త్ క్లాసే పెట్లారు. G.O.Ms.No.18, 2015 మే నెల నుంచి అమల్లోకి వచ్చింది. చాలా ఊర్లలో టెన్త్ క్లాస్ పాసైనటువంటి ఆయాలు దొరకడం లేదు. అవన్నీ ఖాళీగానే

వున్నాయి. ఇక్కడ G.O.Ms.No.21 ఏం చెబుతున్నదంటే ఏడో తరగతి వరకు పాసైనటువంటి వారు మాత్రమే అర్హులు అంటుంది. My request is to retain old order/to restore the old order. Especially SC, ST localities లో దానిని సవరించే విధంగా in the absence of the 10th class eligible candidates, ఈ ఏడో తరగతి వారినైనా పదో తరగతి వున్నటువంటి విధంగా ఓల్డ్ G.O. ను రిస్టోర్ చేయవలసినదిగా నేను కోరుతున్నాను.

(స్పెషల్ మెన్షన్‌ను గౌరవ అధ్యక్షులకు సమర్పించారు)

డా. ఎం. గేయానంద్: మీ ద్వారా ప్రభుత్వానికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే, దీనికి చాలా సమయం కూడా వుంది. అక్టోబర్ నెలలో రక్తదాతలు లేదా రక్తపరీక్షలను ఎలా గుర్తించాలని, రక్త గ్రూపుల నిర్ధారణ మాసంగా అక్టోబర్ నెలను ప్రభుత్వం గుర్తించాలని, ఎందుకంటే అక్టోబర్ ఫస్ట్ జాతీయ రక్తదాతల దినం. ఆ నెల మొత్తం కూడా కళాశాలలో బ్లడ్ గ్రూపు ఏమిటని తెలుసుకునే కార్యక్రమం ఒకటి NSS ద్వారా పెడితే వారికి కొంత ఫండ్ కూడా వుంది. NSS ద్వారా పెడితే వారికి ఒక awareness క్రియేట్ అవుతుంది. వారిది ఏ రక్త గ్రూపు అనేది తెలుస్తుంది. కాబట్టి, అదిప్పుడు చాలా కొరతగా వుంది. సగానికి సగం కూడా రక్తం దొరకడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్వచ్ఛంద రక్తధాతలను మనం ప్రమోట్ చేయవలసిన అవసరం వుంది. కాబట్టి కళాశాలల్లో ఈ రకమైనటువంటి రక్త గ్రూపుల నిర్ధారణ మాసంగా అక్టోబర్ నెలను ప్రభుత్వం గుర్తించింది. దానికి తగిన కార్యక్రమాలు చేయాలని నేను కోరుతున్నాను. దీనికి అవసరమైన కొంత నిధి NSS దగ్గర కూడా వుంది. విద్యాశాఖ, ఆరోగ్యశాఖకు సంబంధించిన ఇద్దరు మినిస్టర్లు ఇక్కడే వున్నారు కాబట్టి, వారు కోఆర్డినేట్ చేసుకుని దీనిని చేయవలసినదిగా నేను కోరుతున్నాను. ఒక చిన్న పిటీషన్ కూడా ఇస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : జాతీయ దినంగా ప్రకటించారా.

డా. ఎం. గేయానంద్: అవును సార్ అక్టోబర్ ఫస్ట్ రక్తదాన దినోత్సవం .

(స్పెషల్ మెన్షన్‌ను గౌరవ అధ్యక్షులకు సమర్పించారు)

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు: అధ్యక్ష, మన ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాల్లో కొన్ని లక్షల మంది గ్రామీణ ప్రాంతాలలో నుండి వచ్చి ముఖ్యంగా మున్సిపాలిటీలలో, కార్పొరేషన్లలో కాలువగట్ల మీద, బంజరు భూములలో, కొండగట్ల మీద జీవనం గడుపుతూ పనిచేసుకుంటూ వున్న పరిస్థితులలో వారికి ఇండ్ల పట్టాలు గాని, నంబర్లు గాని, మున్సిపల్ ట్యాక్స్ గాని ఇవ్వడం లేదు. కరెంట్, వాటర్‌వంటి సౌకర్యాలు ప్రభుత్వం అక్కడక్కడ కల్పిస్తున్నప్పటికీ వారికి పట్టాలు మంజూరు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదు. అలాగే ఇల్లు లేనివారు ఎంత మంది వున్నారనేది తెలుసుకునేందుకై గత ప్రభుత్వం అప్లికేషన్స్ కాల్ ఫర్ చేసి దానిని స్వగృహ పథకం క్రింద ఇస్తామని చెప్పారు. తరువాత హౌసింగ్ సంబందించినటువంటి గందరగోలం. ఎంతమందికి దొరకలేదు, ఎంతమందికి దొరికింది, ఎంతమంది తీసుకున్నారనేటువంటి నేపథ్యంలో మొత్తానికి మరలా ప్రభుత్వం ఇంతకుముందు వున్నటువంటి వారికి పట్టాలు ఇచ్చే కార్యక్రమం లేకుండా అర్జీలు పెట్టుకున్న వారి అప్లికేషన్స్‌ని స్క్రుటినైజ్ చేసి వారి నివాస ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు

కేటయించడం కోసం వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ  ప్రభుత్వం దృష్టికి ఆ విషయాన్ని తీసుకువస్తూ వేలాదిమంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య పట్టణం విజయవాడలో ఎండలను కూడా లెక్కచేయకుండా పదమూడు జిల్లాల నుంచి, అన్ని అర్బన్  ఏరియాల నుంచి వేలాది మంది వచ్చి అక్కడ డిమాండ్ చేస్తున్నారు. వూరేగింపు ప్రదర్శన జరుగుతున్నది. నేను ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని ప్రత్యేక ప్రస్తావన ద్వారా తీసుకువస్తున్నాను.  పేద ప్రజలకు విశ్వాసాన్ని కలిగేటువంటి ప్రకటన చేస్తే అక్కడ వుండేటువంటి ప్రజలకి స్వాంతన కలుగుతుందని తెలియచేస్తున్నాను. ప్రత్యేక ప్రస్తావనకి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను.

## 4. సభా కార్యక్రమం : నీటి వనరుల శాఖా మంత్రిచే స్టేట్‌మెంట్  :

MR. CHAIRMAN:  Now, Statement by Minister for Water Resources on the occasion of World Water Day, 2016.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అందరికీ శుభాకాంక్షలు 23 వ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా కూడా నీటి యెక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత తెలియాలి. అందరినీ కూడా భాగస్వాములు చేయాలి. ఈ జల సంరక్షణ కార్యక్రమంలో మనమందరం కూడా ముందుకు వెళ్లాలనే ఒక మంచి ఉద్దేశంతో గత 22 సంవత్సరాలుగా  ఈ కార్యక్రమం ప్రపంచ వ్యాప్తాంగా చర్చ జరుగుతూ వుంది. ప్రతి సంవత్సరం కూడా ఒక తీర్మానం తీసుకోని  దానిని చర్చ జరుపుతూ వున్నారు. ఆచరణలో తీసుకువస్తామన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నీరు ఉపాధి, నీరు ఉద్యోగాలు అనే థీమ్‌ని  తీసుకొని  ఈ ఉత్సవాన్ని  ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో కూడా జరుగుతోంది. ఈ రోజు అధ్యక్షులు వారిని కూడా కోరుతున్నాను. ఈ చర్చ అయిన తరువాత మీ ద్వారా గౌరవ సభ్యులందరితో కూడా జల సంరక్షణ ప్రతిజ్ఞ చేసి ముందుకు వెళ్లాలని కూడా తేలియజేస్తూ గత 22 సంవత్సరాలు అనగా చాలా చక్కటి చర్చ కూడా తీసుకోవడం జరిగింది. నగరాల కోసం జలాలు మనం జలాలను సంరక్షించుకోవడం అనేది ప్రతిఒక్కరి బాధ్యత మహిళా జలం, దాహార్తి నగరాల కోసం జలం, ప్రపంచ జలం సరిపడ వుందా లేదా అనేటువంటి చర్చా అదేవిధంగా భూగర్భ జలం ఆదృశ్యమైపోతుంది. దాని మీద చర్చ జరిగిన విధానం ప్రతిఒక్కరు కూడా నది దిగువన వున్న ప్రాంతంలో జీవిస్తున్నారు.

ఉ.12.50

అందుకనే దాని మీద  ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. 21వ శతాబ్దంలో కూడా జలం అనే దాని మీద చర్చ జరిగింది. ఆరోగ్యం కోసం జలం, అభివృద్ధి కోసం జలం, భవిష్యత్తు కోసం జలం, విపత్తులకోసం జలం, జీవితంకోసం జలం. జలం సంస్కృతి, జలం కొరతను అధిగమించడం, పారిశుద్ధ్యం, ట్రాన్స్‌వాటర్స్, ఆరోగ్యకరమైన ప్రపంచానికి పరిశుభ్ర జలం, నగరాల కోసం జలం, పట్టణ సవాళ్లకు స్పందించడం, జలం ఆహార భద్రత, జల సాకారం, జలం ఇంధనం, జలం సుస్థిర అభివృద్ధి. అదే విధంగా ఈ సంవత్సరం జలం ఉపాధి, జలం ఉద్యోగాలు, మరి నీటితో ముడిపడి ఉన్న ఈ జీవితాలకు ఉపాధి కల్పించే విధంగా మరియు దాని ప్రాముఖ్యతను చర్చించుకోవడానికి ఈ రోజు  చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రిగారి తరఫున ఈ స్టేట్‌మెంట్ ఇచ్చే అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. వాస్తవంగా ముఖ్యమంత్రిగారే ఈ సభలో స్టేట్‌మెంట్ పెడదామని

అనుకున్నారు. ఇదే సమయానికి శాసనసభలో కూడా చర్చ ఉంది కాబట్టి, మన సమావేశాలు ముగిసేలోపు ఒకసారి నీటి ప్రాముఖ్యతను గాని, ప్రాజెక్టుల గురించి గాని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పరిస్థితులన్నింటినీ కూడా ముఖ్యమంత్రి గారు సభకు తెలియజేయాలని ఆసక్తిగా ఉన్నారు.

అధ్యక్షా, ఈ రోజు ఉదయం విజయవాడలో నీటి ప్రాముఖ్యత మీద కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఇంజనీర్లు, జలవనరుల శాఖలో ప్రముఖులు, అలాగే నగర ప్రముఖులు అందరూ కూడా వివిధ రాష్ట్రాల నుండి, జిల్లాల నుంచి వచ్చిన మేధావులను కూర్చోబెట్టి మేము చర్చ జరుపుతున్నాము. అలాగే గౌరవ సభ్యులు అందరూ కూడా ఈ చర్చలో భాగస్వాములు అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, విద్యార్థులు కానివ్వండి, మనం కానివ్వండి, ప్రజలలో కానివ్వండి ఒక అవగాహన తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాము. ఇవాళ మన రాష్ట్రంలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులన్నీ కూడా పూర్తి చేసుకున్నట్లయితే, వర్షపు నీళ్లను ఒడిసి పట్టుకొని ప్రాజెక్టులలో నిల్వచేయడం గానీ, లేదా నీరు–చెట్టు కార్యక్రమం క్రింద జలసంరక్షణ కార్యక్రమాలు కూడా చేపట్టి చెరువులు, కుంటలు కూడా బాగుచేసుకొని, గొలుసుకట్టు చెరువులన్నీ కలుపుకుని ఎక్కడికక్కడ చెక్‌డ్యామ్స్ రిపేర్ చేసుకుని ఈ రెండు, మూడు నెలలు, ప్రతీ ఒక్క ప్రజాప్రతినిధి కూడా ఈ కార్యక్రమాలలో భాగస్వాములు అయినప్పుడు బ్రహ్మాండంగా మనం నీరు ఒడిసి పట్టుకొనే అవకాశం ఉంది. అట్లాగే, గ్రౌండ్ వాటర్ కూడా మూడు మీటర్లు, ఎనిమిది మీటర్లు లోపే మనం అందుబాటులోకి తెచ్చుకొనే విధంగా ఈ 1254 పీజో మీటర్లు రాష్ట్ర వ్యాప్తంగా కూడా వివిధ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో పెట్టాము.

అధ్యక్షా, CM-Dashboardలోగాని, మన స్మార్ట్ ఫోన్‌లోగాని, మన i-pad లోగాని ఏ మండలంలో, ఏ నియోజకవర్గంలో, ఏ జిల్లాలో ఎక్కడెక్కడ ఎంతమేరకు గ్రౌండ్ వాటర్ లెవల్ ఉంది, దాన్ని ఏవిధంగా అభివృద్ధి చేసుకోవాలి, ఇంకా మనం ఏం జాగ్రత్తలు తీసుకోవాలి, విచ్చలవిడిగా బోర్లు వేయకుండా అక్కడ భూగర్భ జలం ఎంత లోతులో ఉందన్న విషయంలో ఒక అవగాహనకు వచ్చి, అక్కడి అధికారులకు గానీ, రైతులకు గానీ, ప్రజలకు గానీ సమాచారాన్ని అందజేసినట్లయితే లక్షలాది రూపాయలు బోర్లకు ఖర్చు పెట్టకుండా, ఫలానాచోట భూగర్భ జలాలు ఇంత లోతులో ఉన్నాయి కాబట్టి, మనం జాగ్రత్త పడాలి, మనం డబ్బు ఖర్చు పెడితే రూపాయి అయినా కూడా వృధానే అవుతుందని చెప్పడం వల్ల రైతులు కూడా కష్టపడి సంపాదించుకున్న డబ్బు వృధా కాకుండా కాపాడుకునే అవకాశం ఉంది. దయచేసి, గౌరవ సభ్యులందరికీ తెలియజేసేదేమంటే – మేము సెల్ ఫోన్, స్మార్ట్ ఫోన్, i-pad లో కూడా ఆ సమాచారమంతా పెట్టాము. ప్రతీ మండలం వరకూ కూడా సమాచారం వచ్చింది. దానిని గ్రామ స్థాయిలకు కూడా తీసుకువెళ్లాలనే ప్రయత్నంలో మా శాఖ ముందుకు వెళుతోందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వంద ఎకరాలకు పైగా ఉన్న చెరువులు 5,441 ఉన్నాయి. అట్లాగే వంద ఎకరాల లోపు 35,376 చెరువులు ఉన్నాయి. మొత్తం 40,817 చెరువులలో కూడా సుమారు పదహారు కోట్ల క్యూబిక్ మీటర్లలో మనం మట్టిని తీసాము. అది పొలాలకు కానివ్వండి, ఇళ్లకు కానివ్వండి, బ్రహ్మాండంగా ఒక వనరుగా మారి ఇవాళ రైతుకు ఉపయోగపడింది. ఈ చీడ, పీడ బాధలు లేకుండా చెరువులో శ్రేష్టమైన ఒండ్రు మట్టిని, రైతులు సద్వినియోగం చేసుకున్నారు. దాని వల్ల

రైతులకు దిగుబడి కూడా పెరిగింది. ఈ విధంగా రైతులు బ్రహ్మాండంగా పొలాలు సాగు చేసుకోవడానికి, చెరువుల నుండి తీసిన మట్టి బాగా ఉపయోగపడిందని తెలియజేస్తున్నాను.

సుమారు 5 నుండి 10 టిఎంసిల భూగర్భ జలం కూడా ఆ చెరువుల నుండి మట్టి తీయడం వల్ల ఉపయోగపడింది. ఆ చెరువుల క్రింద సాగయ్యే ఆయకట్టు కూడా పెరిగింది. అదే విధంగా కోట్లాది రూపాయల పంటను కాపాడుకోవడం జరిగింది. ఈ పూడిక తీత పనులకు సుమారు రూ.465 కోట్లు మా జల వనరుల శాఖ ద్వారా ఖర్చు పెట్టాము .

అధ్యక్షా, అలాగే రూరల్ డెవలెప్‌మెంట్ క్రింద సుమారు రూ.759 కోట్లు, మొత్తం రూ.1224 కోట్లు ఖర్చుపెట్టాము. అదే విధంగా చెక్‌డ్యామ్‌లు గాని, ఊట చెరువులకు గానీ వీటన్నింటికీ సుమారుగా రూ.202 కోట్లు ఖర్చు పెట్టాము. అలాగే, పంట సంజీవని క్రింద సుమారు లక్ష చెరువుల్లో 3 x 3, 5 x 3 మీటర్లలో నీటి మట్టాలు ఉండేలా చెరువు కుంటలను బాగు చేసుకునేందుకు బ్రహ్మాండంగా రైతులు ముందుకు వస్తున్నారు. ఇందుకుగాను రూ.162కోట్లు ఖర్చు పెట్టాము. ఇతర నీటి సంరక్షణ కట్టడాలకు కూడా రూ.765 కోట్లు ఖర్చు పెట్టాము. మొత్తం రూ.253 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ఇవాళ మైనర్ ఇరిగేషన్‌లో భాగంగా జల సంరక్షణ చర్యలు చేపట్టి గ్రామ స్థాయిలో రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండే చిన్నపాటి కుంటలన్నింటి మీదా దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకువెళ్తోంది. అదేవిధంగా ప్రాధాన్యత కల్పించిన ప్రాజెక్టుల్లో ఒకటైన వంశధార-ఫేజ్2 పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులు చేయిస్తాము.

అధ్యక్షా, గత సంవత్సరం తోటపల్లి ప్రాజెక్టు ద్వారా 70 వేల ఎకరాలకు నీరిచ్చినదే కాకుండా, ఈ సంవత్సరం 1 లక్షా 50 వేల ఎకరాలకు నీరిచ్చేలా ప్రాముఖ్యత కల్పించాము. అట్లాగే పోలవరం ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ పనులు కూడా వచ్చే జూన్ నాటికి పూర్తి చేయాలన్న ప్రణాళికతో ముందుకు వెళుతున్నాము. రైట్ కెనాల్ ఎట్టి పరిస్థితుల్లోనూ మే నెల చివరినాటికి పూర్తయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టాము. అలాగే, పోలవరం డ్యాం దగ్గర ప్రతీ రోజూ లక్ష క్యూబిక్ మీటర్ల ఎర్త్ వర్క్ జరుగుతోంది. ఆధునిక భారీ యంత్రాల ద్వారా డయాఫ్రం వాల్‌కు సంబంధించిన పనులు కూడా జరుగుతున్నాయి.

అధ్యక్షా, ఈ నాల్గవ వారంలో ముఖ్యమంత్రి గారు కూడా పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులను సందర్శించడానికి వస్తామన్నారు. పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి 24 పంపులు బిగించడం కూడా పూర్తయ్యింది. దానికి సంబంధించిన కార్యక్రమాలన్నీ కూడా ఈ నెలాఖరుకు పూర్తి అవుతాయి. అదే విధంగా కృష్ణా నదికి వరద రాగానే గుండ్లకమ్మ ప్రాజెక్టును కూడా జాతికి అంకితం చేస్తాము.

అధ్యక్షా, అలాగే HNSS, GNSS ఇవన్నీ కూడా రాయలసీమకు గుండెకాయల్లాంటివి. రాయలసీమలో అంటేనే కరువు పీడిత ప్రాంతం, వెనుకబడిన ప్రాంతం. అలాంటి రాయలసీమలోని నాలుగు జిల్లాలు కూడా సస్యశ్యామలం అవ్వాలంటే, ఆ నాలుగు జిల్లాలు కూడా హార్టికల్చర్ హబ్ కావాలంటే హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2, చిట్ట చివర ప్రాంతాలైన తంబళ్లపల్లి, కుప్పం,

హిందూపూర్, మడకశిర, మదనపల్లి బెల్టంతా కూడా నీరందించడానికి ఈ సంవత్సరం టార్గెట్ చేసుకుని పనులు పరుగెత్తిస్తున్నాము.

అధ్యక్షా, ఫేజ్-1 పూర్తయితే కర్నూలులో పత్తికొండ, డోన్ వంటి ప్రాంతాలన్నీ బ్రహ్మాండంగా ముందుకు వెళతాయి. అదే విధంగా, జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు సంబంధించిన సొరంగం పనులుగాని, ఆ ప్యాకేజ్‌లో మిగిలిపోయిన పనులన్నింటినీ మరో రెండు, మూడు నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నాము. మా సోదరుడు సభ్యులు శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి గారు పట్టుదలతో దీక్ష చేస్తున్నారు. గండికోట జలాశయంతోబాటు, మైలవరం, చిత్రావతి, పులివెందుల, కడప, సర్వరాయ సాగర్, వామికొండసాగర్ వంటి ప్రాజెక్టుల్లో 50, 60 టిఎంసిల నీళ్లు చూడాలనే ఒక పట్టుదలతో, ఆయన కూడా మా అధికారులతో కలిసి కాలువల మీద పరిగెడుతున్నారు.

అధ్యక్షా, ఇంకా చాలా మంది ప్రజాప్రతినిధులు కూడా, వారి ఖాళీ సమయాలలో వారు కాలువల దగ్గరకు వెళ్లి చక్కటి సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఖచ్చితంగా ఈ సంవత్సరమే జిఎన్ఎస్ఎస్ ఫేజ్-1ని ఈ సంవత్సరమే పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని రేపు కృష్ణకు వరదలు వచ్చినప్పుడు, గ్రావిటీ ద్వారా ఆ నీటిని రాయలసీమకు తీసుకువెళ్లి కడప జిల్లాను సస్యశ్యామలం చెయ్యాలని సంకల్పించాము. కర్నూలు, కడప జిల్లాలు కూడా బంగారం అవ్వాలనేదే మా ఆశయం. అందుకు జిఎన్ఎస్ఎస్ ఫేజ్-1, ఫేజ్-2 ఈ సంవత్సరం టేకప్ చేస్తాం. అలాగే, వెలుగొండ ప్రాజెక్టు సొరంగం ఫేజ్-1 వచ్చే సంవత్సరానికి పూర్తి అవుతుంది. ఎట్టి పరిస్థితుల్లో కూడా 2017 సంవత్సరానికి దీనిని పూర్తి చేయాలని నిర్దేశించుకుని, ఆ విధంగా పూర్తి చేసేందుకు ముందుకు వెళుతున్నాము.

అధ్యక్షా, ఇవే కాకుండా నీరు-చెట్టు కార్యక్రమంలో కూడా దయచేసి ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరుతున్నాను. నీరు-ప్రగతి క్రింద ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని అంతా పుస్తకరూపంలో తీసుకువచ్చి, అవన్నీ గౌరవసభ్యులకు అందుబాటులో ఉండే విధంగా అందరికీ ఈ సమాచారాన్ని ప్రాజెక్టు వైజ్‌గా తెలియపరుస్తాము. ఏవిధంగా అయితే ఈ పుస్తకంలో ఏ జిల్లాలో ఎక్కడ ఏ ప్రాజెక్టు ఉందో, ఎంత లోతులో మీరు ఈ నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు అనేది రాష్ట్ర వ్యాప్తంగా ఒక పుస్తకం అందుబాటులోకి తెచ్చాము. అలాగే జిల్లాలవారీగా కూడా ప్రతీ ఒక్కరికీ ఈ పుస్తకాన్నీ ఆన్‌లైన్‌లో కూడా భవిష్యత్తులో అందుబాటులోకి తెచ్చేలా ఒక అడుగు ముందుకు వేశాము. ఈ విషయంలో అందరి సలహాలు ఆశిస్తున్నాము. కాబట్టి, మంచైనా, చెడైనా జిల్లా యొక్క సమాచారం, మండలం యొక్క సమాచారం, గ్రామ స్థాయి వరకు మేము మ్యాపింగ్ చేస్తున్నాము. ఈ గ్రామంలో ఏ, ఏ వనరుల ద్వారా ఏయే చెరువులు, కుంటల ద్వారా ఆ గ్రామంలో ఆయకట్టు సాగవుతోంది, ఇంకా ఈ ఆయకట్టు పూర్తి స్థాయిలో గ్యాప్ ఆయకట్టు లేకుండా మొత్తం చేయాలంటే ఎంత ఖర్చుపెట్టాల్సి వస్తుంది, ఆ వనరులను ఎక్కడ నుండి తీసుకురావాల్సి వస్తోందన్న వివరాలు ఇందులో ఉంటాయి.

మ.1.00

ఈనాడు రూ.137 కోట్లు ఖర్చుపెట్టి మూలనపడిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములన్నీ బాగుచేశాము. సంవత్సరం పాటు టార్గెట్ పెట్టుకుని దాదాపు లక్షా యాభై వేల ఎకరాలకు నీళ్లివ్వడానికి

ప్రయత్నిస్తున్నాము. గత 15, 20 ఏళ్లుగా మూలనపడ్డ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు డబ్బులు ఇవ్వలేదు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ డబ్బులిచ్చేస్తే, గ్రామ స్థాయిలో వెయ్యి ఎకరాలు, రెండు వేల ఎకరాలైనా సాగులోకి వస్తాయని ఆలోచించి, సాగు నీరు, త్రాగునీరు సద్వినియోగమవుతాయని వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములన్ని బాగుచేశాము అధ్యక్షా. అలాగే, నాబార్డు నుండి, బయట నుండి కూడా పెద్ద ఎత్తున నిధులను తీసుకువస్తున్నాము. అంతేకాకుండా, ఈ రెండు సంవత్సరాల బడ్జెట్‌లో కూడా నిధులను కేటాయించాము. మొదటి సంవత్సరం రూ.4,000 కోట్లు ఈ సంవత్సరం రూ.8,000 కోట్లు కేటాయించాము. ఈ రోజున దగ్గర దగ్గర రూ.12,100 కోట్లు అంటే బడ్జెట్‌లో ఇచ్చిన దానికన్నా రెట్టింపు ఖర్చుపెట్టింది. రాష్ట్రం ఆర్థిక వనరుల విషయంలో అనేక రకాల ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నప్పటికీ కూడా గౌరవ సభ్యుల ఆందోళనలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళుతున్నాము. ఈ ప్రభుత్వం ఇవాళ ఉన్న ఇబ్బందుల్లో ఈ మాత్రం నిధులను కేటాయించినప్పటికీ కూడా మార్చి చివరి నాటికి ఆ బడ్జెట్‌ను డబల్ చేసి చూపిస్తానని నేను గత సమావేశాల్లోనే చెప్పాను అధ్యక్షా. దానికనుగుణంగా ఈ సంవత్సరం రూ.8,000 కోట్లు దాటి మొత్తం ఈ 21 నెలల్లో రూ.12,100 కోట్లు ఖర్చుపెట్టాము. అదీ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి. అదీ ముఖ్యమంత్రిగారి పట్టుదల. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి, ప్రతి ఒక్క రూపాయి కూడా సద్వినియోగమవ్వాలి అనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఒక పక్క మనకు వనరులున్నాయి. గోదావరి, వంశధార, నాగావళి, కృష్ణా, పెన్నా వంటి నదుల బేసిన్లు, సబ్ బేసిన్లు ఉండి కూడా గోదావరిలోని 1600 టిఎంసి నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. కృష్ణా బేసిన్‌లో మనం నీళ్ల వెతుక్కుంటున్నాము. ఎందుకంటే మహరాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో వర్షాలు రాకపోవడం వల్ల కేవలం కృష్ణాలో 66 టిఎంసిల నీళ్లు రావడం వల్ల మనం ఆ నీళ్లతోనే రెండు రాష్ట్రాలలో నీళ్లు సర్దుకునే పరిస్థితి నెలకొంది. ఒక పక్కేమో 1600 టిఎంసిల నీళ్లు సముద్రంలోకి పోయాయి. మళ్లీ రెండో పంటకు వచ్చేసరికి నీళ్లు లేకపోవడం వల్ల సీలేరు నుండి బలిమెల నుండి తీసుకుని వాడుకోవడం జరిగింది. ఇవాళ మా గోదావరి జిల్లా సభ్యులు 40, 50,55 బస్తాలు పండాయని వచ్చి చెబుతున్నారు. ఆ విధంగా రైతులు ధైర్యంగా, గర్వంగా ఇన్ని బస్తాలు పండాయని పంట నూర్పిడి పనులు చేస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.4,000 కోట్ల విలువైన పంటను కాపాడుకున్నాము. అట్లాగే, కృష్ణాలో కూడా అతి తక్కువ నీటితో రూ.2,400 కోట్ల విలువైన పంటను కాపాడుకున్నాము.

కాబట్టి, వీటన్నింటినీ స్ఫూర్తిగా తీసుకుని ఈ రోజున ప్రపంచ జల దినోత్సవం కాబట్టి, ముఖ్యమంత్రి గారు కూడా గోదావరి, కృష్ణా పవిత్ర సంగమం ఎలా చేశామో, గోదావరి, కృష్ణా, పెన్నా అనుసంధానం విషయమై detailed project report (DPR) కు ఆదేశమిచ్చారు. ఆ డిపిఆర్ పై గౌరవ సభ్యులు, మేధావుల సలహాలను, సూచనలను తీసుకుంటామని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఎవరైతే జలవనరుల శాఖలో పనిచేశారో వారి ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటాము. "జలమే మన బలం, జనమే మన బలం". నీటి వినియోగంపై మంచి అవగాహన ఉన్న పౌరులు కూడా చాలామంది ఉన్నారు. కాబట్టి జలానికి ప్రాముఖ్యతనిచ్చి దీనికి సంబంధించిన అనుసంధాన కార్యక్రమంలో అందరూ కూడా భాగస్వాములవ్వాలని అందరినీ కోరుకుంటూ అధ్యక్షుల వారు ఈ ప్రతిజ్ఞను అందరిచేత చేయించాలని కోరుతున్నాను. అలాగే, నీరు-చెట్టు కార్యక్రమానికి సభ్యులందరూ చేయూతనివ్వాలని కోరుతున్నాను. ఈ మూడు నెలలు ఎండా కాలం కాబట్టి, వర్షాకాలం వచ్చేవరకూ ప్రతి ఒక్కరు చెరువులలో మట్టి తీయాలని, చెరువులు

బాగుచేసుకోవాలని, స్లూయిస్‌లను బాగుచేయాలని, చెరువులను అనుసంధానం చేసుకోవడం గానీ, జరుగుతున్న పనులలో భాగస్వాములు కావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ అధ్యక్షులు సభ్యులతో జలసంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.)

***జల సంరక్షణ ప్రతిజ్ఞ***

*నేను సకల జీవరాశుల మనగడకు జలవనరులే ప్రాణాధారమని గుర్తించి ప్రతి నీటి బిందువును నా ఆత్మబంధువుగా భావించి నీటి పొదుపులో భాగస్వామినవుతానని, ఒక్క నీటి బిందువును కూడా వృథా చేయనని, భావి తరాల భవిష్యత్ కోసం జల సంరక్షణకు నా వంతు కృషి చేస్తూ, కరవురహిత రాష్ట్ర నిర్మాణం కోసం పాటు పడతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.*

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం :(మైక్ లేదు) సార్, ఎజెండా ప్రకారం ఫాలో కావడం లేదు.

MR. CHAIRMAN: Mr. Balasubrahmanyam, now, we will take-up reply by the Minister for Medical and Health. రూల్–311 క్రింద వచ్చిన అంశం కూడా వైద్య ఆరోగ్యం మీదనే. కాబట్టి, రెండింటికీ కలిపి వైద్యశాఖా మంత్రిగారు సమాధానమిస్తారు. ఏదైనా సభ్యులందరి అనుమతితో to save the time మనం ముందుకు వెళదాము. మానవ వనరుల శాఖా మంత్రి శ్రీ గంటా శ్రీనివాస్ గారు వచ్చారు. మీ సబ్జెక్టును సోమవారం తీసుకుంటాము సార్. I always go only with the consent of the House. మీరు సోమవారం తప్పకుండా రావాలి. Now, reply by the Minister for Health and Medical.

## 5. 'ఆరోగ్యం మరియు వైద్యం – ప్రభుత్వ విధానంపై లఘు చర్చకు ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి ప్రత్యుత్తరం' :

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ముందుగా మిమ్మల్ని, ఇక్కడున్న గౌరవ సభ్యులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. నిజంగా, మనసుకి తృప్తిగా, ప్రజలకి ఏది అవసరమో దానిని మాట్లాడారు. ప్రయారిటీలలో తేడా ఉండచ్చు. కానీ, ప్రజావసరాలకు ఏది ముఖ్యమో దానిమీదనే చర్చిస్తున్నారు తప్ప ఈ సభలో పొలిటికల్ అజెండా లేదు. ఇక్కడ only public Agenda ఉంది. అందుకని సభని, సభ ద్వారా మిమ్మల్ని అభినందిస్తున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

సార్, నేనేదో అనడం కాదు. నేను చూసిందేమిటంటే, మీరు అందరినీ ప్రేమగా పలకరిస్తారు, అందరినీ గదమాయిస్తారు. మరి అదెట్లా సాధ్యమో నాకర్థం కావడం లేదు. మీ అనుభవంతో సభను బ్యాలెన్సింగ్‌గా నడుపుతున్నారు. అందుకు మరోసారి మనస్ఫూర్తిగా నా అభినందనలు

తెలియచేస్తున్నాను. నాకున్న ఎక్స్‌పీరియన్స్‌లో మీరు సభ నడిపే విధానాన్ని ప్రత్యేకంగా చెబుతున్నాను.

అధ్యక్షా, ఈ సభలో చాలా అర్థవంతమైన చర్చ జరిగింది. చాలా విషయాలను సభ్యులు ప్రస్తావించారు. అన్నింటికీ మేము చేసినవి చేస్తున్నాము, చేయలేని వాటికి ఈ కారణంగా చేయలేకపోతున్నామని సవివరంగా మనవిచేస్తాను. ముందుగా, డా. ఎం. గేయానంద్ గారు free diagnose గురించి అడిగారు. దేశంలోనే తక్కువ రేటుకి రోగ నిర్ధారణ చేసే అత్యుత్తమమైన విధానాలు వచ్చాయి. వాటిని ఈ రాష్ట్రంలో 4కోట్ల 60 లక్షమంది వినియోగించుకున్నారు. దాదాపు 16 లక్షల మంది టెస్టులను చేయించుకున్నారు.

ను.1.10

ప్రయివేటు ల్యాబ్స్‌లో చాలామందికి ఎటువంటి క్వాలిఫికేషన్ లేకుండా ఉన్నారు. మనకు దానిపై నియంత్రణ అనేది అంత క్లియర్‌గా లేదు. ఇప్పుడు మనం పెట్టిన తర్వాత వ్యాపారం మాదిరిగా పెట్టుకున్న అటువంటి చిన్నచిన్న ల్యాబ్‌లు అన్నీ మూసుకుని వెళ్లిపోవాలి. ఆ ల్యాబ్‌ల వల్ల standardization వస్తుంది.

అధ్యక్షా, పూర్వం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటేనే అక్కడకు వెళితే ఎటువంటి జబ్బులు వస్తాయో అని చాలా భయంగా ఉండేది. శానిటేషన్ గురించి ఒక పాలసీను తీసుకువచ్చినా అది కూడా ఫ్రూట్‌ఫుల్ లేదు. అందుకని, నేడు శానిటేషన్ కోసం నూతన టెండర్ల ప్రక్రియను పూర్తిచేయడం జరిగింది. కొత్తగా కాంట్రాక్టర్లు వస్తున్నారు. ఈ శానిటేషన్ టెండర్ల విషయంలో ఎయిమ్స్, జిప్‌మర్ మరియు తమిళనాడులో తీసుకుని శానిటేషన్‌ను మూడు రకాలుగా విభజించి ఒకటి– వేస్ట్‌ను వేరుగా చేస్తున్నాము. రెండు–శానిటేషన్ బెడ్స్, లినెన్‌కు సంబంధించి వేరే రకంగా ఆలోచిస్తున్నాము. లినెన్ క్లాత్ కోసం ఏలూరులో ఒక ప్రాజెక్టును పెట్టి వారంలో ఏడు రోజులు ఏడు రంగుల క్లాత్‌ను మార్చే విధంగా చేస్తున్నాము. బాత్‌రూముల క్లీనింగ్ కోసం మరొక శానిటేషన్ పద్ధతిని తీసుకువస్తున్నాము. మూడవది–rodent pest managent కోసం వేరేగా చేసి, సెక్యూరిటీని కూడా కలపకుండా వేరేగా చేస్తున్నాము. ఇవన్నీ మాత్రమే కాకుండా RIDF ద్వారా పుట్టిన పిల్లలకు ఒక బ్యాండ్‌ను వేస్తున్నాము. ఎందుకంటే, నేడు ఆసుపత్రుల్లో నర్సులాగ డ్రెస్ వేసుకుంటున్నారు, తల్లిపక్కనే ఉంటున్నారు, పిల్లలను ఎత్తుకుపోయే చాలా సంఘటనలు జరుగుతున్నాయి. పిల్లలను ఎవరూ ఎత్తుకుని వెళ్లిపోకుండా ఆ పథకాన్ని కూడా తీసుకువస్తున్నాము.

There are noble professors, noble teachers in the Medical and Health department. కానీ, కొన్ని రకాల ఒత్తిళ్ల వల్ల కొన్ని అనైతికమైనవి చాలా అలవాటైపోయాయి. అంటే, కొన్ని నెగటివ్ పనులు మేము వచ్చేనాటికి జరుగుతూ వినడానికి కూడా చాలా బాధాకరంగా ఉన్నాయి. ఉదాహరణకు, mis-match postings, వారికి విశాఖపట్నంలో ఉండాలి లేదా విజయవాడలో ఉండాలి, అక్కడ ఆ శాఖలో గైనిక్ పోస్టులు ఖాళీగా లేవు. అందుకని, ఏదో ఒక చోట, నేను వచ్చిన తర్వాత చూస్తే, ఈ రాష్ట్రంలో దాదాపు కొన్ని వందల mis-match postings ఉన్నాయి. నేను మళ్లీ చెబుతున్నాను. వైజాగ్ మానసిక ఆసుపత్రిలో 8 మంది ఎమ్.డి. గైనకాలజిస్టులు,

రేడియాలజీ డిపార్టుమెంటులో 4గురు ఎమ్.డి. గైనకాలజిస్టులు ఉన్నారు. తల్లులు,పిల్లలు చాలా ప్రాంతాల్లో డాక్టర్లు లేక చనిపోతున్నారు. వైజాగ్‌లో ఎందుకు ఉంటారంటే, వాళ్లకు ప్రాక్టీసు, వాళ్ల interest వారికి ఉంది. ప్రభుత్వంపై ఒత్తిడి, ఇక్కడ అనైతికమైన ఒత్తిడి కాదు కానీ, రాజకీయ నాయకులకు డాక్టర్లంటే గౌరవం కాబట్టి వచ్చి చెబుతారు, వారికి అలా జరిగిపోతుంది. Mis-match blood ఇస్తే బ్రతుకుతారా లేకపోతే mis-match treatment ఇస్తే బ్రతుకుతారా? దాని పేరే mis-match posting. అటువంటివి ఒక్కటి కూడా నేను సంతకం పెట్టడం లేదు.

మరొక విషయం, ఏళ్ల తరబడి unauthorized absence. ప్రాక్టీసు చేసుకుంటూ ఉంటారు, వచ్చి ప్రమోషన్ తీసుకుని వెళుతూ ఉంటారు, లేకపోతే గల్ఫ్ వెళ్లిపోతారు. ఇక్కడ ఉద్యోగం కోసం ఎదురుచూసేవారు చాలామంది ఉన్నారు. అందుచేత, మొత్తం unauthorized absence ఆరు సంవత్సరాలు, ఏడు సంవత్సరాలు, ఎనిమిది సంవత్సరాలు లీవు పెట్టిన వారందరి లీవులను రెగ్యులరైజ్ చేస్తున్నాము. వారిని టెర్మినేట్ చేసి వారి స్థానంలో కొత్తవారిని తీసుకుంటాము.

పోస్టింగులను పారదర్శకంగా కేవలం వారి మెరిట్‌ను బట్టి, వారి పెర్‌ఫార్మన్స్‌ను బట్టి ఇస్తున్నాము తప్ప no other consideration. సభ్యులు గేయానంద్ గారు అడిగిన పాజిటివ్ పనులు ఇంకా చేయాలి, ప్రస్తుతం నెగిటివ్ పనులు ఆపగలిగాము. ప్రారంభంలో అనుకున్నవి అవడం లేదని నాకే కొంచెం నిస్పృహ వచ్చింది. ఆ నిస్పృహను మా అధికారులకు, ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాను. ఈరోజు మీ అందరి సమక్షంలో మా అధికారులందరినీ నేను పొగుడుతున్నాను. వారు ఎంత శ్రమించి పనిచేస్తున్నారంటే, never in the history of any State Government, అంతగా కష్టపడి పనిచేస్తున్నారు.

అధ్యక్షా, మేము గత రెండు నెలల్లో రూ.1000 కోట్ల విలువచేసే టెండర్లను ఫైనలైజ్ చేద్దామని మొదలుపెడితే, ఇక్కడంతా రకరకాల రాకెట్‌లు ఉన్నాయి. డ్రగ్స్ సప్లై ఒక రాకెట్, కాంట్రాక్టర్లు ఒక రాకెట్, శానిటేషన్ ఒక రాకెట్ ఈ విధంగా ఉన్నాయి. గుంటూరు సంఘటన ఎందుకు జరిగిందని అనుకుంటున్నారు? ఆ కాంట్రాక్టు విలువ నెలకు రూ.35 లక్షలు. L2 రూ.34 లక్షలకు కోట్ చేస్తే, L1 కేవలం రూ.17లక్షలు. రూ.35 లక్షల కాంట్రాక్టును రూ.17 లక్షలకు వేసి, రూ.12 లక్షలకు వేరేవాళ్లకు ఇచ్చి రూ.5 లక్షలను వీడు తీసుకుని వెళ్లిపోయాడు. రూ.35 లక్షల కాంట్రాక్టును రూ.12 లక్షలకు తీసుకున్న వారు ఎలా చేస్తారు? వాడు ఒక్కటే కాకుండా ఈ రాష్ట్రంలో 21 ఆసుపత్రులకు వేయడం జరిగింది. ఇవన్నీ రాకెట్లు. అందుకని, ఎక్కడా జరగనిది ఒకటి జరిగింది. నాకు సంతోషం. మా ముఖ్యకార్యదర్శి, మా శాఖాధిపతులంతా సాయంత్రం 3 గంటలకు కూర్చుని, మరునాడు ఉదయం 11 గంటల వరకు పనిచేసి మొత్తం కాంట్రాక్టులన్నీ క్లోజ్ చేశారు. ఎవరికి కోర్టుకు వెళ్లడానికి వీలులేదు. గవర్నమెంటు డిపార్టుమెంటులో సాయంత్రం 5 గంటల వరకు ఉంటేనే గొప్ప, అటువంటిది రాత్రి తెల్లవార్లు కూర్చుని కాంట్రాక్టును ఫైనలైజ్ చేశారంటే, I have to praise them. మంచిని మంచిగా మనం ఒప్పుకోవాలి. వారికి appreciation లేకపోతే దేనికోసం వారు పనిచేయాలి? అంత కష్టపడి వారంతా పనిచేస్తున్నారు.

అధ్యక్షా, నిజంగా, IMR, MMR కోసం చాలా పాలసీలు తీసుకున్నాము. పూర్వం ANM లు ఒకరోజు ఫీల్డ్‌లోనికి వెళితే, మరొకరోజు DM&HO కార్యాలయానికి రికార్డులను తీసుకుని వెళ్లాలి.

ఈరోజు వారు ఎక్కడికీ వెళ్లనవసరం లేదు. వారు real time monitoring, మొదటి క్వార్టర్‌లో ఎంతమంది ఏ గ్రామం నుండి అని అంతా చూస్తారు. CM dash board లో DM&HO కు, మా కమీషనరు, కుటుంబ సంక్షేమానికి ఇస్తారు. ప్రారంభంలో అక్కడ మొదలుపెట్టాము. దాదాపు 8.50 లక్షల నుంచి 9 లక్షల వరకూ గర్భిణీ స్త్రీలకు ప్రతి సంవత్సరం డెలివరీ చేయడం జరుగుతోంది. కానీ, వారి real data రావడం లేదు. తీసుకున్న చర్యల్లో ఎన్ని చర్యలు తీసుకున్నామంటే, నేను ఇంతకుముందే చెప్పాను, రికార్డుల్లో క్లారిటీ లేదు. Stillbirths కనుక తీసివేస్తే 12 ఉంది. అంటే, పుట్టినపుడు చనిపోయిన వారిని కూడా తీసుకుంటే 28 కు వచ్చింది. గతంలో ఆ చిన్నపిల్లల సంఖ్య 41 ఉండేది. చిన్నపిల్లల సంఖ్య వెయ్యికి చూస్తారు, తల్లుల సంఖ్య లక్షకు చూస్తారు. లక్షకు గతంలో 110 ఉండేది, ప్రస్తుతం ఆ సంఖ్య 88 కు వచ్చింది.

ఉద్దానం సంఘటనల గురించి సభ్యులు చెప్పారు. నిజంగా ప్రపంచంలోనే highest incidents of kidney diseases శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానంలో ఉన్నాయి. దానిమీద కొంత స్టడీ చేశారు. అది జీన్స్ ఫ్యాక్టర్ కాదు. వేరేచోట ఉండే వారిని పెళ్లిళ్లు చేసుకుంటే వారు అక్కడికే రావాలి. అక్కడున్న నీరు లేదా అక్కడ వాడిన పెస్టిసైడ్స్ వల్ల ఏదో అవుతుందని protected water ఇచ్చి preventive గా చేయాలని అంటున్నారు. అలాగే, అక్కడ డయాలసిస్ సెంటర్లు పెట్టి ఉద్దానానికి ఒక టీమును కూడా నియమించాము. త్వరలోనే దానిపై రిపోర్టు కూడా వస్తుంది. ఆ తరువాత తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము.

గౌరవసభ్యులు డెంగూవ్యాధి గురించి కూడా చెప్పారు. నిజంగానే, డెంగూవ్యాధి రాయలసీమ ప్రాంతంలో ఎక్కువగా వస్తోంది. కేరళ, కర్నాటక, తమిళనాడు, రాయలసీమ ఒక జోన్ అని చెప్పాలి. ఈ సంవత్సరం రాయలసీమలో లోయస్ట్ వచ్చింది.

డాక్టర్ల రిక్రూట్‌మెంట్ విషయంలో నేడు 500 మంది డాక్టర్లను తీసుకోవడం జరిగింది. డైరక్టరు, వైద్యవిద్యలో గత 10 సంవత్సరాల నుంచి ప్రమోషన్లు లేవు. ప్రమోషన్లు ఇచ్చాము, రిక్రూట్‌మెంట్ చేశాము. MCI గైడ్‌లైన్ల ప్రకారం 5 శాతం కంటే తక్కువ మంది ఉన్నారు. కమలనాథన్ కమిటీ ద్వారా 120 లేదా 130 మంది డాక్టర్లు వస్తే, 2 శాతం కంటే తక్కువకు వస్తుంది. వైద్యవిధాన పరిషత్‌లో రెండు దశల్లో ఇదివరకే తీసుకున్నాము. మూడవ దశలో 205 మంది డాక్టర్లకు అప్రూవల్ వచ్చింది. వారిని కూడా త్వరలోనే తీసుకుంటాము. ఇవి కాకుండా డైరక్టర్ ఆఫ్ హెల్త్ శాఖలో 472 మందిని, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌లో 29 మంది అంటే మొత్తం 501 డాక్టర్ల పోస్టులకు జిల్లాల్లో రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. కేవలం వారి చివరి సంవత్సరం మార్కులు, ఎన్ని సంవత్సరాల అనుభవం ఉంటే అన్ని సంవత్సరాలు గరిష్టంగా 10 సంవత్సరాలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఫాలో అవుతూ లిస్టును ఆన్‌లైన్‌లో పెడతాము.

అదేవిధంగా, 1000 మంది నర్సు పోస్టుల భర్తీ ప్రక్రియను కూడా చేస్తాము. చాలామంది మాకు నర్సు పోస్టు అని అడిగితే, నా కూతురు, నా చెల్లెలు అయినా నేను ఇవ్వలేను అని నేను వారికి చెబుతున్నాను. ఆ విధంగా భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేస్తున్నాము. ఎక్కడ చిన్న తేడా వచ్చినా నా దృష్టికి తీసుకురండి. అటువంటి తేడా జరగడానికి వీలులేదు. ఒకవేళ జరిగినట్లయితే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. దాదాపు 1400 మంది డాక్టర్లను తీసుకోవడం జరిగింది. కొత్తగా వచ్చిన 205 పోస్టులు, ముఖ్యమంత్రిగారు మొన్ననే కొత్తగా మంజూరు చేసినవి 300

పోస్టులతో కలిపి మొత్తం 1900 డాక్టర్ల పోస్టులను తీసుకుంటున్నాము. డాక్టర్ల కొరత మాకు ఎందుకు వస్తుందంటే, మన రాష్ట్రంలో ప్రభుత్వ సర్వీసులో డాక్టర్లు జాయిన్ అవ్వడానికి కారణం, గవర్నమెంటు డాక్టర్లకు పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులో జాయిన్ అవ్వడం కోసం కోటాను పెట్టాము. అందుకని జాయిన్ అయ్యి, ఆ తర్వాత చాలామంది వారి track record కోసం, వారు వెళ్లిపోతున్నారు. అందుచేత, ఖాళీలు ఏర్పడుతున్నాయి. ప్రతి సంవత్సరం మార్చుకోవలసి వస్తోంది. 273 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను పెట్టాము. చాలా మంచి రిపోర్టు అన్నిచోట్ల నుంచి వస్తోంది. ప్రక్క రాష్ట్రాలవారు కూడా అక్కడ దించమని అడుగుతున్నారు. అలాగే, institutional deliveries ప్రయివేటు మరియు ప్రభుత్వం కలిపి నేడు మన రాష్ట్రంలో 96 శాతానికి వచ్చింది. ప్రయివేటు ఆసుపత్రుల్లో 54 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వాటిని ఇంప్రూవ్ చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము.

మ. 1.20

DR. KAMINENI SRINIVAS : Today, the dialysis is the biggest issue in our State. చాలామంది డయాలసిస్ పెట్టచ్చుకదండీ అన్నారు. గుండెకు సంబంధించిన ఆపరేషన్ అయితే ఒక లక్ష రూపాయలతో అయిపోతుంది. అలాగే ఒక కన్ను ఆపరేషన్ అయినా తక్కువలో అయిపోతుంది. కానీ, డయాలసిస్ గురించి ఆరు లక్షల రూపాయలు పెట్టి ఒక మిషన్ కొంటే అది ఒక ఏడెనిమిది మంది పేషెంట్లకు మాత్రమే ఉపయోగపడుతుంది. వీళ్ళకి వారానికి రెండు, మూడుసార్లు డయాలసిస్ చెయ్యాల్సి ఉంటుంది. అంటే వారానికి మొత్తం 18, 20 సార్లు ఆ మెషిన్ ద్వారా డయాలసిస్ చెయ్యగలం. అదికూడా సమస్యకాదు. ఫరవాలేదు పెట్టచ్చు. ఇవాళ ఎక్కువగా డయాలసిస్ చేయడానికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌లోని రూ.500 కోట్లతో కలిపి మా ఎన్.టి.ఆర్ వైద్యసేవలో దాదాపు రూ.900కోట్లు ఖర్చయ్యింది. కారణమేమంటే ప్రతీ పేషంట్ ప్రతివారం వచ్చినప్పుడు మేము డయాలసిస్ చేసినప్పుడు వాళ్ళకిచ్చింది రూ.1250 అవుతుంది. కిడ్నీ మార్పిడి సెంటర్లులేవు. ఉన్నవాటికి నిబంధనలు కూడా కఠినంగా రూపొందించాము. ప్రతి కిడ్నీ డయాలసిస్ పేషెంట్ బ్రతికున్నంతకాలం సంవత్సరానికి 120 సార్లు డయాలసిస్ చెయ్యాలి. లక్షా యాభైవేల రూపాయలు వాళ్ళకి మనం పే చేస్తుండాలి. కానీ కేంద్ర ప్రభుత్వం కొత్తగా నిర్ణయం తీసుకోవడంవల్ల ప్రతి 100 పడకల ఆసుపత్రిలో 10 డయాలసిస్ యూనిట్లు మనకు మంజూరుచేశారు.

ఐసియు ప్రైవేటైజ్ చేసే ప్రసక్తి లేదు. మనం చేయగలిగిన సర్వీసులన్నీ ప్రభుత్వమే చేస్తుంది. పేదవాళ్ళకి మంచి వైద్యమందడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నాం.

ఒక్క పే స్ట్రక్చర్ గురించి ఇందాక చెప్పాను. పెద్దలు గేయానంద్‌గారు చిత్తూరు ఆసుపత్రిని అపోలో వాళ్ళకి ఇస్తున్నామన్నారు. దానిగురించి చెప్తాను. 60 సంవత్సరాల క్రితం రంగరాయ మెడికల్ కాలేజీని కాకినాడలో నెలకొల్పినప్పుడు, 20 సంవత్సరాలు ప్రైవేటు కాలేజీగా ఉండేది. ఆ తరువాత దానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఎఫిలియేషన్ ఇచ్చారు. ఓన్లీ క్లినికల్ అటాచ్‌మెంట్ అంటారు. అక్కడ చదువుకునే విద్యార్థులు ఇక్కడ పేషెంట్లకు సంబంధించి నేర్చుకుంటారు. It is a clinical attachment and it was there. ప్రభుత్వం ఒక మెడికల్ కాలేజీ పెట్టాలంటే రూ.300 కోట్లవుతుంది. అయితే వాళ్ళెందుకు పెడ్తున్నారు, వాళ్ళకేంటి లాభం, మనకేంటి లాభమనేది చెప్తాను. ఒక మెడికల్ కాలేజీకి అనుమతినిస్తే మనకు 75మందికి ఉచితంగా మెడికల్ సీట్లు

వస్తాయి. మొత్తం 150 మందిలో 15 మంది సీట్లు ఆ యాజమాన్యానికి ఉంటుంది. ఇంతమంది చదువుకోవడానికి అవకాశమొస్తుంది. అయితే ఒక ప్రాంతంలో మెడికల్ కాలేజీ పెట్టడానికి ఎం.సి.ఏ నిబంధనల ప్రకారం కొత్త ఫ్యాకల్టీని పెట్టడంతోపాటు కొత్తగా ఎక్విప్‌మెంట్ కొనాలి. అంతేగాకుండా అక్కడ గ్యాలరీలు కట్టాలి. ప్రభుత్వం ఇప్పుడిచ్చే పే స్ట్రక్చర్‌కు ఒక్కరూపాయికూడా ఎక్కువివ్వడంకానీ, ఖర్చుపెట్టడంకానీ ఉండదు. ఆ కాలేజీవాళ్ళే ఖర్చు పెడ్తారు. వాళ్ళు ఖర్చుపెట్టినా మన ఆసుపత్రిలో వాళ్ళు ఒక్క రూపాయి కూడా వసూలు చెయ్యడానికి వీలులేదు. ఆసుపత్రి నిర్వహణలో ప్రైవేటువాళ్ళు ఒకళ్ళే ఉంటే మనవాళ్ళు నలుగురుంటారు. ఇక వాళ్ళకి కలిగే లాభాన్నిగురించి పరిశీలిస్తే, ఈ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మనకున్న స్ట్రెంగ్త్ ఏంటంటే ఊరిమధ్యలో ఆసుపత్రి ఉంటుంది. చిత్తూరు ఆసుపత్రి 27 ఎకరాలుంది. ఏ ప్రభుత్వ ఆసుపత్రిని చూసినా 20, 30 ఎకరాలకు తక్కువ లేకుండా, ఊరి మధ్యలో ఉంటుంది.

ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిని కొంతమంది చులకనగా చూస్తున్నారు. అయితే ఈ రాష్ట్రంలో ప్రతీనెలా 40 నుంచి 45 లక్షలమంది ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారు. ఒక్క ఎస్.ఆర్.ఐ ఆసుపత్రిలో తప్ప ఇంక ఎక్కడా ప్రైవేటు ఆసుపత్రులలో ఓ.పి ఉండడంలేదు. వాళ్ళు బస్సులు పంపి, జనాలను తెప్పించుకుని భోజనాలు పెడితే తప్ప ఓ.పి ఉండడంలేదు. అపోలో ఆసుపత్రివాళ్ళకి ఈ చిత్తూరు ఆసుపత్రి తీసుకున్నందువల్ల మూడు లాభాలున్నాయి. మొదటిది ఓ.పి ఉంటుంది. రెండవది వాళ్ళ పెట్టుబడి తక్కువ ఉంటుంది. మూడవది ప్రత్యేకంగా ఆసుపత్రి నిర్మాణం చేయనక్కరలేదు. మన విద్యార్థులు వచ్చి ఇక్కడ నేర్చుకుంటారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం అపోలోతో ఒక యం.ఓ.యు చేసుకున్నాం.

పూర్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇప్పుడు ఎన్.టి.ఆర్ వైద్య సేవ ఎందుకు విజయవంత మయ్యిందనేది ఆలోచించాలి. అపోలో వాళ్ళ వైద్యం మనకు కావాలి. అయితే దానికవసరమైన మార్గదర్శకాలను ప్రభుత్వమే చేస్తుంది. గేయానంద్‌గారు చెప్పినట్లు అనంతపూర్‌లో ఎటువంటి పరిస్థితిలోనూ ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదు. ఇటీవల కేంద్ర మంత్రిగారిని కలిసివచ్చాం. త్వరలోనే రూ.150 కోట్లతో పి.యం.ఎస్.ఎస్.వై కింద అనంతపూర్‌లో కొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వస్తోందని వారు చెప్పారు.

అండర్ గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్ తమ సర్వీసులను గ్రామీణ ప్రాంతాల్లో చేయాల్సి ఉంది. అయితే మనం ప్రభుత్వ సొమ్ముతో చదివించాం. వాళ్ళు గ్రామీణ ప్రాంతాలలో ఎందుకు సర్వీసు చేయరని అంటారు. అండర్ గ్రాడ్యుయేట్స్ విషయంలో కొంత సమస్య ఉంది. వాళ్ళు అప్పుడే పాసై ఉంటారు. వాళ్ళు గ్రామీణ ప్రాంతంలో సర్వీసు చేయాలంటే కొంత ఇబ్బంది ఉంది. దాదాపు ప్రతీ సంవత్సరం మనకు 4000 మంది వైద్య విద్యార్థులు చదువుపూర్తిచేసుకుని బయటికి వస్తారు. వీళ్ళకి పోస్టుంగులు వేస్తాం. ఒక ఏడాది చేయాలంటాం. వాళ్ళ సర్వీసెస్ సరిగా అందకపోవడం వల్ల వాళ్ళ కెరీర్ పాడవుతోంది. దానికిబదులుగా అండర్ గ్రాడ్యుయేట్స్‌ను మనం రెగ్యులర్‌గానే అపాయింట్‌మెంట్ చేసుకోవచ్చు. అందుకనే దానిమీద ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. త్వరలోనే ముఖ్యమంత్రిగారితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం పోస్టు గ్రాడ్యుయేట్స్‌ను మాత్రం గ్రామీణ ప్రాంతంలో సీనియర్ రెసిడెంట్స్‌గా ఒక సంవత్సరం తప్పనిసరిగా సర్వీసు చేయిస్తున్నాం.

అనంతపూర్ హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలగురించి అడిగారు. నేను మంత్రి అయిన మొదటినెలలో అనంతపూర్‌కు వెళ్ళాను. చాలా సిన్సియర్ పర్సన్ అయిన, పదవీవిరమణ చేసిన రామసుబ్బయ్యగారు అనే అతను ఉన్నారు. వారు చాలా మంచి వ్యక్తి. ఆయనను అక్కడి ఆసుపత్రుల కమిటీ ఛైర్మన్‌గా పెట్టాము.

తెలంగాణ అధికారులు తమిళనాడుకు వెళ్ళి పరిశీలించారని గౌరవ సభ్యులు అన్నారు. నేను మంత్రి అయిన మూడోనెలలోనే తమిళనాడు వెళ్ళి అక్కడ డిపార్టుమెంట్స్‌తో రెండు రోజులలపాటు సమావేశమయ్యాను. వాళ్ళ పద్ధతి నాకు నచ్చి మా ముఖ్యకార్యదర్శిగారికి చెప్తే వారు కూడా నాలుగైదు నెలల క్రితం వెళ్ళి చూశారు. తమిళనాడు సర్వీసెస్ ఎలా ఉన్నాయో చూశాం. అక్కడి ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం విషయంలో చాలా బాగుంది. అయితే మనలాగా వారు పల్లెటూళ్ళకు వెళ్ళకుండా కేవలం మండల స్థాయి వరకే వెళ్ళారు. ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని సర్వీసులు పెట్టినా గైనిక్‌కు సంబంధించి కేవలం జిల్లా ఆసుపత్రులలో మాత్రమే పెట్టారు. అందులోని మంచిని తప్పకుండా తీసుకుందాం.

104 సర్వీస్ గురించి గౌరవ సభ్యులు చెప్పారు. సత్యం రామలింగరాజుగారి తర్వాత దాని నిర్వహణ సరిగాలేదు. రోజు వెళ్ళాలి కానీ అందులో డాక్టర్ ఉండరు. ఏం జరుగుతోందో కూడా తెలియదు. దానిని ఎన్.టి.ఆర్ సంచార వైద్యంగా మార్చాలనుకున్నాం. తదనుగుణంగా ఆ వాహనాలన్నింటినీ బాగుచేసి, వాహనాలతోపాటు ఒక వైద్యుడు, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్‌తోకలిపి ప్రతీ రోజా పల్లెటూళ్ళకి వెళ్ళేవిధంగా చేయడంతోపాటు, వాటిని పర్యవేక్షించడానికి జి.పి.యస్ పద్ధతిని పెడ్తున్నాం. అందులో మందులు ఉచితంగా ఇస్తాం. ఏదైనా ఒక గ్రామం తీసుకుంటే నెలకు రెండుసార్లు తప్పనిసరిగా ఆ గ్రామానికి వెళ్ళాల్సి ఉండేలా చేస్తున్నాం.

ఎఫెక్టివ్ అడ్మినిస్ట్రేటర్ కోసం మేము కాల్‌ఫర్ చేస్తే 250 మంది వరకూ రాగా, అందులో అర్హులైనవారు 13 మంది మాత్రమే వచ్చారు. అందుకని మళ్ళీ కాల్‌ఫర్ చేస్తే అందులో నలుగురు ఎంపికయ్యారు. మళ్ళీ కాల్‌ఫర్ చేసి ఒక ఏడాది అనుభవాన్ని కూడా తగ్గించి నాలుగేళ్ళ అనుభవముంటే చాలని పెట్టాం. ఆసుపత్రులలో ఆ ప్రక్రియ జరుగుతోంది. అలాగే నేషనల్ హెల్త్ మిషన్ కింద మనకు వచ్చే ఫండ్స్‌కు సంబంధించి డి.యం.హెచ్.ఓలందరికీ పారదర్శకంగా ఉండేవిధంగా తీసుకువచ్చాం.

రిమ్స్ ఆసుపత్రి మొదలుపెట్టి కొన్ని చోట్ల ఆరు సంవత్సరాలుకాగా, కొన్నిచోట్ల ఏడు, ఎనిమిది సంవత్సరాలైంది. ఇప్పటికీ ఆ ఆసుపత్రులలో శాశ్వతమైన సూపరింటెండెంట్‌కానీ, ప్రిన్సిపాల్‌కానీ, రిజిస్ట్రార్‌ను కానీ వెయ్యలేదు. కడపలో దాదాపు 200 ఎకరాల్లో ఏ ప్రైవేటు ఆసుపత్రికూడా కట్టని విధంగా అంతబాగా కట్టారు. ఒంగోలు, శ్రీకాకుళంలో అంత నాణ్యతగా నిర్మించలేదు. కానీ దానిని వేరే పద్ధతిలో పెట్టడంవల్ల అది సరిగా నిర్వహించడంలేదు. అందుకని దీనిని మెయిన్ స్ట్రీమ్‌లోకి తీసుకురావడానికి మెల్లిగా చర్యలు తీసుకుంటున్నాం.

వైజాగ్ కింగ్‌జార్జి ఆసుపత్రిలో లిఫ్ట్ గురించి అడిగారు. మార్చి నెలాఖరుకు కానీ, ఏప్రిల్ లోపుకానీ దానిని బాగుచెయ్యాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. పూర్వం మెడికల్ కాలేజీ ఫీజు స్ట్రక్చర్‌గురించి కూర్చోబెట్టి మాట్లాడేవారు. మనకు 60 శాతం ఇచ్చి, మిగిలిన 40 శాతం వాళ్ళ

ఇష్టమొచ్చినట్లు చేసేవారు. సుప్రీంకోర్టు 15 శాతం ఫీజు యం.సి.ఐ వాళ్ళ ఇష్టమని పెట్టింది. ఫీజుమీద ఐదు రెట్లంటే కష్టమని ఫీజు స్ట్రక్చర్‌మీద కూర్చోబెట్టి మాట్లాడాం. మరొకసారి ఆ అంశంలోకూడా మళ్ళీ పిలిచి మాట్లాడతాము.

మ. 1.30

అధ్యక్షా, అలాగే పద్మావతి మెడికల్ కాలేజీ సీట్ల గురించి చర్చ వచ్చింది. ఇది దేశంలోని మొదటి నాలుగు మహిళా కళాశాలల్లో ఒకటి. ఇలాంటివి నాలుగు చోట్లే ఉన్నాయి. ఇంక ఎక్కడా లేవు. రాష్ట్ర విభజన జరిగి, నేను ఆరోగ్య, వైద్య శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రమంతా ఉపయోగపడుతుంది కదా అని పెట్టాము. రెండేళ్లు గడిచిన తరువాత హైకోర్టు, సుప్రీంకోర్టు అలా కాదంది. అందువల్ల, ఈ ఏడాది నుండి రాయలసీమకి ప్రొవిజన్‌పెట్టి సీట్లు భర్తీ చేస్తున్నాము. కోర్టు డెసిషనే కాదు, లా ఆ రకంగా ఇంటర్‌ప్రెట్ చేస్తున్నప్పుడు, నేను అనుకున్నదేమంటే ఆడపిల్లలు కాబట్టి రాష్ట్రమంతా కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ పెట్టి తీసుకుందామనుకున్నాము. ఇప్పుడు ఆ పద్ధతి మార్చుకుని చేస్తున్నాము.

అలాగే సభ్యులు శ్రీ గొనివారి శ్రీనివాసులు గుంటూరు ప్రభుత్వాసుపత్రి విషయం గురించి కూడా మాట్లాడారు. నేను దాదాపు పదమూడు జిల్లాలలోని డాక్టర్లందరినీ కలిశాను. ప్రతిజిల్లాలోను మీటింగు పెట్టి, ప్రభుత్వానికి కొన్ని ఇబ్బందులు ఉన్నా, డాక్టర్లు చేయాల్సిన కొన్ని బేసిక్ థింగ్స్ కూడా చేయడం లేదని వాళ్లకి చెప్పాను. వచ్చిన పేషెంట్లతో డాక్టర్లు, నర్సులు నవ్వుతూ మాట్లాడితే సగం జబ్బు తగ్గిపోతుందని, ఎవరికైనా ఇబ్బందులు ఉండవచ్చు కానీ, ఆ ఇబ్బందులని ప్రజల మీద చూపిస్తే కరెక్టు కాదని వారికి చెప్పాను. అలాగే బయోమెట్రిక్ విధానాన్ని తొలుత కృష్ణాజిల్లాలో పెట్టారు. అది చాలా సక్సెస్ అయింది. ఇప్పుడు అన్ని చోట్ల పెడుతున్నారు. రూరల్‌లో బాగా సక్సెస్ అయింది కానీ, అర్బన్‌లో మాత్రం ఈ బయోమెట్రిక్ విధానంలో వేలిముద్ర వేసేసి వెళ్లిపోతున్నారు. దానికి కొన్ని గైడ్‌లైన్స్ పెట్టి బయోమెట్రిక్ విధానం అమలు చేయడానికి కృషిచేస్తాము.

అలాగే, సభ్యులు శ్రీ డి. జగదీశ్వర రావు బర్డ్స్ హాస్పిటల్ గురించి చెప్పారు. వారు ద్వారకా తిరుమలలో కూడా ఈ విషయంలో బాగా కృషిచేస్తున్నారు. వాళ్ళకి రాష్ట్రంలో బర్డ్స్ ఆసుపత్రి అంత బాగా జరగడానికి గల కారణం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి సంవత్సరం రూ.25 కోట్లు ఇస్తుంది. మోకాలు సర్జరీ బయట చేయించుకుంటే సుమారు రూ.1,50,000ల వరకు ఖర్చు అవుతుంది. దానికి వాడే ప్రాసెస్‌కి దాదాపు రూ.65,000ల వరకు ఖర్చు అవుతుంది. విశాఖపట్నంలో నెలకు రెండు, మూడు సర్జరీలు చేస్తున్నారు. ఇంకా ప్రభుత్వ సంస్థలలో ఎక్కడా కూడా ఇటువంటి ఆపరేషన్లు చేయడం లేదు. గుంటూరులోను, కర్నూలులోను కూడా మొదలు పెడదామనుకుంటున్నాము. గుంటూరులో చేస్తున్నారు కానీ, స్టేట్ సిక్‌నెస్ ఫండ్ నుంచి ఇచ్చి చేద్దామనుకుంటున్నాము. పల్లెటూర్లలో ఈ మోకాలు రీప్లేస్‌మెంట్ చేయించుకుంటే ఫిజియో థెరపీ సంగతి ఎలా ఉన్నా, మనకున్న సోషల్ స్ట్రక్చర్‌లో వాళ్లు వెస్ట్రన్‌కమోడ్ లేకుండా వెళితే ఈ మోకాలు రీప్లేస్‌మెంట్‌లో ఉపయోగం ఉండదు. వారు అలా కూర్చో కూడదు. తప్పనిసరిగా వెస్ట్రన్ కమోడ్ అనేది ఉండాలి. దానికి మనం రెమెడీ కనుక్కోకుండా మోకాలు సర్జరీ చేస్తే చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. తిరుపతిలో కూడా మంచి ఇన్‌స్టిట్యూషన్లు ఉన్నాయి. గతంలో శ్రీ ఎన్.టి.రామారావు గారి హయాంలో నిర్మించిన స్విమ్స్, రుయా, బర్డ్స్, మెటర్నిటీ హాస్పిటల్స్

ప్రజలకు చాలా మంచి సర్వీసులను అందిస్తున్నాయి. రాష్ట్ర విభజన తరువాత సూపర్ స్పెషాలిటీ సర్వీసెస్ ప్రభుత్వంలో అందుతున్నాయంటే స్విమ్స్, రుయా, బర్డ్స్, మెటర్నిటీ హాస్పిటల్స్ ద్వారానే అందుతున్నాయి.

అధ్యక్షా, సభ్యులు శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు గారు చెప్పినట్లు, ఎక్కడైతే ప్రజాప్రతినిధులు వెళ్లి, హాస్పిటల్స్‌ని పరిశీలిస్తారో అక్కడ మంచి ఫలితాలు వస్తున్నాయి. తప్పకుండా అదేవిధంగా అందరూ చేయాలి. పెద్దలు శ్రీ పి.జె. చంద్రశేఖర్ గారు చెప్పినట్లుగా prevention is better than cure. ప్రివెన్షన్ అంటే ఆరోగ్యం, వైద్యం అంటే జబ్బు చేసిన తరువాత చేసేది వైద్యం. నేను ఎవరినీ క్రిటిసైజ్ చేయడం లేదు. నాకు సమకాలికులు, మాజీ ముఖ్యమంత్రి అయిన డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో, మూడు సంవత్సరాలు వైద్య, ఆరోగ్య శాఖకు మంత్రి లేరు. ఆ పోర్ట్‌ఫోలియో అంతా ముఖ్యమంత్రి గారి దగ్గరే ఉంది. అలాంటప్పుడు వైద్య, ఆరోగ్యం విషయంలో ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుంది? తర్వాత రెండేళ్లలో ఒకే డిపార్టుమెంటుకి శ్రీ దానం నాగేందర్ గారు, శ్రీ సత్యనారాయణ గారు, శ్రీమతి గల్లా అరుణ కుమారి గారు అని ముగ్గురు మంత్రులు ఉండేవారు. ఏ మంత్రికి ఏ డిపార్టుమెంటు ఉందో కూడా చాలా మంది శాసనసభ్యులకు తెలిసేది కాదు. తరువాత రాజీవ్ ఆరోగ్యశ్రీ కి చాలా పొలిటికల్ మైలేజ్ వచ్చింది. మనం స్టాటిస్టిక్స్‌కి వెళితే 3 వేల మందిలో నెలకి ఒక్కరికి మాత్రమే సర్జరీ అవుతుంది. ఈ ప్రాసెస్‌లో కొంత నెగ్లెక్ట్ జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సడెన్‌గా 1900 మంది డాక్టర్లను తీసుకున్నారంటే, అప్పుడు డాక్టర్లు లేరనేగా అర్థం. అంటే 1600 మంది డాక్టర్ల షార్టేజ్‌తో ఈ ప్రభుత్వం నడిచింది. అధ్యక్షా, ఇది కేవలం ఈ 13 జిల్లాలలో మాత్రమే. ఇంక ఉమ్మడి రాష్ట్రంలో అయితే ఇంక ఎంత ఉందో చూడాలి. ఇవన్నీ వాస్తవాలు.

అలాగే, గౌరవసభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావుగారు ఇ.ఎస్.ఐ హాస్పిటల్స్ గురించి కూడా చెప్పారు. ఈ ఇ.ఎస్.ఐ హాస్పిటల్స్‌కి వేలకోట్ల రూపాయలు ఆయా డిపార్టుమెంట్ల నుంచి వస్తున్నాయి. ఇ.ఎస్.ఐ కి మా వైద్య, ఆరోగ్య శాఖకు డాక్టర్ల విషయంలోగాని, అడ్మినిస్ట్రేషన్‌లో గాని కామన్ రెస్పాన్సిబులిటీనే తప్ప ఎటువంటి సంబంధం లేదు. గత ఏడాది రూ.5,300 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది రూ.6,100 కోట్లు కేటాయించారు. లెప్రసీ గురించి మాట్లాడారు. మా డిపార్టుమెంటులోనే కొంతమంది ఆ లెప్రసీ హాస్పిటల్స్‌లో పోస్టింగ్‌లు అడుగుతారు. ఎందుకంటే అక్కడ వాళ్లు పని చేయనక్కర లేదు. అంతేకాకుండా లెప్రసీ కూడా బాగా తగ్గింది. మనకు ఈ రోజు ఉన్న స్టాటిస్టిక్స్ ప్రకారం చూస్తే, ప్రతి 20 వేల మందికి .56 % అంటే ఒక్కరు లెప్రసీ రోగి ఉంటున్నారు. అయినా కూడా ఆ డాక్టర్‌ని ఉంచుతాము. అయితే, అడ్మినిస్ట్రేషన్‌లో మార్పులు తీసుకువచ్చి, ఒక డివిజన్‌కి హెడ్‌గా వేద్దామని అంటున్నారు. డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్.ఓ వ్యవస్థ అంత సంతృప్తిగా లేదు. వాళ్లకి స్పెషల్‌గా ఒక వెహికిల్ ఇచ్చాము. వాళ్లు స్పెషలిస్ట్ డాక్టర్లు కాబట్టి, మామూలు ఆసుపత్రులలో ట్రీట్‌మెంట్ చేయకుండా ఉంటున్నారు. ఆ వ్యవస్థలో మార్పు తీసుకువచ్చి, ప్రతి డివిజన్‌కి ఒకరి చొప్పున డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓని వేసి ఆ వ్యవస్థని మార్చి కొంత అకౌంటబులిటీ తీసుకురావాలి. ప్రతి ప్రభుత్వ వాహనానికి జి.పి.ఎస్. వ్యవస్థ ఉండాలి. లేకపోతే ఎవరు ఎక్కడ తిరుగుతున్నారో మనకు అకౌంటబులిటీ ఉండదు. At least the District Collector must know where they are going. ఎయిడ్స్‌ని పరీక్షించే కిట్స్ వచ్చాయి. డెఫినెట్‌గా కొంత ముప్పు తప్పింది. మలేరియా, లెప్రసీ, టిబి వ్యాధులకు నిధులు బడ్జెటులో

పెట్టలేదని అన్నారు. బ్లైండ్‌నెస్ కంట్రోల్ ఫండ్స్ ఎన్.హెచ్.ఎం. (నేషనల్ హెల్త్ మిషన్) ఇస్తోంది. బడ్జెటులో వాళ్లు 60 శాతం ఇస్తే, 40 శాతం మన ప్రభుత్వం తరఫున ఇస్తున్నాం. ఈ లెప్రసీ కిట్స్ ఎలాగో వస్తున్నాయి. ఫైలేరియాసిస్, మలేరియాకి డాక్టర్లు ఉన్నారు. వాళ్లు తక్కువలో ఉపయోగించుకుంటూ, ఎంతవరకు అవసరమో అంత వరకే రాయాలి.

అలాగే శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు బడ్జెటు గురించి మిగతా విషయాల గురించి మాట్లాడారు. మా డిపార్టుమెంటులోనే దాదాపు 120 సిహెచ్‌సిలు డైరెక్టర్, హెల్త్ క్రింద ఉంటే, 73 సిహెచ్‌సిలు వైద్యవిధాన పరిషత్ క్రింద ఉంటాయి. అయితే, ఇప్పుడేం చేశామంటే – మొత్తం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో 30 బెడ్లు మరియు 100 బెడ్లు ఉన్న అన్ని హాస్పిటల్స్‌ను మూడు రకాలుగా తీసుకువచ్చాము. ప్రైమరీ హెల్త్ కేర్ క్రింద 1187 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటినీ కూడా డైరెక్టర్, హెల్త్ పరిధిలోకి, అన్ని ఏరియా హాస్పిటల్స్, మెడికల్ కాలేజి లేకుండా ఉన్న హాస్పిటల్స్ అన్నీ వైద్యవిధాన పరిషత్ క్రిందకి తీసుకువచ్చాము. మెడికల్ కాలేజీలు, స్పెషాలిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అని మూడు రకాలుగా తీసుకు వచ్చి చేశాము. అన్ని సీహెచ్‌సీలలో కొత్తగా వచ్చే గైనకాలజీ, పీడియాట్రీషియన్‌లతో సహా టీములు వేస్తాము.

ట్రైబల్స్‌ని స్పెషల్‌గా చూస్తాము. చాలామంది సభ్యులు ట్రైబల్ ఏరియాలో వైద్యం సరిగా జరగడం లేదని అంటున్నారు. ట్రైబల్స్‌కు దగ్గరలో ఉన్న నాలుగు ఏరియా హాస్పిటల్స్‌లో, పార్వతీపురంలో ఒక నెలకి ఓ.పి. 13000, అలాగే ఐ.పి. 1347 ఉంది, డెలివరీలు 189, ల్యాబ్‌టెస్ట్‌లు 8961 జరిగాయి. పాడేరులో రోజుకి 500 మంది వరకు అక్కడి హాస్పిటల్స్‌కి వస్తున్నారు. నెలకు ఓ.పి.15,000, అలాగే ఐ.పి. సుమారు 1100 ఉంది, డెలివరీలు 77, ల్యాబ్‌టెస్ట్‌లు 5300 జరిగాయి. అలాగే రంపచోడవరంలో ఓ.పి.4900, అలాగే ఐ.పి.811, ల్యాబ్‌టెస్ట్‌లు 5500 మందికి జరిగాయి. ఇక్కడ కొంత తక్కువగా ఉంది కాబట్టి పరిశీలిస్తాను. అరకులో కూడా ఓ.పి.1628 మంది, అలాగే ఐ.పి.780 మంది ఉంది, డెలివరీలు 38, ల్యాబ్‌టెస్ట్‌లు 448 మందికి జరిగాయి. డెలివరీలు మాత్రం తక్కువగా ఉంటున్నాయి, అది ఎందుకనేది చూడాలి. అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు డెఫినెట్‌గా వారికి ప్రయారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

మ. 1.40

అధ్యక్షా, క్రొత్తల్లోనే మనం తీసుకున్న ఇనీషియేషన్స్ కాకుండా, మరికొన్ని ఇనీషియేషన్లు కూడా తీసుకున్నాము. అదేవిధంగా, గర్భిణీ స్త్రీలకు సంబంధించి అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేస్తారు. మొదటగా ప్రైమరీ లెవెల్‌లో వారికి చేయవలసిన టెస్టులు మూడే. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు గర్భిణీ స్త్రీలకు చేయవలసిన టెస్ట్లు ఏమిటంటే, అందులో ఒకటి–బరువు, రెండు–బి.పి., మూడు–రక్తం ఎంత ఉంది అనేది టెస్టు చేయాలి. ఈ మూడు బావుంటే, కొంత సేఫ్. ఆ తరువాత ఆల్ట్రా సౌండ్లు 4 ante-natal check-ups అవ్వాలి. రెండుసార్లు అల్ట్రాసౌండ్ స్కానింగ్ బయట చేయించుకుంటే ఒక్కొక్క దానికి రూ.2,000లు అవుతోంది. అందుకే రాబోయే నెల రోజుల్లో free ultra-sound in all CHCs మొదలుపెడుతున్నాము.

గౌరవ సభ్యులు ఆసుపత్రులలో ఫ్లెక్సీలను పెట్టమన్నారు, నిన్న నేను ఒకచోట చూశాను, అవి ఇంగ్లీషులో ఉన్నాయి, వాటిని తెలుగులో పెట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాము. In all

CHCs blood availabilityతీసుకువస్తాము. All Area Hospitals and District Hospitals లో బ్లడ్ బ్యాంకులను తీసుకోవడానికి ఆల్‌రెడీ వాటికి సంబంధించి ఎంత ఖర్చు అవుతుంది, ఏమిటి అనేది దాదాపు all high delivery pointsలో blood availableగా ఉండేట్లు చేస్తాము. బయోమెట్రిక్ సిస్టంను పెట్టి, వాటి మీద ఇంకా మానీటరింగ్ చేస్తాము.

మరొక గౌరవ సభ్యులు డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసు గురించి కూడా మాట్లాడారు. డాక్టర్లకు మనం non practicing allowance ఇవ్వడం లేదు కాబట్టి, they are allowed to do. మన హాస్పిటల్‌లో టైం అయిపోయిన తరువాత, క్లినిక్‌లో పేషెంట్లను చూడవచ్చు. అంతేకానీ, ఏ ఆసుపత్రికి వెళ్ళి ఇన్‌పేషెంట్లని చూసే ప్రసక్తిలేదు. చూడకూడదు కూడా. ఇలా చూసిన వారికి, దాదాపు 600 మందికి మెమోలు ఇచ్చి దాదాపు 3 ఇంక్రిమెంట్లను కూడా కట్ చేయడం జరిగింది. క్యుములేటివ్‌గా అయితే వారు నష్టపోతారు కావున, మొదటి వార్నింగ్ క్రింద వన్ టైం క్రింద మూడు ఇంక్రిమెంట్లను కట్ చేశాము. ఎవరైనా బయటకు వెళితే ఏం జరుగుతుందనేది ఇప్పుడు అందరికీ తెలిసి వచ్చింది.

ఇందుకు సంబంధించి మొన్నటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు ఎందుకు తీసుకున్నారని గౌరవ సభ్యులు అడగవచ్చు. అసలు డాక్టర్లు ఆసుపత్రులకు వచ్చి రెండు గంటల పాటు చూసినా, టైంకి ఉండడం లేదని కంప్లైంట్లు చేస్తారు. అసలు డాక్టర్లే లేకపోతే సంబంధిత మంత్రిని అంటారు. ఏం మంత్రయ్యా, డాక్టర్లే లేరని అంటారు. అందుకని ముందు డాక్టర్లందరినీ రిక్రూట్ చేసుకున్న తరువాత, ఈ చర్యలు తీసుకోవడం మొదలు పెట్టాము. ఇక ముందు కూడా బాగా గట్టి చర్యలు తీసుకుంటాము.

ఇంతకు ముందు పెద్దలు శ్రీ రాము సూర్యారావు గారు చెప్పారు. అధ్యక్షా, నిజంగానే ఆయన ఒక ఆదర్శవాది. నిజంగా ఆయనకు నేను మనస్ఫూర్తిగా చేతులు ఎత్తి నమస్కారం పెడుతున్నాను. రాజకీయ జీవితంలో ఆ రకంగా ఉండగలిగితే చాలు. ఉన్నదేదో మంచి పేరే. చెడు ఏమీ ఉండదు. ఆయన ఆసుపత్రికి ఇప్పుడే కాదు, ఎప్పుడో తెల్లవారుఝామున నాలుగు గంటలకే వెళ్ళిపోతారు.

మిస్టర్ ఛైర్మన్: ఆయన రిటైర్డ్ ప్రిన్సిపాల్.

డా. కామినేని శ్రీనివాస్: ఆయన ఆస్తి అమ్మేసి పిల్లల్ని ఫ్రీగా చదివించారు. ఆయన దేశంలో ఉన్న పేద పిల్లల్నందర్నీ చదివించారు. ఆయన నిజంగా ఆదర్శ వాది.

మేము సిఎం గారికి కూడా సజెస్ట్ చేశాము. పబ్లిక్ ప్లేసులో ఆయన ఉండే ఆసుపత్రిని కూడా డెవలప్ చేస్తాము. ఆయన ఉండేది కూడా అక్కడే. అధ్యక్షా, ఒక విషయం ఏమిటంటే, ఒకరు గుర్తించడం, ఒకరు గుర్తించకపోవడం ఎవరో అంటారని కూడా కాదు. ప్రజలకు మంచి చేస్తే తప్పకుండా గుర్తిస్తారు. That is proved in his case. అలాగే, సభ్యులు రిసెప్షన్ కౌంటర్ అన్నారు, తప్పనిసరిగా ఆ రిసెప్షన్ కౌంటర్ పెట్టి, ఇక్కడ ఒక కాల్‌సెంటర్ కూడా పెట్టి, అన్ని ఆసుపత్రులకు సంబంధించి ఇక్కడ ఒక మానిటరింగ్ సెల్ పెట్టుకుందాము. Any emergencies we have to deal from there. అలాగే డయాలసిస్ సెంటర్స్‌కు సంబంధించిన దానికి

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిధులు మంజూరు చేస్తోంది. డొనేషన్లు, సిఎస్ఆర్ వీటికి సంబంధించి తప్పనిసరిగా చేసే పని మంచి పని అయ్యి, చేస్తున్న వ్యక్తుల మీద నమ్మకం ఉంటే, మన దేశంలో డోనర్లకు కొదవ లేదు. సూర్యారావు గారూ, తప్పకుండా మీరు కార్యక్రమం మొదలు పెట్టండి, మీ వెనకాల మేము ఉంటామని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాము.

అధ్యక్షా, గౌరవ సభ్యులు షాపింగ్ కాంప్లెక్సుల గురించి చెప్పారు. అందులో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఎక్కడైనా ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లు మొదలు పెడితే, అందులో రుయా ఆసుపత్రిని గమనించినట్లయితే, ఆ ఆసుపత్రిలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ పెట్టారు. అక్కడ హైజీన్ లేకుండా అక్కడే టీలు, అక్కడే అన్నీ చేస్తున్నారు. కావలిలో కూడా ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్నాయి. ఆ సిస్టం రెండు చోట్లా ఫెయిల్ అయిపోయింది. ప్రభుత్వానికి ఆదాయం రాకుండా అదొక తలనొప్పి అయ్యింది. ఆ ఆదాయం వచ్చి, ప్రభుత్వానికి నష్టం రాకుండా ఉంటే, మనకున్న ఫెసిలిటీస్‌ను వాడుకోవచ్చు. అది ఒక శాటిస్‌ఫాక్షన్‌గా ఉంటుంది. దీనికి సంబంధించి కూడా అందరం కలసి డిస్కస్ చేసుకుని, సరైన నిర్ణయాలు తీసుకుందాం.

అదేవిధంగా, గతంలో ఆనరరీ యూనిట్లు అనేవి ఉండేవి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రిటైర్డ్ అయిన డాక్టర్లని అక్కడ ఆనరరీ యూనిట్లలో పని చేయడానికి మేము తప్పకుండా ప్రభుత్వంలో సరైన విధానాలను కూడా రూపొందిస్తున్నాము. అలాగే, రోటరీ, లైన్స్‌క్లబ్ మొదలైన సంస్థలు అడాప్టేషన్. They are known for their service. Especially in eye-care, they are doing extraordinary service. ఈ ఎన్‌జీవోలు చేసే ఐ కేర్ లైన్స్‌క్లబ్, రోటరీ క్లబ్, ఎల్.వి.ప్రసాద్ మొదలైనవి చేసేటప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలో తక్కువ పని ఉంది ఆప్తాల్మాలజిస్టులకే. ఇప్పుడు మనం కూడా వీటిని చేయాలన్న ఉద్దేశంతో అన్ని చోట్లా కూడా విజన్ సెంటర్లని పెట్టాము.

అన్ని సిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రులలో దాదాపు 223 విజన్ సెంటర్లను పెట్టి, అక్కడ పిఎంఓలను పెట్టి కంటి వైద్యం చేద్దామని అనుకున్నాము. అక్కడ దాదాపు 145 సెంటర్లను పెడుతున్నాము. ప్రతి నియోజక వర్గానికి ఒకటి ఉండాలనే ఉద్దేశంతో, అర్బన్ కాన్‌స్టిట్యుయెన్సీలో ఆల్‌రెడీ ఏరియా ఆసుపత్రులలో ఆప్తమాలజీ ఉంది కాబట్టి, రూరల్‌లో ఉన్నవి దాదాపు 140 నియోజక వర్గాలు. అక్కడ కూడా విజన్ సెంటర్లను పెడతాము. అలాగే, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రోటరీక్లబ్ వారిని అడాప్షన్‌కు తీసుకోమని కూడా అడుగుదాము.

గౌరవ సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు చెప్పినట్లుగా we are also trying to work in co-ordination with Panchayat Raj and other Departments. త్రాగునీరు, స్వచ్ఛ భారత్ లాంటివి లేకపోతే, మేము చేసేదానికి ఎంత చేసినా కూడా ప్రివెన్షన్ రాదు. అలాగే, డాక్టర్లలో అకౌంటబులిటీ తీసుకువస్తాము. అలాగే, ఆ డాక్టర్లందరినీ కూడా మోటివేట్ చేద్దాము.

అధ్యక్షా, నాకు ఒక ఇన్సిడెంట్ ఈ రోజుకీ అనిపిస్తోంది. నాకు తిరుపతి దేవస్థానంలో కొండపైన చాలామంది చాలా ముఖ్యమైన వారు మా కుటుంబ సభ్యులకు, మా తోడబుట్టిన వారితోను, మిగిలిన వారితో కూడా ఉద్యోగం కావాలని రికమెండ్ చేయిస్తున్నారు. వీళ్ళందరూ ఎందుకు చేస్తున్నారని ఆలోచిస్తే, అక్కడ జరిగేవి చూస్తుంటే నాకే బాధనిపించింది. అప్పుడు నేను

ఒక నిర్ణయం తీసుకున్నాను. తిరుపతి దేవస్థానం పైన ఉద్యోగం కావాలని అడిగే వారందరికీ నేను ఉద్యోగం ఇవ్వనని చెప్పేశాను. నన్ను ఉద్యోగం అడిగితే నేను ఇవ్వనని ఖచ్చితంగా చెప్పాను. క్రొత్త వాళ్ళు ఎవరైనా ఉద్యోగం కావాలని నన్ను అడిగితే, నేను ఇంటిలిజెన్సు వారితో ఎంక్వైరీ చేయించి అడిగితే, దివి తాలూకాలో 'శర్మిష్ఠ' అనే అమ్మాయి బాగా పనిచేస్తుందని చెప్పారు. ఆ అమ్మాయి నెంబరును నేను అడిగి తీసుకుని ఫోన్ చేసి, నువ్వు ఉద్యోగం చేస్తావా అమ్మా అని అడిగితే, అంతకన్నా మహద్భాగ్యం ఏం ఉంటుంది సార్ అంటే, ఆ అమ్మాయికి ఆ ఉద్యోగం ఇచ్చేశాను. ఆ అమ్మాయి నాకు మెసేజ్ పంపించింది. “Sir, first time in my life, I got posting without money.” ఆ విధంగానే నేను పనిచేస్తాను.” అని మెసేజ్ పెట్టింది. That is the satisfaction I have.

అలాగే, గౌరవ సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు non performing assets అన్నారు. దానికోసమే ఈ రోజున మనకు ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్స్ అని దాదాపు రూ.480కోట్ల ఎక్విప్‌మెంట్ ఉంది. ఈ రోజున ఈ పాలసీ ప్రకారం ప్రతి ఆసుపత్రికి ఎక్విప్‌మెంట్ ఇచ్చేవారు. అలా కాకుండా ఏది ఎప్పుడు కావాలన్నా, ప్రతి దానికీ టెండర్లు కాకుండా, ఒక రెగ్యులర్ ప్రాసెస్‌ని మా వాళ్ళు చేశారు. ఇందులో దాదాపు 28 శాతం ఎక్విప్‌మెంట్ పనిచేయడం లేదు. అంటే రూ.150కోట్ల ఎక్విప్‌మెంట్లు పనిచేయడం లేదు. అందుకని వాటి రూములు కూడా అలాగే ఉంటున్నాయి. అందుకని మేము ఒక ఎక్విప్‌మెంట్ పాలసీని తీసుకువచ్చి, దానికి టెండర్లను పిలిచి, ప్రతి టెండరు National wide 'ఇ' టెండర్లు పిలిచి వాటి ద్వారా ఎక్విప్‌మెంటు పెట్టాము. అందువలన వచ్చిన ఉపయోగం ఏమిటంటే, దాదాపు లీస్ట్ 7.2 శాతంలో, ఆ వాల్యూలో ప్రతి సంవత్సరం వాటికి మెయింటెనెన్స్ చేస్తే, any equipment more than one year పని చేయకుండా ఉండడానికి వీలు లేదు. అసలు ఆ ఎక్విప్‌మెంటు పనికి రాదని చెపితే, దానిని ఆ ఎక్విప్‌మెంటుని లీజు ద్వారానైనా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము. కొన్ని స్పెషల్ ఎక్విప్‌మెంట్లు పనిచేయకపోతే, within12 hours లోపల క్రొత్త మిషన్ పెట్టి, పాత మిషన్‌ని రిపేరు చేసి, తీసుకురావాలని చెప్పాము. ఈ రోజున ఆ ఎక్విప్‌మెంట్‌కి సంబంధించి non performing assets అనే ప్రసక్తే ఉండకూడదు. వాటిని చేయాలి. This department needs surgery అని చెప్పారు. Definitely, I feel he is correct. Department needs surgery.

అధ్యక్షా, అందుకనే నేను, నాతోపాటు పనిచేసే అధికారులు they are capable of doing that surgery. తప్పనిసరిగా చేయగలరనే నమ్మకం నాకుంది. అలాగే, నేను ఒక్కడిని కూర్చుని నేను అనుకున్నదే కరక్టు కాదు. నాకు ఎటువంటి భేషజాలు లేవు. నేను చేసేది తప్పు అయితే, దానిని నేను వెనక్కి తీసుకోవడానికి ఇది తప్పు అని చెప్పి వెనక్కి తీసుకుంటాను. అందుకనే మనందరం కలసి కూర్చుందామని అన్నాను. గతంలో ఒక సమావేశం పెడితే, నలుగురో, ఐదుగురో వచ్చారు. కేవలం ఆ మాట్లాడే వారు తప్ప, మిగిలిన వాళ్ళు ఎవరూ రాలేదు. అందుకనే, ఈ రోజున ఇక్కడే పెట్టుకుందామని అన్నాను. అంటే, ఇక్కడ సంఘంలో పెద్దవారు, అనుభవజ్ఞులు అందరూ మన సభలో ఉన్నారు. వీరియొక్క ఇన్‌పుట్స్ తీసుకుంటే, నాకు ఎంతో ఉపయోగపడుతుంది. అధ్యక్షా, వారు ఇచ్చే సూచనలు, సలహాలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుని, మేము చేయగలిగినవి, చేయలేనివి ఏమిటో కూడా వారికి చెపుతాము. వారితో అన్ని విషయాలను కూలంకషంగా చర్చిస్తాము. తప్పకుండా, మనం ఒక కన్‌స్ట్రక్టివ్‌గా ఇది చేయగలము, వీటి ద్వారా చేస్తామని, వీటిలో ఈ సమస్యలు ఉన్నాయని అందరితో మాట్లాడతాను.

గౌరవ సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి గారు డాక్టర్లను దేవుడితో పోల్చారు. నిజంగా ప్రజలు దేవుడితో పోలుస్తారు అధ్యక్షా. ఒక్క డాక్టరుకే రెండు చేతులతో దణ్ణం పెడతారు. ఎందుకంటే, భగవంతుడు ప్రాణమిస్తే, వీళ్ళు ఆ ప్రాణాన్ని సుఖంగా ఉంచుతారు. కానీ, ఈ రోజున ఆవిడ చెప్పినట్లుగానే అది decline అవుతోంది. తప్పకుండా మేము దానిని చేసి చూపించాలి. పిహెచ్‌సిలకు సంబంధించిన అంశం కూడా క్యాబినెట్‌లో ఉంది. త్వరలోనే దానిని కూడా ఇచ్చేస్తారు. ప్రైవేటు ఆసుపత్రుల మీద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ప్రభుత్వానికి ఉన్నటువంటిది ఏమిటంటే, ప్రైవేటు ఆసుపత్రులు ఎంతైతే ఫీజులు బోర్డులో పెట్టారో, అంతే వసూలు చేస్తున్నాయా, లేక అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్నాయా అనేది చూస్తుంది తప్ప, వాటి మీద ఎటువంటి అజమాయిషీ లేదు. త్వరలోనే దానికి సంబంధించి అందరం కూర్చుని ఏం చేయాలో ఆలోచిద్దాము. ఎందుకంటే, మా దగ్గర ఇంత ఓ.పి. ఎందుకు వస్తోందో ఒకసారి అందరూ ఆలోచించాలి. ఈరోజున వాటిని బాగుచేస్తే, ఇంకా ఎక్కువ మంది వస్తారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే, ప్రజలు భరించలేరు. ఇది ఫిజికల్ ట్రామా కాదు, ఫైనాన్షియల్ ట్రామా. అందుకని వాటిని ఏ రకంగా చేయాలో ఒకసారి చూడాలి. అందుకని ఈ రోజున మనకు ఉన్నదల్లా ఆ display of prices తప్ప ఏమీ లేదు. మిగిలిన వాటిని కూడా త్వరలోనే పరిశీలిద్దాము.

మరొక అంశం ఏమిటంటే, ఆసుపత్రుల క్వార్టర్సు గురించి కూడా మాట్లాడారు. మన రాష్ట్రంలో ఉన్నవనీ ఆల్‌మోస్ట్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు. కానీ, ఎక్కడా డాక్టర్లు ఉండడం లేదు. అక్కడ పాములు, చెట్లు, పుట్టలు ఎక్కువగా ఉంటున్నాయి. వాటిల్లో కూడా quality of construction మొదలైనవి ఉన్నాయి. దానికి సంబంధించి కూడా ఒక నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే, మనం ఆ డాక్టర్లని అక్కడ ఉండమని చెప్పి వాటిని ఆ డాక్టర్లకి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

అలాగే, కేన్సర్‌కి సంబంధించిన అంశాలపైన కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. త్వరలోనే మొత్తం అన్ని గ్రామాలలోను బ్రెస్టు, సర్వైకల్ కేన్సర్ మీద ఫోకస్ పెడతాము. అందుకు రఘురామ్ అనే డాక్టర్ ముందుకు వచ్చాడు. అతను ఆ వైద్యంలో చాలా బాగా పనిచేస్తున్నాడు. అతనిని కూడా కలుపుకుని, అన్ని గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు సంబంధించి ఎక్కువ ఫోకస్ చేసి, తప్పకుండా వాటికి సంబంధించిన అన్ని చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే, మరొక విషయం ఏమిటంటే, మలేరియాకు సంబంధించి కూడా సభ్యులు మాట్లాడారు. వాటికి సంబంధించి కూడా అన్ని ప్రాంతాలలో తగిన చర్యలు తీసుకుంటాము. అలాగే, ఫ్రీ అల్ట్రా సౌండ్ స్కానింగ్, పార్వతీపురంలో ఎక్స్-రే మిషన్ పనిచేయలేదని అన్నారు. అది ఈ ఎక్విప్‌మెంట్ మెయింటినెన్స్‌లో వచ్చేస్తుంది. ఇక హార్ట్‌కి సంబంధించి చూస్తే, అది మేజర్ ఆసుపత్రులలో వచ్చేస్తుంది. దాని గురించి కూడా చెపుతాము.

మ.1.50

ఇప్పుడు ఐదు ఇనిషియేషన్స్ మనం తీసుకున్నాము. ఆ ఐదింట్లో అదీ ఉంది, ఎన్టీఆర్ వైద్యసేవల్లో కొత్తగా ఒకటి తీసుకోబోతున్నాము. ఇప్పుడు డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో స్పెషల్ వార్డులు ఉండాలన్నారు. తప్పకుండా మేడమ్. నర్సింగ్ కాలేజీలు, జిల్లా ఆసుపత్రులన్నింటినీ మనం నేషనల్ హెల్త్ మిషన్

క్రిందకి తెస్తున్నాము. 35 ఏళ్లు దాటిన మహిళలందరికీ ఫ్రీగా మాస్టర్ హెల్త్ చెకప్ చేయించాలని డెసిషన్ తీసుకున్నారు. అలాగే, కేన్సర్ ఇన్సిడెంట్లు పెరుగుతున్నాయి కాబట్టి, దాని మీద కూడా కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటుంది.

కంటి ఆసుపత్రుల్లో బెడ్ స్ట్రెంగ్త్ గురించి కూడా చెప్పారు. దాంట్లో కొంత ఇబ్బంది ఉంది. ఇబ్బడిముబ్బడిగా మనం ఆసుపత్రులకు పర్మిషన్లు ఇవ్వడం జరిగింది. చాలా మంది డెంటల్, కంటి ఆసుపత్రుల వాళ్లు మా హాస్పిటల్‌ని ఎంప్యానల్ చేయమని అడుగుతున్నారు. ఎందుకు ఇంతమంది వస్తున్నారని నేను ఎంక్వైరీ చేస్తే, కొద్దినెలల్లోనే దాదాపు రూ.40 కోట్ల పైచిలుకు పంటికి, రూ.30 కోట్ల పైచిలుకు కంటికి సంబంధించిన ఖర్చు వచ్చింది. మొత్తం బడ్జెట్ రూ.220 కోట్లు అయితే, ఇప్పుడు దాన్ని రూ.400 కోట్లు చేశాము. రూ.220 కోట్లలో రూ.70 కోట్లు పంటికి, కంటికి ఖర్చయితే మిగతావన్నీ ఎందులో చేయాలి? అందువల్ల కొన్ని చికిత్సలు తీసేశాము. ఇప్పుడు ఎంప్లాయీస్‌తో చర్చలకు కూర్చున్నాము. ఎందుకంటే కాస్మొటిక్ పర్పస్ అని పెట్టారు. అది కరెక్టు కాదు. ప్రభుత్వం కాస్మొటిక్ పర్పస్ అని చేయలేదు. ఎంప్లాయీస్‌తో కూర్చుని మాట్లాడాము. కొన్ని ప్రొసీజర్స్ ఇంక్లూడ్ చేసి, ఆ డెంటల్, ఐ విషయం కూడా చెప్పిస్తాము.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః అలాంటప్పుడు జిల్లాకు ఒకటి చొప్పున కంటి ఆసుపత్రులకు అనుమతించండి.

డా.కామినేని శ్రీనివాస్ః 145 విజన్ సెంటర్స్ ఉన్నాయి. సభ్యులు శ్రీ డి.జగదీశ్వరరావు గారు మాట్లాడారు. ఐఎంఆర్, ఎంఎంఆర్ గురించి నేను ఆల్‌రెడీ చెప్పాను. Open defecation గురించి కూడా మాట్లాడారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం మెయిన్ ఫోకస్ స్వచ్ఛ భారత్ మీద పెట్టింది. Open defecation తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు. అలాగే, ఒక పిహెచ్‌సీలో డాక్టరు లేరన్నారు. ఇప్పుడు ఎలాట్‌చేసిన డాక్టర్లలో మీ దగ్గర తప్పకుండా ఒక డాక్టరుని పోస్ట్ చేస్తాము. బయోమెట్రిక్ సిస్టం ఉండాలని, డాక్టర్లు వచ్చి వెళ్లిపోతున్నారని కూడా చెప్పారు కదా. వాళ్లు చేసేది వాళ్లు చేస్తే, మనం చేసేది మనం చేద్దాము. దానికి కూడా బయోమెట్రిక్ సిస్టం పెడదాము. ట్రైబల్ ఏరియాలో పనిచేసే డాక్టర్లకి ఇతరులతో పోలిస్తే మినిమం లక్ష రూపాయల వరకు జీతమిస్తున్నాము. మిగతా వాళ్లతో పోలిస్తే ఎక్కువ జీతాలిస్తున్నాము. నెలకు లక్ష రూపాయల జీతమిస్తున్నాము.

డా.ఎం.వి. వి.ఎస్.మూర్తిః మిగిలిన వాళ్లకు కూడా లక్ష రూపాయలు వస్తోంది కదా?

డా.కామినేని శ్రీనివాస్ః రాదండీ. నలభై వేలు అలా వస్తుంది.

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తిః ట్రైబల్ ఏరియాలో పనిచేసే డాక్టర్లకి మిగతా వాళ్లకంటే లక్ష రూపాయలు ఎక్కువ ఇస్తే, అటువంటి వాళ్లకి కొంచెం ఇన్సెంటివ్‌గా ఉంటుంది. ఎన్నో ఆసుపత్రులు లేవు కదా. ట్రైబల్స్ కాబట్టి, వాళ్లకు కూడా కొంచెం సహాయం చేసినవాళ్లు అవుతారు.

డా.కామినేని శ్రీనివాస్ః ట్రైబల్ ఏరియాలో అసలు దేంట్లోనో మేము కాంప్రమైజ్ కాము. మూర్తి గారు చెప్పింది తప్పకుండా ఆలోచిస్తాము. కొత్త సిస్టంలో ప్రతి గంటకూ బయోమెట్రిక్

పెడదామన్న ఆలోచన కూడా ఉంది. ఎందుకంటే, ఏదో ఒక రకంగా ఈ గైర్హాజరీని అరికట్టాలి. రూరల్ ఏరియాలో కొంచెం బాగుంది. అర్బన్ ఏరియాలో దాన్ని అమలు చేయాలి.

అలాగే, సభ్యులు శ్రీ కె.రవికిరణ్ వర్మ గారు మెడికల్ కాలేజీల్లో ఉన్న డాక్టర్ల గురించి మాట్లాడుతూ వాటి గురించి ఎలా చేయాలి, అలాగే పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల గురించి అడిగారు. సెంట్రల్ గవర్నమెంట్‌లో ఎంసిఐ వాళ్లు మనకు బాగా కోపరేట్ చేస్తున్నారు. డి.ఎం. కోర్సులు కూడా మొదలుపెడతాము. డెఫినెట్‌గా రేషనలైజ్ చేయాలి. ఎందుకంటే ఎక్కువగా ఓపి ఉన్న చోట్ల రేషనలైజ్ చేయాలి. ఆల్‌రెడీ మీరు చెప్పినట్లు డిహెచ్, ఏబివిపి ఎక్కడెక్కడ అవసరమో ఆ ఇంటిగ్రేషన్ తప్పకుండా చేస్తాము.

అలాగే, సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్ గారు కూడా చెప్పారు. ఆయన హై రేట్స్ ఉన్న హాస్పిటల్స్ విషయంలో ఏం చేయాలని అడిగారు. దానికి స్పెషల్ కేర్ తీసుకుని చేయాలి. వాటర్ పొల్యూషన్ లేకుండా క్లియర్ వాటర్ ఇవ్వాలని, ఎయిర్ పొల్యూషన్ మీద కూడా మాట్లాడారు. హెల్త్ ప్రొఫైల్ మీద మనం హెల్త్‌కార్డులు ఇవ్వడమే గాకుండా, రాబోయే రోజుల్లో హై క్లౌడ్ ఉండేటట్లు, ఎవరైనా ఎక్కడైనా చేసేటట్లు చేద్దామన్న ఆలోచన ఉంది. ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్స్ ఆల్‌రెడీ జరుగుతోంది. Low Income Groups కి సంబంధించి we have to cater to them. ఎందుకంటే ఈ హాస్పిటల్స్‌కి వచ్చేదే వాళ్లు కాబట్టి, తప్పకుండా చేస్తాము.

అలాగే, ఆర్ఎంపిలు, పిఎంపిలు గురించి కూడా అడిగారు. కొంతమందికి జరిగి, కొంతమందికి జరగలేదు. దాని విషయంలో డిపార్టుమెంటుతో ఒకసారి సమావేశమయ్యి ఏరకంగా చేయాలనేది చూస్తాము. ఎందుకంటే సీఎం గారు ప్రామిస్ చేసి, వాళ్ల అజెండాలో కూడా పెట్టారు కాబట్టి, గవర్నమెంట్ ప్రాసెస్ కాబట్టి ఏ రకంగా చేయాలనేది ఆయనతో మాట్లాడి రేపు సాయంత్రమే మీటింగ్ పెట్టుకుంటాము. తరువాత వాళ్లని కూడా పిలిపించి మాట్లాడతాము. వాళ్లకు కావాల్సింది ట్రైనింగ్, తరువాత పరీక్ష పెట్టి సర్టిఫికెట్‌లు ఇవ్వడం వరకే అడుగుతున్నారు. వాళ్లేమీ జాబ్స్ కావాలని అడగడం లేదు. న్యాయంగానే అడుగుతున్నారు. చాలావరకు పల్లెటూళ్లలో హెల్త్‌కేర్ వాళ్లే తీసుకుంటున్నారు.

అలాగే, సబ్ సెంటర్ల ఇంటిగ్రేషన్ ఉండాలి. సబ్ సెంటర్లు, అంగన్‌వాడీ సెంటర్లు డీల్ చేసేదంతా తల్లీ, పిల్లల గురించే కాబట్టి ఆ సబ్ సెంటర్లు, అంగన్‌వాడీ సెంటర్లను కలిపి ఇంటిగ్రేట్ చేద్దామనుకుంటున్నాము. అలాగే, హెడిఎస్ యాక్షన్ ప్లాన్ గురించి కూడా చెప్పారు. బర్డ్స్ ఆసుపత్రి గురించి కూడా చెప్పారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఫీజుల గురించి చెప్పారు.

శ్రీ ఎం.వి. యస్. శర్మ: రిమ్స్ గురించి చెప్పండి సార్.

డా.కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, పెద్దలు శ్రీ ఎం.వి.ఎస్.శర్మ గారు రిమ్స్ గురించి అడిగారు. ఎస్.. నేను చేయడంలో ఆలస్యమైంది. దానికున్న ప్రాబ్లం మామూలుగా విశాఖపట్నం కెజిహెచ్‌లో ఆరు సర్జికల్ యూనిట్స్ ఉన్నాయి. ఒకరోజు ఓపి, ఒకరోజు థియేటరు. వాళ్లనే ఇక్కడకు పంపించవచ్చు. ఒకప్పుడు కెజిహెచ్ అంటే హైదరాబాదుకు చార్మినార్ ఎలాగో, విశాఖపట్నానికి కెజిహెచ్ అలా మాన్యుమెంట్‌లాగా ఉండేది. ఇవాల్టికి కూడా ఓపి రెండు, మూడు వేలున్నాయి. అదే

సర్వీసులు విమ్స్‌లో చేయడానికి చూస్తే రెండు కొండల మధ్యలో, 110 ఎకరాల్లో బ్యూటిఫుల్ బిల్డింగ్ నిర్మించి ఇవాళ్టికి ఆరేళ్లయ్యింది గానీ, ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదు. ఏ రకంగా ఫండింగ్ ఉండాలి? అందరూ స్విమ్స్‌లాగే చేయమంటారు. స్విమ్స్ అంతబాగా పని చేస్తోందంటే అక్కడ వెనకాల తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఫండింగ్ ఉంది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఫండ్స్ పంప్ చేస్తున్నారు. అలాగే చూస్తే, విశాఖపట్నంలో సింహాచలం దేవస్థానానికి అంత ఆదాయం లేదు. అందువల్ల నేను ఆలోచించి ఒక కొత్త ప్రపోజల్ సీఎం గారికి చెప్పాను. ఈ నెల 7వ తేదీన అమావాస్య వచ్చింది, 8వ తేదీన ఉగాది వచ్చింది. కాబట్టి, ఈనెల 11 వ తేదీన సోమవారం ఓ.పి.స్టార్ట్ చేస్తున్నాము. నేను వస్తున్నాను, తమరు కూడా రండి. కానీ, అధ్యక్షా, విమ్స్‌కు ఏం చేస్తున్నామంటే...

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తిః అధ్యక్షా, మంత్రి గారు నక్షత్రాలు, ముహూర్తాల వంటివి కూడా చూస్తారా? మీకు నమ్మకముందా?

డా.కామినేని శ్రీనివాస్ః కొంచెం నమ్మకముందండీ. అందుకే ఒక కొత్త ప్రపోజల్ తీసుకువచ్చాము. ఇవాళ మెడికల్ ఎడ్యుకేషన్ అనేది స్టూడెంట్స్‌కి సంతృప్తికరంగా లేదు. మెడిసిన్ చదివే పిల్లల్ని చూస్తే, ఆ పిల్లవాళ్లు తల్లిదండ్రులకు అదృష్టంగా కనిపిస్తారు. ప్రతి సంవత్సరం 1800 మంది విద్యార్థులకు మన గవర్నమెంట్ మెడికల్ కాలేజీల్లో సీట్లిస్తున్నాము. ఫీజు పదివేలు. వాళ్లు సరైన చెప్పులు కూడా వేసుకోరు. వాళ్లు ఆల్‌రెడీ వాళ్ల తల్లిదండ్రులకు కొన్ని కోట్ల రూపాయల లాభం చేసి పెట్టారు. వాళ్లు ఎంత గర్వంగా చెప్పుకుంటారు. మా పిల్లలు మెడిసిన్ చదువుతున్నారని. కానీ, వారి చదువు సరిగ్గా జరగడం లేదు. అందుకని ఈ ప్రభుత్వం డెసిషన్ తీసుకుని, నిన్న సాయంత్రం వైస్ ఛాన్సలర్ గారిని పిలిపించి, ప్రిన్సిపల్ సెక్రటరీతో మీటింగ్ పెట్టి మొత్తం 4 సంవత్సరాల వాళ్లకి fully loaded tabs ఇవ్వమన్నాము. రూ.12000 దాని ఖరీదు ఉంటుంది, పెద్ద స్క్రీన్ ఉంటుంది. వాళ్లు చదువుకోవడానికి యాక్సెస్ ఉండాలని భావించాము.

అలాగే రూ.30 కోట్లకు ఇప్పుడు శాంక్షన్ ఇచ్చేశాము. మంచి మంచి లెక్చరర్లతో టీచింగ్ చేయించి మంచి వీడియో గ్యాలరీలు వారికి అందుబాటులో ఉంచబోతున్నాము. ఎందుకంటే, టీచింగ్ క్వాలిటీ తగ్గిపోతోంది. దానితోబాటు సిమ్యులేషన్ సెంటర్స్, స్కిల్ ల్యాబ్స్ పెట్టిస్తున్నాము. ఇవి గాకుండా, వాస్తవానికి యూనివర్సిటీ కాన్సెప్ట్ ఏమంటే ఎగ్జామినేషన్స్ కండక్ట్ చేయడం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండటం, రీసెర్చ్ కూడా ఉండాలి. కానీ, మన యూనివర్సిటీ మాత్రం కేవలం examinations conducting bodyగానే ఉంది, అందువల్ల అది క్లోజ్ చేస్తున్నాము. అందుకని, వైజాగ్ యూనివర్సిటీ మెడికల్ కాలేజీని (విమ్స్‌ని) యూనివర్సిటీ హాస్పిటల్ క్రింద తీసుకుని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి క్రింద చేయబోతున్నాము, దానికి సంబంధించి త్వరలోనే జీఓ ఇస్తాము.

శ్రీమతి పమిడి శమంతకమణిః సార్, తిరుపతిలోని బర్డ్స్ హాస్పిటల్ గురించి కూడా చెప్పండి.

డా.కామినేని శ్రీనివాస్ః జనార్థన్ గారు చాలా విషయాలు చెప్పారు. ఆయనతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. సభ్యులు శ్రీ ఎం.సుధాకర్ బాబు గారు కర్నూలు ఆసుపత్రి గురించి చెప్పారు. నేను తప్పకుండా కర్నూలు ఆసుపత్రికి సర్‌ప్రైజ్ విజిట్‌కి వస్తాను. ప్రకృతి వైద్యానికి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎక్కువ శ్రద్ధ తీసుకుంటోంది. గత యాభై ఏళ్లలో ఎప్పుడూ లేదు.

మిస్టర్ ఛైర్మన్ః కర్నూలు ఆసుపత్రిలో ఓపెన్ హార్ట్ సర్జరీ ఫెసిలిటీస్ గురించి చెప్పండి.

డా.కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, ఇవాళ మన రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను చూస్తే కార్డియాక్ కేర్ బాగా జరిగే ఆసుపత్రుల్లో కర్నూలు ఆసుపత్రి ఒకటి. కానీ, అక్కడ కార్డియాక్ సర్జరీలు జరగడం లేదు. దానికి కావాల్సిన ఎక్విప్‌మెంట్‌ని రూ.5 కోట్లు వెచ్చించి కొన్నాము. రాష్ట్రంలో తక్కువ మంది సి.టి. సర్జన్లు ఉన్నారు. వారందర్నీ కర్నూలుకు తీసుకువచ్చి ప్రభుత్వ సెక్టారులోనే ఓపెన్ హార్ట్ సర్జరీలు రాబోయే కొద్దిరోజుల్లోనే కర్నూలు ఆసుపత్రిలో స్టార్ట్ చేస్తాము. ఇది పిపిపి మోడ్‌లో చేయబోవడం లేదు.

మ.2.00

గౌరవ సభ్యులందరినీ నేను ఒకటే కోరుతున్నాను. పని చేయడానికి భగవంతుడు మనకు ఒక అవకాశం ఇచ్చాడని అనుకుందాము. దానిని మనం ఉపయోగించుకుని మెరుగైన వైద్యాన్ని పేదవాడికి అందించకపోతే ఆ భగవంతుడూ క్షమించడు, పక్కవాడూ క్షమించడు ఆఖరికి తమరు కూడా క్షమించరు అధ్యక్షా. అందుకని మనందరం కలిసి చేద్దాము. ఏదో నేనొక్కడినే చేస్తానని కాదు, నాలుగవ తరగతి ఉద్యోగి సరిగ్గా చేయకపోయినా పని జరగదు. కాకపోతే, నేనదేమంటే ఈ వ్యవస్థ చాలా పెద్దది. నెలకు 45 లక్షల మంది వైద్యం కోసం వస్తున్నారంటే, ఎక్కడో ఒకచోట అనుకోని సంఘటన గానీ, ఎవరో ఒకరు మిస్ బిహేవ్ చేయడం గానీ జరుగుతోంది. అయితే, ఆ సంఘటన ప్రాజెక్ట్ అవుతోంది కానీ, చేసే మెరిట్ కనబడడం లేదు. మనం తప్పుని తప్పుగా ఖండించాలి. జరిగే మంచిని గ్రహించి వాళ్లను అప్రిషియేట్ చేస్తే వాళ్లందరూ బాగా పనిచేస్తారని మనవిచేస్తున్నాను. నేను ఇక్కడున్న సభ్యులందరికీ చెప్పుకోగలిగాను. ఆ విషయం నాకు చాలా సంతృప్తినిస్తోంది అధ్యక్షా. తమరు కూడా విన్నారు. పబ్లిక్ లైఫ్‌లో మాకంటే సీనియర్లు చాలామంది ఈ సభలో ఉన్నారు. మీరందరూ constructive గా ఏ ఐడియాలు ఇచ్చినా స్వీకరించడానికి we are open. ఎక్కడన్నా పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుందాము. We will go forward. Thank you very much Sir.

MR. CHAIRMAN : Now, the House is adjourned to meet again on Monday the 28th March, 2016, at 10-00 A.M.

(Then, the House adjourned at 2.02 p.m. to meet again on Monday, the 28th March, 2016, at 10-00 A.M.)

* * *